# కౌళాచారం
# నీలసరస్వతీ తంత్రం
# కామాఖ్యా తంత్రం

బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్‌కుమార్
విద్యాప్రవీణ, M.A. సంస్కృతం.,

పబ్లిషర్సు
ఫోన్ : 2465253
గొల్లపూడి వీరాస్వామి సన్
కోటగుమ్మం, రాజమండ్రి-1

కాపీరైట్ 2008 వెల : 36-00

## కౌళాచారం, నీలసరస్వతీ తంత్రం, కామాఖ్యా తంత్రం

రచన :
బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్‌కుమార్, విద్యాప్రవీణ, M.A. సంస్కృతం.,
4-399, 'విశ్వామిత్ర' బిల్డింగ్, తారకరామా నగర్, జగన్నాథపురం
కాకినాడ - 533002.

మీ సందేహాలకు మరియు సలహాలకు రచయితనే సంప్రదించగలరు.

ప్రథమముద్రణ: 2008 మార్చి

ముఖచిత్రము :
కె.బి. క్రియేషన్స్
రాజమండ్రి - 533 103., ఫోన్ : 2464707

గ్రంథ ముద్రణ :
మహేశ్వరీ ప్రింటింగ్ & బైండింగ్ వర్క్స
రాజమండ్రి - 533 104., ఫోన్ : 2478594

ముఖచిత్ర ముద్రణ :
ఈశ్వర్ గ్రాఫిక్స్
రాజమండ్రి - 533 103., ఫోన్ : 2461532

ప్రకాశకులు :
గొల్లపూడి వీరాస్వామి సన్
కోటగుమ్మం - రాజమండ్రి. - 533 101., ఫోన్ : 2465253

సర్వహక్కులు ప్రకాశకులవి

# విషయసూచిక

## కౌళాచారం


| | | |
|---|---|---|
| కౌళాచార ప్రధమ గురువు | - | 7 |
| "త్రిపురోపాసన" ఎప్పుడు? ఎక్కడ? | - | 10 |
| ఓడ్యాణపీఠం ఎక్కడ? | - | 11 |
| హాది విద్య - కాదివిద్య | - | 12 |
| సమయాచారం | - | 15 |
| తిథిపూజ - కుండలిని | - | 18 |
| కౌళాచారం | - | 20 |
| లలితా సహస్రానికి | | |
| శంకరాచార్యులు వ్యాఖ్యాన్యం ఎందుకు వ్రాయలేదు? | - | 22 |


## నీలసరస్వతీ తంత్రం


| | | |
|---|---|---|
| తంత్రపీఠిక | - | 25 |
| నీల సరస్వతీ తంత్రం | - | 30 |
| పూజాస్థలం | - | 33 |
| నీల సరస్వతి ధ్యానం | - | 35 |
| నిత్యపూజ | - | 36 |
| తారిణీస్తుతి | - | 42 |
| మద్యపాన విధి | - | 43 |
| మంత్రపురశ్చరణ | - | 44 |
| మహాచీనాచారం | - | 47 |





| | | |
|---|---|---|
| నీలసరస్వతి మంత్రభేదములు | - | 50 |
| "విద్యాస్తవ"మంత్రం | - | 51 |
| మంత్ర సిద్ధి చిహ్నములు | - | 52 |
| నారద పంచరాత్రములో | - | 52 |
| మరొక తంత్రము నందు | - | 54 |
| కౌళంలో ఒక్కడే గురువు | - | 54 |
| కౌళిక లక్షణములు | - | 55 |
| కర్మత్యాగం ఎప్పుడు చేయాలి? | - | 55 |
| కులాచారం ఎవరు ఆచరించాలి? | - | 56 |
| గొప్పదైవము ఎవరు? | - | 56 |
| గొప్ప జపము ఏది | - | 56 |
| దేవుడెక్కడ ఉన్నాడు? | - | 57 |
| ధ్యాన భేదములు | - | 57 |


## కామాఖ్యా తంత్రము


| | | |
|---|---|---|
| తంత్రపీఠం | - | 59 |
| ప్రధమ పటలః | - | 62 |
| ద్వితీయః పటలః | - | |
| మంత్రోద్ధార వర్ణనం | - | 65 |
| మంత్రస్వరూప వర్ణనం | - | 67 |
| తృతీయః పటలః | - | 68 |
| యంత్రనిర్మాణం | - | 69 |
| పూజావిధి | - | 71 |

| | | |
|---|---|---|
| పంచమకార మహిమ | - | 72 |
| ఆవరణపూజ | - | 73 |
| శక్తి-మహిమ | - | 75 |
| పురశ్చరణ | - | 77 |
| యోనిపూజ | - | 77 |
| చతుర్థః పటలః | - | 80 |
| కామాఖ్యాధ్యానం | - | 82 |
| భగలింగ సాధన | - | 83 |
| పంచమః పటలః | - | 85 |
| దివ్యసాధకుడు | - | 87 |
| వీరసాధకుడు | - | 88 |
| పశుసాధకుడు | - | 88 |
| పశుసాధకుల నియమాలు | - | 89 |
| షష్ఠః పటలః | - | 92 |
| సప్తమః పటలః | - | 94 |
| అష్టమః పటలః | - | 97 |
| అభిషేక పూర్వము చేయవలసినది | - | 99 |
| అభిషేకాధికారం | - | 108 |
| నవమః పటలః | | |
| ముక్తితత్త్వం | - | 110 |
| 'జగత్' ఎలా ఏర్పడింది? | - | 113 |
| దశమః పటలః | - | 114 |
| ఏకదశః పటలః | | |
| కామాఖ్యా పీఠస్థానములు | - | 118 |




# కౌళాచారం

# కౌళాచారం

మత్స్యేంద్రనాధుడు

## కౌళాచార ప్రధమ గురువు

క్రీ॥శ 12వ శతాబ్దికి చెందిన ద్వైతవాద శైవసిద్ధాంత మతావలంబి అయిన శివాచార్యులు తన "మృగేంద్రవృత్తిదీపిక" యందు విద్యాపాదములో

"హిరణ్యగర్భ - కపిల - మత్స్యేంద్రనాధయో - వేద, సాంఖ్య, కౌలాది తంత్రాణాం" - అని పేర్కొనుటచేత

"కౌళాచార" సంప్రదాయమునకు మొదటి ప్రవర్తకుడుగా "మత్స్యేంద్రనాధు"ని పేర్కొన్నాడు.

క్రీ.శ 10వ శతాబ్దికి చెందిన "అభినవగుప్తాచార్యులు" కూడా తమ "తంత్రాలోక" ప్రధమాహ్నికం సప్తమశ్లోకమందు సకల



కులశాస్త్ర అవతారమునకు "మత్స్యేంద్రనాధు"ని కారణముగా చెప్పి ప్రస్తుతించాడు.

అయితే ఈ "మత్స్యేంద్రనాధుడు" ఏ కాలమునకు చెందిన వాడు? అను విషయము పరిశీలిద్దాం. బౌద్ధతంత్ర గ్రంథ మయిన "గుహ్యసమాజ తంత్రము" క్రీ॥శ 4వ శతాబ్దికి చెందినది. ఇందు "కుల" శబ్దము ఉల్లేఖించబడినది.

ఉత్తరదిశన మత్స్యేంద్రనాధుడు 6 గురు రాజకుమారులకు కౌళజ్ఞానమును బోధించినట్లు వారి దీక్షానామముల చివర 1-ఆనంద, 2-ఆవలి, 3 - బోధి, 4 - ప్రభు, 5 - పాద, 6 - యోగి అను పదములు ఉండవలెనని -నిర్దేశించినట్లు "తంత్రాలోక" ము నందు 29-36లో పేర్కొనబడినది. వీరు అనంతర కాలములో శిష్యప్రశిష్యులతో విస్తృతంగా వ్యాప్తిచెందారు. "నేత్రతంత్రం" ఉద్యోగ వ్యాఖ్యయందు క్షేమరాజు ఈ విషయమును ధృవపరచుచున్నాడు.

"ఉదీచ్యాం శ్రీమచ్ఛంద కుంకుణాంబాది సాధికార రాజపుత్ర షట్కం సదూతీకమితి -- కులామ్నాయ దర్శన శబ్దార్థః" - 12 - 1

వీరి అనుయాయులలో "నాగబోధి" అను సిద్ధుడు బౌద్ధతంత్ర గ్రంథమయిన "గుహ్యసమాజతంత్ర" వ్యాఖ్యాతలలో ఒకడు.

**బౌద్ధలకూ - కౌళులకూ దేవతా భేదమే తప్ప ఇతర క్రియా కలాపమంతయూ ఒకటే.**

కౌళశాస్త్రమును మత్స్యేంద్రనాథుడు కామరూపమందు (గౌహతి, అసోం రాష్ట్రం) వ్యాప్తి చేశాడు.

అద్వైతశైవ దర్శనమును ముందుగా స్థాపించిన త్ర్యంబకాదిత్యుడు, త్ర్యంబకం అను గుహయందుండి 14మంది మానస పుత్రులకు బోధించాడు. కాని వారంతా గృహస్థాశ్రమం స్వీకరించ దానికి అంగీకరించలేదు. అనంతరం 15వ శిష్యుడు గృహస్థాశ్రమం తీసుకోవడానికి అంగీకరించి, కాశ్మీర దేశం వెళ్లాడు అతని పేరే "సంగమాదిత్యుడు". ఇతని కుమారుడు వర్షాదిత్యుడు ఇతని కుమారుడు అరుణాదిత్యుడు, ఇతని కుమారుడు ఆనందుడు ఇతని కుమారుడే "సోమానందుడు" ఇతని రచన "శివదృష్టి" ఇతని కాలము ........... ఈ విషయము వంశచరిత్ర "శివదృష్టి" గ్రంథము చివర శ్లోకములవలన తెలియుచున్నది.

త్ర్యంబకాదిత్యుని కుమార్తెయే "కామరూప" పీఠమును స్థాపించినది. ఆ పరంపరలోనివాడే శంభునాథుడు ఇతడే అభినవ గుప్తునకు కౌళశాస్త్రము - క్రమశాస్త్రమును బోధించాడు.

దశమహావిద్యల ఉపాసన బోధించు కౌళదర్శనం శాక్తేయం లోని ఒక విభాగమే. శాక్తాగమ స్థలంగా కామరూపం" ఎంతో ఖ్యాతి పొందింది.

1- కామరూప 2 - పూర్ణగిరి 3 -జాలంధర 4 - ఉడ్డీయానము లనే 4 - పీఠములూ కౌళాచార పీఠములుగా ఖ్యాతి నొందినవి.



## "త్రిపురోపాసన" ఎప్పుడు? ఎక్కడ?

"త్రిపురసుందరీ" ఉపాసన, పూజావిధానం ఎప్పుడు? ఎక్కడ? ప్రారంభమైనదో కొంత పరిశీలిద్దాం.

**"మహార్థమంజరీ'** రచించిన మహేశ్వరానందుని గురువు యొక్క గురువైన "శివానందుడు". నిత్యాషోడశికార్ణవమనే కౌళాచార గ్రంథమునకు "ఋజువిమర్శిని" అనే వ్యాఖ్య వ్రాయుచూ - అందు

"అస్య సంప్రదాయస్య కాశ్మీరోద్భూతత్వాత్" అని ఉల్లేఖించుట వలన - త్రిపురోపాసన - కాశ్మీరదేశమునందు ముందుగా ఉద్భవించినదని తెలియుచున్నది.

'తంత్రాలోక' వ్యాఖ్యానకర్త అయిన కాశ్మీర దేశస్థుడు "జయరథుడు" - వామకేశ్వరీ మత వ్యాఖ్యానమందు -

"వస్తుతోహ్యస్య దర్శనస్య ఏతదేవాచార్యద్వయం కాశ్మీరేషు అవతారకం" అని 1 - ఈశ్వరశివ, 2 - విశ్వావర్తులను కాశ్మీర దేశమందు త్రిపురోపాసన ముందుగా ప్రవర్తింపచేసినట్లు తెలియ జేశాడు.

"కాశ్మీరేషుశ్రీమాన్ "విశ్వావర్త" ఏవ అస్య దర్మనస్య సాక్షాత్ ప్రవర్తయితా" అని ఉల్లేఖించాడు.

వామకేశ్వరీ మత వివరణమను గ్రంథమందు ఈశ్వర శివుని పేరు - శంకరరాశిగా చెప్పబడినది.

ఈ "విశ్వావర్తుడు" 20 శ్లోకములతో ఒక స్తోత్రవ్యవస్థ చేసినట్లు "భటోత్పలాచార్యుడు" తన "శివస్తోత్రావళి" యందు పేర్కొన్నాడు.

నవత్రికోణాత్మకమైన శ్రీచక్రమునందు కేంద్రస్థానము బిందువు. ఇది ఓడ్యాణపీఠముగా ఇక్కడ ఉన్న త్రిపురసుందరికి, చర్యానంద నాథునికి ప్రతీకగా శివానందాదులచే అంగీకరించ బడినది.

## ఓడ్యాణపీఠం ఎక్కడ?

త్రిపురా సిద్ధాంతమును కాశ్మీరమునకంటే ముందు - చర్యానందనాథుడు ఉడ్డీయాన పీఠమునందు ప్రారంభించాడు. ఉడ్డీయాన పీఠం ప్రస్తుతం "స్వాత్" అను పేరుతో పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్ దేశము నందున్నది. ఈ స్థలమునే "ఔర్డాయిని" అని పిలుచుచున్నారు. దీనికే ఉడ్డీయానమని, ఓఢ్యాణమని నామాంతరములు.

ఇక్కడే "త్రిపురారాధన" పుట్టినది. ఇక్కడనుంచి కాశ్మీరమునకు వ్యాపించినది. కాశ్మీరమునుంచి ఉత్తర - దక్షిణ భారతదేశమంతటా వ్యాపించినంది.

కాశ్మీరములో ఈశ్వరశివ - విశ్వావర్తాచార్యులు "త్రిపురోపాసన" కు నాంది పలికారు. ఈశ్వర శివుడు వామకేశ్వరీ మతమునకు "రసమహోదధి" అను పేరుతో కారికావ్యాఖ్యానము రచించెను.

లలితా సహస్రనామములందు

"ఓఢ్యాణ పీఠనిలయా బిందుమండలవాసినీ" అని **ఓఢ్యాణ పీఠమే ప్రముఖస్థానముగా చెప్పబడినది.**



## హాది విద్య - కాదివిద్య

త్రిపురా సంప్రదాయమునందు హాదివిద్య కాదివిద్య అను రెండు సంప్రదాయములున్నవి.

త్రిపురసుందరి మూలమంత్రమైన "పంచదశీ" మంత్రము హకారముతో ప్రారంభించిన "హాదివిద్య" దీనినే "శ్రీవిద్య" అని వ్యవహరిస్తారు.

ఈ విభాగము ఎప్పుడు ప్రారంభమైనదీ పరిశోధించవలసిన విషయము?

"జ్ఞానార్ణవ తంత్ర"మందు ద్వాదశపటలములో శ్రీవిద్యా మంత్రము 12 భేదములుగా నున్నట్లు చెప్పబడినది. ఈ ఉపాసకులు - 1 - లోపాముద్ర 2 - మన్మథుడు, 3 - మనువు, 4 - చంద్రుడు, 5 - కుబేరుడు, 6 - అగస్త్యుడు, 7 - నంది, 8 - ఇంద్రుడు, 9 - సూర్యుడు, 10 - శంకరుడు, 11 - విష్ణువు, 12 - దుర్వాసుడు.

ఈ 12 విద్యలను గూర్చి "శంకరానందుడు" "జ్ఞానార్ణవ తంత్ర" వ్యాఖ్యానమందు సుందరీ మహోదయమందు వివరించాడు.

బ్రహ్మాండపురాణమందు 5-38-8 నందు లలితా మంత్రములు 10 విధములుగా చెప్పబడ్డాయి.

లోపాముద్ర ఉపాసించినది - హాదివిద్య

మన్మథుడు ఉపాసించినది - కాదివిద్య.

| హాదివిద్య | కాదివిద్య |
|---|---|
| 1 - నిష్కల సంప్రదాయం | 1 - సకల సంప్రదాయం |
| 2 - శాస్త్రజ్ఞాన బహులం | 2 - కర్మకాండ బహులం |
| 3 - అంతర్యాగ ప్రధానం | 3 - బాహ్యయాగ ప్రధానం |
| 4 - సిద్ధౌఘ - మౌనవేఘ పరంపర చారిత్రాత్మకమైనది | 4 - సిద్ధౌఘ - మానవౌఘ పరంపర కల్పితమైనది |

**హాదివిద్యా సంప్రదాయమే ప్రాచీనమైనది.** ఇందు దివ్యౌఘ మందు 7గురు ఆచార్యులు (గురుపరంపర) సిద్ధౌఘమందు 4గురు ఆచార్యులు మానవౌఘమందు 8మంది ఆచార్యులు కలరు.

ఇందు 8వ గురువు "ఋజువిమర్శినీ" రచయితే.

అయితే దివ్యౌఘ పరంపరయందు 1 - చర్యానాధుడు, 2 - ఓఢ్యనాధుడు, 3 - షష్ఠినాధుడు, 4 - మిత్రీశనాధుడు, 5 - లోపాముద్ర, 6 - అగస్త్యుడు ఆరుగురుమాత్రమే పేర్కొనబడ్డారు. "చిద్వల్లి" గ్రంథమందు కూడా వీరే పేర్కొనబడ్డారు.

అర్థరత్నావళి, సౌభాగ్యసుధోదయగ్రంథములందు లోపాముద్ర - అగస్త్యులు సిద్ధౌఘ పరంపరలో చెప్పబడ్డారు.

కౌళ సంప్రదాయమునుండే సౌభాగ్యవిద్యా సంప్రదాయము ఏర్పడినది. ఇందు ఆనందనాథ అను పేరు దీక్షానామము చివర తప్పనిసరిగా నుండును.



బహుశా మత్స్యేంద్రనాధుని వల్ల ఇది ప్రప్రథమముగా ప్రారంభించుట చేత **"నాథ" సంప్రదాయ విధానములోనిదే ఈ "శ్రీ విద్య" అని తెలియవచ్చుచున్నది.**

జగద్గురు శంకరాచార్యులవారు - హాదివిద్యా సంప్రదాయకులు

భాస్కరరాయలవారు - కాదివిద్యా సంప్రదాయమువారు.

"హాదివిద్య" యందు సిద్ధుడైన కాలతాపసుని (కంకాలతాపసుడు) గ్రంథములు లభించుటలేదు.

లఘుస్తవం - త్రిపురసుందరీ దండకం (దీపకాచార్యులు రచించినది) కల్యాణదేవుడు రచించిన కల్యాణస్తవం, సంకేతపద్ధతి (దీని రచయిత ఎవరో తెలియదు) త్రిపురసుందరీ కల్పలత, హంసాపారమేశ్వరం, త్రిపురాసార సముచ్చయం, యోగినీ హృదయం, చిద్విలాసః, సౌభాగ్యసుధోదయం (ఇదే సౌభాగ్య సుభగోదయమని నేడు వ్యవహరించబడుచున్నది) తత్త్వ దీప విమర్శనీ, మొదలైన గ్రంథములు హాదివిద్యా సంప్రదాయమునకు చెందినవి.

సౌభాగ్యరత్నాకరం - సుందరీ మహోదయం - వరివస్యా రహస్యం మొదలైన గ్రంథములు కాదివిద్యా సంప్రదాయమునకు చెందినవి.

భాస్కరరాయలవారు "యోగినీహృదయము"నకు కాది విద్యాపరముగా "సేతుబంధ"మను భాష్యమును రచించారు.

# సమయాచారం

శ్రీవిద్యోపాసనలో ముఖ్యముగా మూడు ప్రక్రియా భేదము లున్నవి. 1 – కౌళాచారము, 2 – దక్షిణాచారం, మిశ్రాచారం, 3 – సమయాచారం.

కౌళాచారములో 64 తంత్ర గ్రంథములున్నవి.

మిశ్రమతములో చంద్రకళా, జ్యోత్స్నావతి మొదలైన ఎనిమిది గ్రంథములున్నవి.

సమయాచారములో 1 – వశిష్ఠ, 2 – సనక సంహిత, 3 – సనందన, 4 – సనత్కుమార 5 – శుక ఆగమములు 5 ఉన్నవి. వీటినే "శుభాగమ పంచకం" అంటారు. ఈ సంహితలు ప్రస్తుతం లభించుటలేదు. బహుశా "శృంగేరీ" ఇత్యాది శంకర మఠములలో ఉండి ఉండవచ్చు.

ప్రస్తుతం లభించు సమయాచార సంప్రదాయ గ్రంథములలో గౌడపాదులు రచించిన సుభగోదయస్తుతి – శంకరాచార్యులవారు రచించిన "సౌందర్యలహరి", దీనికి లొల్ల లక్ష్మీధరుడు వ్రాసిన టీక ప్రముఖముగా చెప్పుకోదగినవి లభిస్తున్నాయి.

"సౌందర్యలహరి"కి సుమారు 33వ్యాఖ్యానములున్నవి. అయితే వీటన్నిటికీ శిఖరాయమానమైన "గౌరీకాంతటీక" ఎంతో విశిష్టమైనది. దీని వ్రాతప్రతి బరోడాలోని "గాయక్వాడ్ రీసెర్చ్ సెంటర్ లైబ్రరీ"లో ఉన్నది.



"శ్రీచక్రము"నకు వియచ్చక్రమను నామాంతరమున్నది. ఆకాశమునందు పూజించుటచే దీనికి వియచ్చక్రమను పేరు వచ్చినది. వియత్పూజ 2 విధములు.

1 – దహరాకాశం 2 – బాహ్యాకాశం

1 – హృదయాకాశమందు శ్రీచక్రమును భావించి పూజ చేయుటే దహరాకాశపూజ. దీనినే సమయపూజ లేదా సమయాచారం అని వ్యవహరిస్తారు. సమయాచారము పాటించు సమయములకు మంత్రజపము లేదు – పురశ్చరణ లేదు – బాహ్యాహోమము లేదు. హృదయకమలమందే సర్వానుష్ఠానము జరుపబడును.

"సాదాఖ్య" కళను సహస్రారమందు భావించి అంతర్యాగ మాచరిస్తారు. బాహ్యములో పీఠము, పూజాదులు ఏమీ ఉండవు.

"జపోజల్పః శిల్పం" – 27 అను సౌందర్యలహరీ శ్లోక మందు ఈ సపర్యాపద్ధతి వివరింపబడినది.

చతుర్విధైక్యము లేదా షడ్విధైక్యముతో శ్రీచక్రానుసంధానము చేయుటే భగవతి సపర్య అగును.

ఆధారాది షట్చక్రములకు త్రికోణాది షట్కములతో తాదాత్మ్యము చెప్పుదురు. బిందు స్థాన చతురస్రమునకు సహస్ర కమలములతో తాదాత్మ్యము – బిందుశివులకు తాదాత్మ్యము । దేహము శివులకు తాదాత్మ్యము । చక్ర – మంత్రములకు తాదాత్మ్యముతో చతుర్విధైక్యము సిద్ధించును.

కొందరు షడ్విధైక్యము చెప్పుదురు. నాదబిందు కళాతీతము భగవత్తత్త్వమని సర్వతంత్రశాస్త్ర రహస్యమగుచున్నది. నాదము, పరా పశ్యంతి మధ్యమ వైఖరి యను 4 విధములు.

| | | | | |
|---|---|---|---|---|
| 1 | - | పరా | - | త్రికోణాత్మకము |
| 2 | - | పశ్యంతి | - | అష్టకోణచక్రరూపిణి |
| 3 | - | మధ్యమ | - | ద్వాదశారరూపము |
| 4 | - | వైఖరి | - | చతుర్దాశారము. |

శివచక్రములకు ఇందే అంతర్భావము. చతుశ్చక్రాత్మకమగు శ్రీచక్రము నాదమనబడును.

బిందువనగా షట్చక్రములు

మూలాధార - స్వాధిష్ఠాన - మణిపూర - అనాహత - విశుద్ద - ఆజ్ఞాచక్రములు - బిందువనబడును.

కళలు - 50, లేదా 360, ఈ విధముగా నాదబిందు కళాతీతమైనది భగవతి.

సహస్రకమలము బింద్వతీతమైనది. బైందవస్థానము "సుధా సింధువ"ను నామాంతరము కలది దీనినే "సరఘ" అంటారు. నాదాతీతతత్త్వము త్రిపురసుందరీ శబ్దముతో చెప్పబడు చిత్కళ, ఇదే బ్రహ్మవిద్య యనబడును.

నాదబిందుకళలు పరస్పరైక్యానుసంధానము వలన 6 విధములుగా ఏర్పడి షడ్విధ ఐక్యమగును.



ఈ షడ్విధైక్యానుసంధాన మహిమవలన గురుకృపచే కలిగించ బడిన "మహావేధ" యను సంస్కారమువలన "భగవతి" వెంటనే మూలాధారము - స్వాధిష్ఠాన చక్రములను రెండింటినీ భేదించి మణిపురమందు ప్రత్యక్షమగును.

## తిథిపూజ - కుండలిని

సూర్యచంద్రులు ఇడాపింగళనాడులుగా అహోరాత్రములు సంచరించుచున్నారు. చంద్రుడు ఎడమభాగమున నాడీరూపములో సంచరించుచూ 72 వేల నాడులను అమృతముచే తడుపుచున్నాడు.

సూర్యుడు దక్షిణ నాడీసంచారము చేయుచూ అమృతమును గ్రహించును. చంద్రసూర్యులిరువురూ ఆధారచక్రమునందు ఒకేసారి సమావేశమయినపుడు "అమావాస్య" తిథి ఏర్పడును. అనంతరం కృష్ణపక్షతిథులు వరుసగా ఏర్పడును. అందుచేతనే

కుండలినీశక్తి మూలాధారమునందు సూర్యకిరణ సంపర్కము వలన విలీనమైన చంద్రమండలమధ్య నుండి స్రవించు అమృతముతో నిండి నిద్రించును. ఈ నిద్రావస్థనే "కృష్ణపక్షం" అంటారు.

శుక్లపక్షమునందే కుండలినీ శక్తి ప్రబోధము చేయుటచు అనుకూల సమయము కృష్ణపక్షము తగినది కాదు.

సమాహితచిత్తము పొందిన సాధకుడు, చంద్రుని చంద్ర స్థానము నందును-సూర్యుని సూర్యస్థానమునందును గాలితో

నిరోధించి నపుడు కేవలం వాయుప్రేరణచే స్వాధిష్ఠానమందున్న అగ్ని ఆరిపోయిన అమృతకుండము కలదై నిరాహారము వలన కుండలిని నిద్రనుండి లేచి సర్పమువలె పూత్కారము చేయుచూ 3 గ్రంధులను ఛేదించి సహస్రారమందున్న చంద్రమండలమును కాటువేయును. అప్పుడు జారిన అమృతధార ఆ జ్ఞాచక్రముపైనుండి చంద్రమండలమును తడుపుచూ సర్వశరీరమునూ వ్యాపించును. ఆ జ్ఞాచక్రముపైనున్న చంద్రుని కళలు 15 వీటినే నిత్యలని, తిధులని అంటారు. సహస్రదళకమల మధ్యయందున్న చంద్రమండలమే "బైందవస్థానం" అనబడును. ఇదే చిత్కళ – చిన్మయి – ఆనంద రూపము – ఆత్మ – అని చెప్పబడుచున్నది.

చంద్రునియొక్క ప్రధమ కళను "ప్రతిపత్" లేదా పాడ్యమి అంటారు. ఇది సూర్యమండలమునుండి బహిర్గతమగును. కృష్ణ పక్షమునందు సూర్యమండలము చేరును. ఇదేవిధముగా శుక్ల పక్షము నందు సూర్యమండలమునుండి ద్వితీయకళ వెలువడును. ఈ విధముగా 15 కళల వ్యవధానములో సూర్యచంద్రులు పరస్పరం $180^0$ డిగ్రీలలో నున్నపుడు "పౌర్ణమి" ఏర్పడును. సూర్యచంద్రులిరువురూ ఒకే డిగ్రీలో ఐక్యమయి కలసినపుడు "అమావాస్య" అగును.

**కౌళాచారమునందు చంద్రకళాత్మకమైన తిధులను, నిత్యలుగా ప్రతీరోజు ఒక్కతిథిని మాత్రమే పూజిస్తారు. సమయాచారములో అన్ని తిథులను ప్రతీరోజూ పూజిస్తారు.** షోడశీకళ 15 తిథులందును ఉండుటవలన, పంచదశీ నిత్యలు ఇందే అంతర్భూతమగును. ఈ బీజమునకే "శ్రీవిద్య" అని పేరు. షోడశీకళ అనగా శకారరేఫ ఈకార బిందు సంయుక్తము. ఇదే శ్రీవిద్య.



## కౌళాచారం

శ్లో॥ కౌళం పంచతిక్తం స్యాత్ కౌళంకుల సముద్భవం ।

కౌళమనగా "పంచతిక్తము"తో కూడినది. కులమునందు ఉద్భవించినది. పంచతిక్తమనగా

శ్లో॥ ఏలాజాతీ ఫలంచైవ కర్పూరంచ లవంగకం ।
జాతీపత్రం తధాదేవి "పంచతిక్త" మిదంప్రియే ॥

– సౌభాగ్యరత్నాకరం.

ఏలకులు – జాజికాయ – కర్పూరం – లవంగం – జాపత్రి, ఈ అయిదుతో కూడిన "కర్పూరవీటిక" – ఇట్టి తాంబూలమునకే పంచతిక్తమని పేరు.

ఇట్టి తాంబూలమును వేసుకుని పూజాదికములను కౌళులు నిర్వహిస్తారు. ఇక కులమందు పుట్టినది అనగా సాధకుడు లేదా దీక్షితుడు ఏ కులమునందు పుట్టిననూ, కౌళాచారదీక్షితుడైనచో తన జన్మతః వచ్చిన కులమును కోల్పోయి "కౌళ" కులమునకే చెందును కౌళాచార దీక్ష పొందినవారందరిదీ ఒకే కులము. వారికి జన్మతః

వచ్చిన వర్ణాశ్రమ ధర్మములు వర్తించవు. అంతేగాక వారు ఇతర దేవతల నర్చంచరాదు. తీర్థయాత్రాదులు చేయరాదు. పితృదేవతల నర్చించరాదు. తీర్థయాత్రాదులు చేయరాదు. పితృదేవతలను సైతం తర్పణ - శ్రాద్ధాదులతో అర్చించరాదు. ఇత్యాది నియమములెన్నో ఉన్నవి.

కౌళదీక్ష పొందిన బ్రాహ్మణ - క్షత్రియ - వైశ్య - శూద్ర - పంచమాదులందరిదీ ఒకే "కుల"మనబడును.

ఈ కౌళులు పూర్వ - ఉత్తర కౌళులని మరల రెండు విధములు. పూర్వకౌళులు "బాహ్యాకాశము"నందు శ్రీచక్రమును - భూప్రస్తార - మేరుప్రస్తార రూపముగా అర్చిస్తారు. ఉత్తరకౌళులు బాహ్యాకాశమున పంచమయాగమను పేర స్త్రీయొక్క "ప్రత్యక్షయోని" పూజచేసి సంగమిస్తారు. వీరిది పంచదశీ మంత్ర ఉపాసనా విధాన ములో "కాదివిద్యా" సంప్రదాయము.

శంకరాచార్యులు "హాదివిద్యా" సంప్రదాయమునకు చెందిన వారు. భాస్కరరాయలు కాదివిద్యా సంప్రదాయకులు. యోగినీ హృదయమునకు ప్రాచీన వ్యాఖ్యాతలు "హాదివిద్యా" పరంగా వ్యాఖ్యానించారు.

భాస్కరరాయలవారు యోగినీ హృదయానికి సేతుబంధమనే భాష్యం కాదివిద్యాపరంగా, వ్రాశారు.



## లలితా సహస్రానికి శంకరాచార్యులు వ్యాఖ్యానం ఎందుకు వ్రాయలేదు?

జగద్గురు శంకరాచార్యులవారు 40 ప్రకరణ గ్రంథాలు, ప్రస్థాన త్రయభాష్యం - విష్ణు సహస్రానికి భాష్యం మొ॥ వ్రాశారు. కాని లలితా సహస్ర నామములకు వ్యాఖ్యానం వ్రాయలేదు. అదే "పంచదశీ" మంత్రమునకు ప్రత్యేకాక్షరమునకు వింశతి (20) నామములున్న "లలితాత్రిశతి" కి వ్యాఖ్యానం వ్రాశారు. ఎందుచేత?

"లలితాసహస్రం" ముఖ్యముగా కౌళసంప్రదాయమునకు చెందిన గ్రంథము. కౌళాచారమునకు వేదప్రాతిపదిక లేదు వేదవిరుద్ధ మైన దానిని శంకరులు ఎన్నడూ అంగీకరించరు. అంగీకరించలేదు. షణ్మతములను వారు ఇలా సంస్కరించారు. ఈశ్లోకం గమనించండి.

శ్లో॥ అలింగకమ చక్రాంకం అనాసవమనస్థికం!
అనుచ్ఛిష్టమరక్తార్ఘ్యం మతమేతత్ వ్యవస్థితమ్!!

తా॥ శైవమతమండలి లింగధారణమును - వైష్ణవమత మండలి చక్రాంకితమును - శాక్తేయమండలి మద్యపాన, భగపూజలు- కాపాలికమండలి ఎముకలమాల ధరించుట - గాణాపత్యమందు ఉచ్ఛిష్టపూజ - సౌరమత మందు రక్తతర్పణములు మాన్పించి, వాటిని సంస్కరించి - పూజా విధానములు వేరైననూ అందరికీ ఉపాస్యుడు ఈశ్వరుడొక్కడే అని నిరూపించి "వైదికమత" మును సుప్రతిష్ఠిత మొనర్చారు.

శృతి ప్రతిపాదితమగు జీవేశ్వరైకత్వము యుక్తులతో అనుభవమునకు తెచ్చిన శంకర భగవత్పాదులు సకలలోక వంద్యులు.

లలితాసహస్రము నందలి - ఈనామములను గమనించండి. "కుల" పదముతో ప్రారంభింపబడిన నామములు తొమ్మిది.

**1.** కులమృతైక రసికా **2.** కులసంకేతపాలినీ **3.** కులాంగనా **4.**కులాంతస్థా **5.**కౌళినీ **6.**కులయోగినీ **7.** కులేశ్వరీ **8.** కుల కుండాలయా **9.** కౌళమార్గతత్పర సేవితా ఇవేగాక ఇంకాఎన్నో నామములు. యోనినిలయా, భగారాధ్యా, భగమాలినీ, వారుణీ మదవిహ్వలా - రహోయాగక్రమారాధ్యా - కులోత్తీర్ణా - కులరూపిణీ - కౌలినీ కేవలా - ఇత్యాది నామములు "కౌళాచార పరమైన వ్యాఖ్యానాపేక్షితములే.

★★★



# నీలసరస్వతీ తంత్రం

# -తంత్రపీఠిక-

నీల సరస్వతి - దశమహావిద్యలలో ద్వితీయావిద్య అయిన "తార" యొక్క రూపవిశేషణము. ఏకజట - ఉగ్రతార - మహోగ్ర తార - నీల - నీలసరస్వతి మొ॥ పేర్లు తారయొక్క స్వరూపాంతర ములు. అంతర్గుప్త సాధనయందు సుషుమ్న ఏవిధంగా వజ్రా- చిత్రా - బ్రహ్మనాడి ప్రభృతి భేదములుగా నున్నట్లు, బాహ్యగుప్త సాధనయందు మహావిద్యతార ఆధారముగా, సాధన భేదముచే నీలసరస్వతి మొ॥ అగుచున్నది.

"స్త్రీ - హూం" అను మంత్రము తారామహావిద్యా మంత్రము. "ఓం హ్రీంస్త్రీం హూంఫట్" అనునది ఉగ్రతారా శ్రేష్ఠమంత్రము ఇందు ప్రణవము తొలగించినచో ఏకజటా మంత్రమగును.

" హ్రీం స్త్రీం హుం" అనునది నీలసరస్వతీ మంత్రము. ఈ మంత్ర సాధన "కౌళాచార" విధానమునకు చెందినది. శాక్తేయములో ఈఉపాసన ఆణవోపాయం యొక్క అంతర్గత విధానము. ఇందు వామాచార సాధనలో కులచక్రపూజ యందు మర్మజ్ఞుడైన గురువు ద్వారా బాహ్యభైరవి (కులాంగన) యొక్క సహాయముతో సాధకుడు ఉన్నత స్థితి పొందుతాడు.

భైరవావస్థ పొందిన సాధకుడు అంతః భైరవి యొక్క సామరస్య స్థితి పొంది ఆనందభైరవ రూపుడై తాను సిద్ధుడై బాహ్యభైరవిని పరిత్యజిస్తాడు. అపుడు అది దివ్యాచారమై శాంభవోపాయ శ్రేణిలోనికి పరిణతి చెందుతాడు.



సిద్ధ గణం చెప్పిన దానిని బట్టి - వంగదేశ మందు చైతన్య మహాప్రభువు ఈవిధమైన ఆనందానుభూతి చెందాడట. ఇదే చరమానందము.

శక్తి సాధకుడు కులచక్రమందుగల అర - నేమి మొ॥ రహస్యములు కేవల సద్గురువు నాశ్రయించి తెలుసుకొవలసినదే. ఏగ్రంథము నందు ఇవి వ్రాయబడలేదు. ఈ మహాసాధనయందు జపమునకు ప్రముఖ స్థానముకలదు. అయితే జపానికి ముందు కుల్లుక - సేతు మహాసేతు, ముఖశోధన మంత్రములు ఉపాస్య దేవతననుసరించి భిన్నంగా ఉంటాయి. ఇవి గురుపరంపరలో తెలుసుకోవలసినదే.

శిరస్సు నందు కుల్లుక - హృదయమందు సేతువు - కంఠము నందు మహాసేతు మంత్రములు ముందుగా జపించి అనంతరం మూలమంత్రం జపించాలి.

జపించుటనే ఆరోహావస్థ అంటారు. ఈ ఆరోహణ సరిగా జరగనిచో సాధకుడు భ్రష్టుడగును. మహాచీనా చారక్రమసాధనలో విఘ్నములు కూడా కలుగుతాయి. వీటినన్నిటినీ మహాకౌళ ఆనంద భైరవావస్థ పొందిన గురువును శరణుపొంది వారి అనుగ్రహము చేతనే నివారించుటకు శక్యమగును. కనుకనే కౌళాచార ములో గురువు లేనిదే సాధనలేదు.

ఈ విఘ్నములు మూడు విధములుగా ఉంటాయి.

1. ఓఘ విఘ్నం 2. గణవిఘ్నం 3. వ్యూహవిఘ్నం.

**1. ఓఘు విఘ్నమునందు –** ఇందు సాధకునకు మంత్ర ఫలప్రాప్తి విషయములో సందేహము కలుగును. అనేక ఊహాపోహాలు కలుగును. శ్రద్ధలోపించును.

**2. గణ విఘ్నము -** ఇందు జ్ఞానేంద్రియ – కర్మేంద్రియము లందు దోషసంస్కరము లేర్పడి చిత్తవికారముల వలన క్రోధాదులు కలిగి విషయవాంఛలందు చిక్కుకొనును. అందుచేత మంత్రగతి నిరోధింపబడి ఆరోహావస్థ నుండి సాధకుడు పతనముచెంది అవరోహణావస్థ పొందును. దీనిని గురువు తన స్పర్శచేత – మంత్ర సంస్కారము చేత అనులోమ విలోమ ధ్యానముచేత తొలగించును. ఇది రహస్యమైన ఒక తాంత్రిక విధానము.

**3. వ్యూహ విఘ్నము -** ఇది కౌళసాధనలో వీరచార సాధకు నకు అత్యంత ఉన్నత స్థితి పొందినపుడు కలుగును ఒక్కొక్క సారి ఇది సాధకునకు, సిద్ధి పొందు సమయములో కలుగు కఠిన పరీక్ష.

అంతేగాక లతాసాధనలో (కులయువతి తో చక్రపూజ) ఆనంద సమాధి పొందినపిమ్మట. ఆమెను మాతృరూపంగా భావించి అర్చించి త్యజించాలి.రామకృష్ణ పరమహంస తన భార్యఅయిన శారదదేవిని మాతృభావంతో అర్చించడంలోని రహస్యం ఇదే. అపుడు లత (కులభైరవి) సాధకుని అంతరంగములోనే స్థిరమై యుంటుంది.

సాధకుడు తన భావజగత్తులో (చిదాకాశమందు) తాను తలచి నపుడు ఆమెను బహిప్రక్షేపణ చేసి ఆమెతో రహస్య సాధనలో లీనవుతాడు. ఇది దివ్యాచారము. సామాన్యులకు ఇది ఊహకు కూడా



అందని విషయము. ఈసాధనలో కామాదివృత్తులు రసైకతాన స్థితి నందుతాయి.

సుషుమ్నాంతర్గత మైన చిత్రానాడి సూక్షమైనది. చిత్రకు సూక్ష్మరూపము వజ్రనాడి. అనంతరం సర్వాంతమందు సూక్ష్మాతి సూక్ష్మరూపమే "నీలసరస్వతి" అనబడును.

బిందువు ఆధారముగానే వృత్తము – రేఖ ఏర్పడినది. మహాశక్తి యొక్క కేంద్రము లేదా హృదయము బిందువే. బిందుప్రవేశానంతరం – నాభిప్రవేశం – చివరికి యోని ప్రవేశము. ఇది సౌభాగ్య యుక్తులయిన కొందరు మహాసాధకులకే సాధ్యము.

(హృదయ) బిందు ప్రవేశము – నీల సరస్వతి ఆరాధన

నాభి ప్రవేశము – ఉగ్రతార ఉపాసన.

ఎందుచేతననగా బిందు ప్రవేశం అనంతరం చిదాకాశం కంటే పరమైన శుద్ధ మహావ్యోమ మందు తత్త్వ జ్ఞానం కలుగుతుంది. దీనినే వైదికాచారంలో సూర్యమండల భేదమన్నారు. మహా చీనా చారంలో అతి గుప్తసాధన యందు నాభి ప్రవేశ మన్నారు.

యోని ప్రవేశమనునది ఒక సంకేతము భగవద్గీత యందు శ్రీకృష్ణుడు ఈ సాధనా తత్త్వమును కొద్దిగా సూచనప్రాయంగా చెప్పాడు. మహద్బ్రహ్మయోని యందు గర్భస్థాపన తానే చేయు చున్నాను. యోగ దృష్ట్యా దీని తత్వము బహురహస్యమైనది. మహాకౌళ గురుకృప వలనను దీనిని తెలుసుకొనవలయును. మరొక మార్గము లేదు.

శవసాధన కూడా మహాచీన విధానములోనిదే, తంత్రోక్తమైన బాహ్యశవము నుపయోగించి వామాచార సాధకులు ప్రాథమికంగా సాధనచేస్తారు. తన దేహమును శవమువలె ఉంచుకొని దానియందు తైజసదేహంలో అహంతను స్థిరపరచుకొని సాగించు సాధన దివ్యాచార సాధకుల విధానము వీరికి బాహ్యశవము అవసరంలేదు. త్వక్ -మాంస-అస్థి-మజ్జా మొ॥ పదార్థములతో శ్మశానమునందు శవసాధన చేస్తారు.

దేహరూప మహాశ్మశానయు నందు సంసారమనే మహానిశి రాత్రిలో దివ్యాచార సాధకులు మహాభైరవుని అర్చనచేస్తారు. జీవ దేహమునందే యధార్థ శవభావన చేస్తారు.

నిమ్నశ్రేణికి చెందిన సాధకులు బాహ్యమైన శవసాధన చేస్తారు. వీరికి ఆత్మాధిష్ఠానమైన మహాభైరవుని ఉన్మేషము కలుగదు. విభిన్నస్థాయిలలో వివిధదేవతల ఉన్మేషము పొందుటకు జరిగే తీవ్రసాధనలో లక్ష్యము సుదృఢముగా లేనిచో దేవతా సాక్షాత్కారము కాదుగాని, పిశాచ జాతికి చెందిన ప్రేతాత్మలు గోచరిస్తాయి. నరబలి వంటి క్షుద్ర బలిని కోరుతూ అందుకొరకు సాధకుని పలురకాలుగా హింసిస్తాయి. వాటి ప్రలోభానికిలోనై సాధకుడు భ్రష్టత చెందుతాడు. ఇటువంటి బాధిత జీవాత్మలకు (ప్రేతాత్మలకు) శక్తులు ఏమీ ఉండవు. ప్రేతాత్మలకంటే -పిశాచులు-పిశాచులకంటే యక్ష-గంధర్వ-విద్యాధరులు ఉన్నితులై వాటి శక్తిమేరకు సాధకుని మనో దార్ఢ్యం అనుసరించి చాలా విరళాతి విరళంగా సిద్ధి కలుగ చేస్తారు.

॥క్లీం॥



# నీల సరస్వతీ తంత్రం

**శ్రీ దేవ్యువాచ**

శ్లో॥ భగవన్ దేవదేవేశ పంచక్రతు విధాయక
సర్వజ్ఞ భక్తిసులభ శరణాగత వత్సల।
కులేశ పరమేశాన కరుణామయ వారిధే
కేనోపాయేన దేవేశ ముచ్యతే భవబంధనాత్।
తన్మేవద మహాదేవ యది తేఽస్తి కృపామయి.

**భావార్థం-** భగవన్! కులేశ్వర! భవ బంధనములనుండి ముక్తిచెందు మార్గము దయచేసి ఉపదేశించుము కరుణాసాగరా.

**శ్రీభైరవ ఉవాచ-**

శ్లో॥ శృణుదేవి ప్రవక్ష్యామి యన్మాం త్వం పరిపృచ్ఛసి
తస్యశ్రవణ మాత్రేణ సంసారాన్ముచ్యతే నరః!
సర్వవిద్యా ప్రదానా త్తు కథితేహ్యం సురేశ్వరి
అతిగుహ్యతరం హ్యేతత్ జ్ఞానాత్మక సనాతనం॥

**భావార్థం-** హే దేవి! శ్రవణ మాత్రము చేతనే, సంసార బంధములను తొలగించు, గుహ్యతరమైన జ్ఞానమును ఉపదేశించు చున్నాను వినుము.

ప్రకృతి గల అనేక రూపములలో అతిప్రధానము, మనో హరము అయినది, "నీలరూపము"

కలియుగమునందు సర్వతంత్రములలో ఉత్తమమైనది మహా తంత్రమైన నీలతంత్రము. బ్రహ్మాదులు కూడా ఈమెను ఉపాసించారు. చంద్ర సూర్యులు, అగ్నివరుణలు కుబేదత్తాత్రేయ దుర్వాస వశిష్ఠులు సర్వదేవతలు ఈమెను ఆరాధించారు.

బ్రహ్మముహూర్తమునందు లేచి, మృణాల తంతువు సమాన మైన ఉగ్రతారను మూలాధారాది బ్రహ్మరంధ్ర పర్యంతం భావన చేయాలి. సూర్యకోటి ప్రభలతో - చంద్రకోటి శీతలత్వములతో తటిత్ కోటి కాంతులతో కాలానల శిఖలతో వెలుగొందు పరాశక్తిని దేహ మంతా వ్యాపించినట్లు భావించాలి. అనంతరం మానసపూజ చేయాలి.

| | | |
|---|---|---|
| చిటికిన వ్రేలు - | పృథివీతత్త్వం - | గంధంసమర్పించాలి. |
| బొటనవ్రేలు - | ఆకాశతత్త్వం - | పుష్పం సమర్పించాలి. |
| చూపుడువ్రేలు - | వాయుతత్త్వం - | ధూపం సమర్పించాలి. |
| మధ్యవేలు - | అగ్నితత్త్వం - | దీపం సమర్పించాలి. |
| ఉంగరం వేలు - | జలతత్త్వం - | శివభావన చేయాలి. |
| | | (నైవేద్యం సమర్పించాలి) |

తరువాత వాగ్భవ బీజమైన "ఐం" 108 సార్లు జపించాలి.



**శ్లో॥ అఖండమండలా కారం వ్యాప్తం యేనచరాచరం**
**తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః॥**

అని మానసికంగా సాష్టంగ దండప్రమాణం చేయాలి.

★★★

స్నానం చేసి, రాగిపాత్రలో జపాకు సుమం, కులోదకం, కుల పుష్పం ఉంచి "ఓం ఉద్యదాదిత్య మండల మధ్యవర్తిన్యై శివచైతన్యై శ్రీనీలసరస్వత్యై స్వాహా" అని ఉచ్చరించి అర్ఘ్యం సమర్పించాలి.

గణపతి-బటుకభైరవుడు క్షేత్రపాలుని అర్చించాలి. యోగిను లను కూడా పూజించాలి. ఎర్రచందన గంధంతో తిలకం ధరించాలి. లలాటమందు "హ్రీంఫట్" అని లిఖించాలి. కూర్చబీజం (హూం) ఉచ్చరించడం వల్ల పాపనాశనం అవుతుంది.

తారా గాయత్రి మంత్రమును కొద్దిసేపు జపించాలి.

★ **- తారయై విద్మహే మహోగ్రాయై ధీమహి తన్నోదేవి ధియోయోనః ప్రచోదయాత్"**

అనంతరం ఎడమ పాదముపై నిలబడి రెండు చేతులూ పైకెత్తి ఈక్రింది మంత్రమును జపించాలి.

**"హంసఃశుచి సద్వసురంతరిక్షం సద్ధోతా వేదిషతిథిర్దు రోస నృషద్వర సదృత సద్వోమ సదజాగోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్".**

ఉత్తరాభి ముఖుడై తీర్ధజలములో కలిపిన పాలు-నువ్వులు-బియ్యంతో దేవికి తర్పణచేయాలి.

తర్పణము చేయుటకు మంత్రము-

"ఓం ఉద్యదాదిత్య మండల మధ్యవర్తిన్యై శివచైతన్యై శ్రీ నీలసరస్వత్యై తారిణీం తర్పయామి స్వాహా॥

## పూజాస్థలం

ఏకలింగ దేవాలయం-శ్మశానం-శూన్యగృహం-నాలుగు దారులకూడలి-పర్వతశిఖరం-అరణ్యం-స్థలములందు ఉగ్రతార ప్రతిమకు అర్చన చేయాలి.

జంబుకములతో పరివేష్ఠించి శ్మశానవాసిని, కపాలమాలా ధారిణి అయిన తారను ధ్యానించాలి.

**"ఓం వజ్రోదకే హూంఫట్"** అనుమంత్రముతో పాదప్రక్షాళన చేసుకోవాలి. **ఊంహ్రీంస్వాహా** అను మంత్రముతో ఆచనము చేయాలి. **ఊంమణిధరి వజ్రణి సర్వపదవశంకరి హూంఫట్ స్వాహా॥** అను మంత్రముతో శిఖాబంధనం చేయాలి.

**ఓం రక్ష-రక్ష-హూంఫట్ ఉత్సారయ ఉత్సారయ హూం ఫట్ స్వాహా"** అను మంత్రము పఠించుచూ, జలముద్ర ప్రదర్శించి బియ్యం నాలుగుదిశలా వెదజల్లాలి.



మృద్వాసన మందు-అచూడక ఆసనమందు లేదా కోమలాసన మందు, వీరాచారము పాటించు సాధకుడు కూర్చుని సాధనచేయాలి. ఇవి లభించనిచో గజచర్మం- కృష్ణాజినం-దర్భాసనం -ఎర్రని కంబళిపై కూర్చుని

ఓం మణిధరి వజ్రిణీ మహాప్రతిసరే రక్ష-రక్ష హూం ఫట్స్వాహా అను మంత్రముతో ఆత్మరక్షణ కొరకు ఆసనము అంచులను ఒక ముడిగా బంధించాలి.

**"ఓం లం అః హూంఫట్ స్వాహా"** అను మంత్రముతో వ్యాపక న్యాసం చేయాలి.

**ఓం నమః పుష్పకేతు రాజార్హతే సతాయ ఓం-** అను మంత్రముతో శరీరము-వాక్కు శోధించాలి.

**ఓం పుష్పే పుష్పే సుపుష్పే పుష్పసంభవే! పుష్పచయా వకీర్ణే హూంఫట్ స్వాహా॥** అనుమంత్రముతో పూజా పుష్పములను సంప్రోక్షించాలి.

★★★

స్వర్ణ పాత్రయందు - లేదా తామ్రపాత్రియందు రక్తచందనం -గోరోచనం-కుంకుమ - వజ్రపుష్పం లేపనం చేసి కులరసముతో పీఠ నిర్మాణము చేసి-

ఓం ఆః సురేఖే హూంఫట్ స్వాహా అనుచూనీల సరస్వతి యంత్రమును స్థాపించాలి.

యంత్రము యొక్క అష్టదళములందు - లక్ష్మి- సరస్వతి- రతి - ప్రీతి - కీర్తి - శాంతి - పుష్టి - తుష్టి అను పీఠశక్తులను పూజించాలి.

తన శరీరమునందు ఆత్మాను సంధానం చేయాలి. శూన్య శరీరమునందు కుక్షికి ఎడమ భాగమున సర్వపాపాత్మకుడైన కృష్ణ వర్ణముగల పాపపురుషని ఆలోచించాలి.

హ్రీం - రం అను బీజములచే పాపపురుషుని దగ్ధంచేసినట్లు భావించాలి. స్త్రీం అనుబీజముతో పాపపురుషుని భస్మమును వాయువుచే ఎగురగొట్టినట్లు భావించాలి.

హ్రూం అను బీజముతో తనశరీరము అమృత ప్లావితమైనట్లు భావించాలి. దీనినే భూతశుద్ధిఅంటారు.

## నీల సరస్వతి ధ్యానం

శ్లో॥ ప్రత్యాలీఢ పదాం ఘోరాం ముండమాలా విభూషితాం
ఖర్వాం లంబోదరీం భీమాం వ్యాఘ్రచర్మావృతాం కటౌ!
నవయౌవన సంపన్నాం పంచముద్రా విభూషితాం
చతుర్భుజాం లోలజిహ్వాం మహాభీమాం వరప్రదాం!
ఖడ్గకర్త్రీ సమాయుక్త సవ్యేత రభుజద్వయాం
కపోలోత్పల సంయుక్త సవ్యపాణియు గాన్వితాం!



పింగోగ్రైక జటాం ధ్యాయే నౌల భూషణ భూషితామ్!!
బాలార్క మండలాకార లోచనత్రయ భూషితం
జ్వలచ్చితా మధ్యమస్థాం ఘోరదంష్ట్రా కరాళినీం!
సువేశాం స్మేరవదనాం అలంకార విభూషితాం
విశ్వవ్యాపక తోయాంతః శ్వేత పద్మోపరిస్థితాం!!

-వశ్య కర్మయందు దేవిని రక్తవర్ణముగాను, ఆకర్షణ కర్మ యందు పీతవర్ణరూపముగాను, ఉచ్చాటన యందు ధూమ్రవర్ణ రూపముగాను, మారణమందు కృష్ణవర్ణరూపముగాను ధ్యానించాలి.

## నిత్యపూజ

గణపతి-క్షేత్రపాలుడు బటుక భైరవుడు-యోగినులను అర్చించిన పిమ్మట షోడశవర్షీయమైన రత్యభిలాష కలిగిన రమణిని వామాంకముపై కూర్చుండ బెట్టుకొని భూతశుద్ధిని చేసి మాతృకా న్యాసం చేయాలి.

కారణ ద్రవ్యమును ఒక కలశమునందుంచి, ఎర్రని వస్త్రముతో కట్టి, ఎర్రని పుష్పమాలలతో అలంకరించాలి. ఎడమ భాగమును చతురస్ర మండల మేర్పరచి అందు కలశమునుంచాలి. ఆ కలశము నకు తూర్పు-పడమరలందు షడంగ న్యాసము చేసి మూలమంత్రం జపించాలి.

అక్షోభ్య ఋషిః- బృహతీ ఛందః- నీలసరస్వతీ దేవతా హూంబీజం, హూంశక్తిః- సర్వార్థసిద్ధయే వినియోగః!

ఈ నీల సరస్వతిని వామాచార విధానములోనే అర్చించ వలయును. ఇతర విధానములు సిద్ధించవు.

మాతృకా న్యాసస్య బ్రహ్మ ఋషిః - గాయత్రీ ఛందః - మాతృకా సరస్వతీ దేవతా, వ్యంజన వర్ణంబీజః - స్వరవర్ణ శక్తిః విసర్గః కీలకః - ఇలాగే ఋషిన్యాసం చేయాలి.

## కరన్యాసం

అం-కం-ఖం-గం-ఘం-ఙం-ఆం - అంగుష్ఠాభ్యాం నమః

ఇం-చం-ఛం-జం-ఝం-ఞం-ఈం - తర్జనీభ్యాం నమః

ఉం-టం-ఠం-డం-ఢం-ణం-ఊం - మధ్యమాభ్యాంనమః

ఏం-తం-థం-దం-ధం-నం-ఐం - అనామికాభ్యాం నమః

ఓం-పం-ఫం-బం-భం-మం-ఔం - కనిష్ఠకాభ్యాం నమః

అం-యం-రం-లం-వం-షం-సం - హం-క్షం-అః-

కరతల కరపృష్టాభ్యాం అస్త్రాయఫట్

## అంగన్యాసం

అం-కం-ఖం-గం-ఙం-ఆం - హృదయాయ నమః

ఇం-చం-జం-ఝం-ఞం-ఈం - శిరసే స్వాహా

ఉం-టం-ఠం-డం-ఢం-ణం-ఊం - శిఖాయైవషట్



ఏం-తం-థం-దం-ధం-నం-ఐం - కవచాయ హుం

ఓం-పం-ఫం-బం-భం-మం-ఔం - నేత్రత్రయాయవౌషట్

అం-యం-రం-వం-శం-షం-సం-హం-క్షం-అః

కరతల కరపృష్ఠాభ్యాం అస్త్రాయ ఫట్

## షడంగ న్యాసం

హ్రాం - అఖిల వాగ్రూపిణీ హృదయాయ నమః

హ్రీం - అఖండ వాగ్రూపిణీ శిరసే స్వాహా

హ్రూం - బ్రహ్మ వాగ్రూపిణీ శిఖాయై వషట్

హ్రైం - విష్ణువాగ్రూపిణీ -కవచాయ హుం

హ్రౌం - రుద్రవాగ్రూపిణీ -నేత్రత్రయాయ వౌషట్

హ్రః - సర్వవాగ్రూపిణీ అస్త్రాయ ఫట్.

శ్లో॥ దేవేశి భక్తిసులభే పరివార సమన్వితే
**యావత్వాం పూజయిష్యామి తావత్ త్వం సుస్థిరాభవ॥**

"నీల సరస్వతీ దేవి ఇహావహ" అని అంజలితో స్థాపించాలి.

ఇహతిష్ఠస్వ-అభిముఖీకరణం చేయాలి

ఇహసన్ని రుద్ధస్వ-అత్రాధిష్ఠానం కురు మమపూజాం గృహాణ అని ప్రార్థించాలి.

ఇచట ఆవాహనీ-సంస్థాపినీ-సన్నిధాపనీ-సన్నిరోధినీ-సమ్ముఖీకరణ ముద్రలు ప్రదర్శించాలి.

ఓం శ్రీమదేకజటే వజ్రపుష్పం ప్రతీచ్ఛ హూంఫట్ స్వాహా అను మంత్రముతో పాద్యాది షోడశోపచార పూజచేయాలి.

| | |
|---|---|
| 1 - పాద్యం | 9 - ధూపం |
| 2 - అర్ఘ్యం | 10 - దీపం |
| 3 - ఆచమనం | 11 - నైవేద్యం |
| 4 - స్నానం | 12 - ఆచమనం |
| 5 - వస్త్రం | 13 - తాంబూలం |
| 6 - ఆభరణం | 14 - స్తోత్రం |
| 7 - గంధం | 15 - నీరాజనం |
| 8 - పుష్పం | 16 - నమస్కారం. |

మూడు శ్రేష్ఠపుష్పములు కలవు.

1- ఎర్రకలువ

2- జపా కుసుమం

3- కదంబం.

**నీలసరస్వతిని తులసీదళములతో అర్చనచేయరాదు.**

**<u>నైవేద్యద్రవ్యములు</u>**:- పాలు-పెరుగు-అన్నము-పాయసం-తేనె-కొబ్బరి-కొబ్బరినీరు-అల్లం-కుందేలుమాంసం-మేక మాంసం-అరటిపండు-లడ్డు- చేపకూర-కోడిగుడ్లు- మొదలైనవి.

★ త్రైలోక్య మంగళదాయకమగు-యోనిముద్ర- భూతినీ ముద్ర- దైత్యధూమనీ ముద్ర లేనిహాముద్ర ప్రదర్శించాలి. ఈ



ముద్రలకు హ్రీం-శ్రీం-శ్రీం-ద్రాం-స్త్రీం-హూం బీజములు పఠించాలి.

నీల సరస్వతీ మంత్రమునకు ప్రాచీనగురువులు ఇట్లుండిరి. వీరిని స్మరించవలయును.

ఊర్ధ్వ కేశుడు-వ్యోమకేశుడు-నీలకంఠ-వృషధ్వజ-వీరు దివ్యసిద్ధ గురువులు. వశిష్ఠ -కూర్మనాథ-మాననాథ (మత్స్యేంద్ర నాధుడు) మహేశ్వర-హరినాథులు వీరు మొత్తం 9గురు.

భవావతి-భానుమతి-జయా-విద్యా-మహోదరి- సుఖానంద-పరమానంద-పారిజాత-కులేశ్వరి-విరూపాక్ష- దేవహూతి వీరంతా తారిణీ కులగురువులనబడుదురు.

ఆనందనాథ శబ్దము చివరగల గురు సంప్రదాయము సర్వ శ్రేష్ఠమైనది. స్త్రీల - గురువుల చివర "అంబా" పదము చేర్చ వలయును.

శతృనివారణ- గ్రహారిష్టం-రోగశాంతి సమయములందు 'బలి' ని సమర్పించు మంత్రము.

★ ఓం హ్రీం ఏకజటే మహాయక్షాధిపతయే మయా ఉపనీతంబలి గృహ్ణగృహ్ణ-గృహ్ణాపయ గృహాపయ-మమశాంతిం కురుకురు పరవిద్యాం ఆకృష్టఆకృష్ట-క్రటక్రట-ఛింధిఛింధి-సర్వంజగద్ వశమానయ హ్రీం స్వాహా!

పుష్టియందు ఉపాంశుజపము-బుద్ధికి మానసజపము-అభిచారమునందు వాచికజపము చేయాలి.

కల్లుకను శిరస్సునందు చేయాలి. హృదయమునందు సేతువును, విశుద్ధమందు మహాసేతువును, మణిపూరమందు నిర్వాణమును జపించాలి.

శ్లో॥ విప్రాణాం ప్రణవం సేతుః క్షత్రియాణాంత దైవచ!
వైశ్యానాంచ ఫడంతోయం మాయాశూద్రస్య కథ్యతే॥

**తా** - బ్రాహ్మణులకు "ఓం" సేతువు. క్షత్రియులకు కూడా ఓంకారమే. వైశ్యులకు "ఫట్"- శూద్రులకు "హ్రీం" సేతువగు చున్నది.

మహాసేతువు- హూం.

నిర్వాణం - ఓం- అ నుండి క్ష వరకు గలమాతృక

శ్లో॥ భక్షణే దూషితా జిహ్వామిధ్యాయా భాషణేనవే
కలహైర్దూషితా జిహ్వా నానాదోషేణ దూషితా!
తత్కథం పాపకోలోకో జిహ్వయాప్రజపేన్మనుం
సంశోధనమనాచర్యా నజపేత్ పామరః క్వచిత్॥

**తా** - తినకూడనివి తినుటవలన, అబద్ధములు మాట్లాడుట వలన, వాదన-దెబ్బలాడటవలన,- ఇతరులను తిట్టుటవలన, అనేక విధముల "నాలుక" దూషితమైనది. ఇట్టి దోషితమైన నాలుకచే



చేయుజపము సిద్ధించదు. ఆచారముపాటించి మంత్రసంశోధన సత్యనిష్ఠ-మౌనము-మితభాషణము-ఆదరముగా మాట్లాడుట-మనశ్శుద్ధి గలవానికే మంత్రములు సిద్ధించును.

## తారిణీస్తుతి

శ్లో॥ ఓం ఘోరరూపే మహారావే సర్వశత్రుభయంకరి
భక్తేభ్యో వరదేదేవి త్రాహి మాం శరణాగతం!
సురాసురార్చితే దేవి సిద్ధగంధర్వ సేవితే
జాడ్యపాపహరేదేవి త్రాహిమాం శరణాగతం!
జటాజూట సమాయుక్తే లలజ్జిహ్వా భయంకరి
దూతసిద్ధి కరేదేవి త్రాహిమాం శరణాగతం!
సౌమ్యరూపే క్రోధరూపే చండరూపే నమోస్తుతే
సృష్టిరూపే నమస్తుభ్యం త్రాహిమాం శరణాగతం!
జడానాంజడతా హంసి భక్తానా భక్తవత్సలే
మూఢతాం హరమే దేవి త్రాహిమాం శరణాగతం!
హూంహుంకారమయే దేవి బలిహోమ ప్రియేనమః
ఉగ్రతారే నమస్తుభ్యం త్రాహిమాం శరణాగతం!
బుద్ధిందేహి యశోదేహి త్రాహి కవిత్వం దేహిదేహిమే
మూకత్వం హరమేదేవి త్రాహిమాం శరణాగతం!

ఇంద్రాది దివిషద్బృంద వందితే కరుణామయి
తారే తారాధి నాధాస్యే త్రాహిమాం శరణాగతం!

– ఈ స్తోత్రము-అష్టమి-చతుర్దశి. తిధులందు ఆరు నెలలు పఠించిన ఇష్టసిద్ధి కలుగును.

## మద్యపాన విధి

ఇది, దివ్యపానం-వీరపానం-పశుపానం అనిమూడు విధములు. పూజాకాలమందు నియమిత వేళలో నిర్ధారిత పరిమాణ ములో దేవికి అర్పించినది సేవించుట దివ్యపాన మనబడును.

మంత్ర సాధన కాలమునందు వీరాసనమునందుండి మద్య పానము చేయుట వీరపానమనబడును. తనకు ఇష్టం వచ్చినపుడు ఇష్టం ఉన్నంత తాగడం "పశుపానం" అంటారు. సంస్కరింప బడినసురాపానము వలన సాధకుడు భైరవునితో సమానుడగును. పశుపానము వలన కలహము- ఉద్వేగము- అనారోగ్యము కలుగును.

దివ్య-వీరపానము వలన 'మంత్రము' ఉద్దీపిత మగును. ఆయు-శ్రీ-కాంతి-సౌభాగ్యములు కలుగును.

దేవీఅర్చనానంతరం శంఖమధ్యమందున్న సుర, పాపము నశింపచేయును. పూజానంతరము నైవేద్యమును "కౌళులకు" ప్రసాదముగా ఇవ్వవచ్చును.



## మంత్రపురశ్చరణ

శ్లో॥ జపోహోమౌ తర్పణం తథాబ్రాహ్మణ భోజనం!
పంచాంగో పాసనంలోకే పురశ్చరణముచ్యతే!!

ఒక మంత్రము సిద్ధించవలెనన్న ఒకలక్ష జపము- అందు దశాంశము అనగా పదివేలు హోమము, వెయ్యితర్పణం, వంద మార్జనం, పదిమంది బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. దీనినే పురశ్చరణం అంటారు.

భావనారహిత పామరులు సిద్ధికొరకు,మంత్రసిద్ధికి చెప్పిన జపసంఖ్యకు నాలురెట్లు జపంచేయాలి.

భూమియందు శయనించుట-వాక్నియమము-బ్రహ్మ చర్యము, ప్రాతఃకాలజపము మొ॥నియమములు పురశ్చరణ కాలమందు పాటించాలి. విష్ణుపూజ-తులసీ అర్చనం పనికిరావు. ఇతర దేవతారాధన చేయరాదు.

మహాశంఖమాలతో జపించిన శీఘ్రసిద్ధి. బ్రాహ్మణస్త్రీ చేత మాలాగ్రధనం చేసినచో అది జగద్వశీకరణమునకు ఉప యోగించును.

సర్పాకృతి మాలగాని-గోపుచ్ఛాకృతిమాలగాని, మాతృకావర్ణ మాలగాని శ్రేష్ఠము. మేరువుగా సజాతీయమణియే ఉండాలి.

అనులోమ విలోమంగా మాతృకావర్ణమాలతో జపం చేసినచో చాలామంచిది. పశుభావమందున్న మంత్రము శక్తిహీనమైనది. సుషుమ్నయందు స్పందన కలిగించిన మంత్రము శక్తివంతమగును.

వ్యగ్రచిత్తముతో జపించిననూ - మేరులంఘనం చేసిననూ ఆజపం నిష్ఫలమగును.

తర్జని యొక్క రెండు పర్వములను కూడా మేరువంటారు. ఇది కరమాలకు వర్తిస్తుంది.

మాల లేనపుడు కరమాలతో జపించవచ్చు.

నాభినుంచి శిరస్సువరకు "కుల్లుక" ధ్యానించాలి మహాశంఖ మాలయందు అశక్తుడైనచో, స్ఫటికమాలతో జపించాలి. కుల్లుక జపించినదే మంత్రసిద్ధి కలుగదు. మంత్రార్ధము-మంత్రచైతన్యం-యోనిముద్ర ఈమూడు లేనిదే మంత్రము ఎన్నికోట్లు జపించినా సిద్ధించదు.

కొన్ని మంత్రములు అందరికీ అందుబాటు లేకుండా ఉండు టకు "కీలనం" (తాళం వేయుటవంటిది) చేశారు. ఆ తాళం తీసి దానిని ఉపయోగించాలి. దానినే "ఉత్కీలనం" అంటారు. ఒకొక్క దేవతా మంత్రమునకు వేరువేరుగా ఉత్కీలన మంత్రము లుంటాయి. కాళీమంత్రము "హరీతుడు" కీలనం చేశాడు.

హోమ-తర్పణములందు మంత్రము చివర స్వాహా" చేర్చాలి. న్యాస-పూజలందు "నమః" చేర్చాలి. మూలమంత్రములోనే స్వాహా ఉన్నచో మరొక స్వాహా చేర్చనవసరంలేదు.



అష్టమి-చతుర్దశి తాంత్రిక మంత్రజపము హోమములకు చాలామంచిది. సమయము వృధాచేయరాదు.

బ్రాహ్మణులు మద్యం ప్రత్యామ్నాయంగా అల్లం కలిపిన బెల్లం జలం ఉపయోగించవచ్చు. అయితే ఇది గురు సంప్రదాయాను సారంగా తెలుసుకోవాలి తప్ప, పుస్తకంలో వివరించేది కాదు.

ఆశ్వీయుజ మాసంలో పశు-పాయస-మోదకములతో దేవికి బోధన చేయాలి. (జాగరణ)రాత్రియందు రోధన(శయనం) చేయాలి.

శుక్లాష్టమి-మహాష్టమి-మాఘమాస కృష్ణచతుర్దశి రోజులలో విశేష పూజ తప్పక చేయాలి.

పీఠములలో మహాపీఠం కామరూప పీఠం ఇది అసోం రాష్ట్రం లోని 'గౌహతి' పట్టణమందున్నది. అచ్చటి కామాఖ్యాయోని పీఠ మందు చేసిన అర్చన, జపం శతగుణం ఫలిస్తుంది. ఇచటపీఠం వ్యక్తమని-గుహ్యమని రెండువిధములు.

కౌళచారములో-ఉదయమునేలేచి కులవృక్షమునకు నమస్క రించాలి. సహస్రారమునందు గురువును ధ్యానించి, తాను అమృతప్లావితుడైనట్లుగా భావించాలి. మానసోపచారములతో దేవిని ఆరాధించాలి.

బాలిక- యౌవనవతి - వృద్ధ - సౌందర్యవతి - కురూపి ఎవరైనా సరే, స్త్రీని శక్తిరూపిణిగా భావించి నమస్కరించాలి. వారిని హింసించ రాదు. దూషించరాదు. వారిమనసు బాధపెట్టరాదు.

శ్మశానమును-శవమును చూసినపుడు నమస్కారం చేయాలి. ప్రయాణములో మార్గమధ్యమందు నల్లటి వస్త్రము, పుష్పము, గజము - అశ్వము - శస్త్రము - శివవిగ్రహం - శివాలయం చూచినపుడు మూలమంత్రం జపించాలి.

## మహాచీనాచారం

-మహాచీన దేశమునందు ప్రచారములో నున్న ఆచారమిది. మహాచీన దేశముగా, భూటాన్,నేపాల్,టిబెట్‌తో కలసిన మంగోలియా, చైనాప్రాంతమునే "మహాచీనం" అంటారు.

ఇచ్చట తారా ఉపాసన క్రీ॥పూర్వం నుంచీ ప్రాచుర్యంలో ఉన్నది. వశిష్ఠుడు మహాచీనాచారంలో తారనుపాసించి కామాఖ్య యందు సిద్ధిపొందినట్లు తంత్ర గ్రంథములో పేర్కొనబడింది.

మహాచీనాచారంలో పూజతర్పణం మొ॥ అన్నీ మానసంగానే నిర్వహించబడతాయి. మరొక పద్ధతిలో మహాశంఖమాలపై కూర్చుని స్త్రీని దర్శించుతూ, లేదా స్పృశిస్తూ జపంచేయాలి. పంచమకార సేవతప్పనిసరి. ఇందులకు దేశ - కాలనియమము లేదు. స్వేచ్ఛాను సారంగా ఈపద్ధతి ఉంటుంది.

కులయువతి ఋతుపుష్పమును చూచి వెయ్యిజపించిన వాద జయం సిద్ధించును. కులయువతి స్తనమునందు హస్తమునుంచి సంయత చిత్తముతో జపించిన వాక్‌సిద్ధి- కవిత్వము కలుగును.



ఇతర స్థానములైన నయన ద్వయం-ముఖమండలం-కేశరాశి-మస్తకం - నాభిదేశములందు దృష్టి నిలిపి జపించినచో, సుఖము, ప్రసన్నత - మంచినేత్రములు - సుమధుర వాక్కు -హాస్యచతురత సిద్ధించును.

తిథులకు అనురూపమైన సంఖ్యలతో కులయువతులతో పరివేష్టించి జపసాధన చేసినచో ఒక నెలలో మంత్రసిద్ధి కలుగును. అష్టమి - చతుర్దశి తిథులందు ద్విసహస్రం జపించిన ఇష్టసిద్ధి కలుగును. కులయువతి లతాగృహమందు ప్రవేశించి జపించిన అధిక ఫలప్రాప్తి కలుగును.

మూలాధారమందు భుజగాకారరూపిణి అయిన కులశక్తి ఉన్నది. ఇది ఒక అవ్యక్త ధ్వని చేయును. దీని స్పందన వలన సంచరించు జలబిందువునే ప్రాణమందురు. ఇది దీప్తించిన మంత్ర శిఖ ఉత్పన్నమగును. ఈ మంత్రశిఖ వలనను సాధకునకు మంత్రసిద్ధి కలుగును. ఇది జ్వలించినచో మంత్రము ఎన్నికోట్లు జపించిననూ సిద్ధించదు. మంత్రశిఖా ప్రదీప్తికి సాధకుడు భౌతిక-నైతిక నియమములు తప్పనిసరిగా పాటించాలి.

ఈ మంత్రశిఖ 2 అవస్థలలో నుండును.

1-సుప్తా-ఇందు శక్తి నిద్రించియుండును. 2-మత్తా-మాదకావస్థలో నుండును. దక్షిణనాసిక యందు వాయుసంచారము

జరుగునపుడు నిశాచరమనబడును. వామనాసిన యందు వాయు సంచారము జరుగునపుడు దివాచారమనబడును.

మంత్రము సుప్తావస్థయందు ప్రాణము వామనాసికా సంచారములో నుండును. దానికి ప్రభోదము జరిగినపుడు దక్షిణ నాసిక యందు సంచరించును. మంత్రము నిద్రావస్థలో నున్నపుడు 'జపం' చేయరాదు. అది అనర్థముల నిచ్చును.

మంత్రము అగ్నీషోమాత్మకం. అగ్నిదేవతా మంత్రము క్రూర కర్మలందు, సోమదేవతా మంత్రము సౌమ్యకర్మలందు ప్రయోగించ వలయును.

వహ్నిబీజం-తారబీజం-అంత్యబీజములు ఆగ్నేయములు. మిగిలినవి సౌమ్యమంత్రములు.

ప్రాణవాయువు వామనాసిక యందు సంచరించునపుడు దీర్ఘస్వరం ఉచ్చరించాలి. దక్షిణనాసిక సంచరము నందు హ్రస్వర ముచ్చరించాలి. ఉభయములందు సంచరించునపుడు. హ్రస్వ దీర్ఘములు రెండూ జపించవచ్చు.

**ప్రణవము-మాతృక-హృల్లేఖములను అమృతత్రయం అంటారు.** వీటి సంపుటివలన భ్రష్టమంత్రముకూడా సిద్ధించును. స్త్రీ వర్గమంత్రములు (విద్యలు) ధ్యానమాత్రము చేతనే కొందరికి సిద్ధించును. సాధనలో కులస్త్రీకి కూడా దీక్ష ఇప్పించి, ఇద్దరూ, దంపతులిద్దరూ కలిసి కులసాధన చేయాలి.



**16.** ఇచ్చట శవసాధన-చెప్పబడింది. అది వ్రాయుటలేదు. కౌళచార సాధకులు "స్త్రీ నింద చేయరాదు.

శ్లో॥ శతాపరాధ సంయుక్తాం పుష్పేణాపి నతాడయేత్॥

**తా-** వంద అపరాధములు చేసిననూ" స్త్రీ" ని పుష్పముతో కూడా కొట్టరాదు.

## నీలసరస్వతి మంత్రభేదములు

మనుః- **"హ్రీం త్రీం హుంఫట్'** ఇది చతురక్షరమంత్రం ఈ మంత్రమునకు ప్రణవము చేర్చినచో "పంచరశ్మి" అనబడును. ప్రణవము లేనిచో ఇదే"ఏకజటా" అనబడును.

**హ్రీం త్రీం ఫట్-** అను మూడక్షరములు గలది. "మహానీల సరస్వతి" అనబడును.

శ్రీం బీజము చేర్చినచో సర్వసిద్ధి కలుగును. వశిష్ఠుడు నీలసరస్వతి నారాధించే సిద్ధిపొందినట్లు వివిధ తంత్ర గ్రంథము లందు చెప్పబడినది.

ఓం హ్రీం హాంహుం నమస్తారాయై సకులదుస్తరం తారయ తారయ ఓం ఓం స్వాహా॥ **25** అక్షరములు మంత్రము ఇది కూడా కల్పవృక్షమువలె కోర్కెలు తీర్చును.

హ్రీంస్త్రీం హుంఫట్ఫట్ - ఇది తారామంత్రము.

హుంహ్రీం స్త్రీంఫట్ - ఇది వజ్రతారామంత్రము.

హ్రీంస్త్రీం ఫట్‌హుం - ఇది నీలకాళీ మంత్రము.

స్త్రీం హ్రీం ఫట్‌హుం - ఇది సరస్వతీ మంత్రము.

హ్రీం హుంస్త్రీంఫట్‌స్వాహా - ఇది కామేశ్వరీ మంత్రము.

స్త్రీం హుంహ్రీం ఫట్‌స్వాహా - ఇది భద్రకాళీ మంత్రము.

ఈ మంత్రములన్నిటికీ -ఋషి - అష్టకః- అనుష్టుప్ ఛందః - తారా -నీలసరస్వతి-ఏకజట్-వజ్రతారా ఇత్యాది-చతుర్వర్గ సాధనే వినియోగః॥

ఈ మంత్రము ఏదైనా ఆరులక్షలు పురశ్చరణ చేయాలి.

**ఓం తారే స్వాహా** - ఇది తారాపంచాక్షరీ మంత్రము

**ధ్యానశ్లోకం-**

శ్లో॥ శ్యామ వర్ణాం త్రినయనాం ద్విభుజాం వరపంకజే
దధానాం బహవర్ణాభిః బహురూపాం పరామృతాం।
శక్తిభిః స్మేరవదనాం స్మేరమౌక్తిక భూషణాం
రత్న పాదుకయోర్న్యస్త పాదాంబుజయుగాం స్మరేత్॥

## "విద్యాస్తవ"మంత్రం

ఐంహ్రీం ఓం ఐం హ్రీం ఫట్‌స్వాహా- ఈ అష్టాక్షర మంత్రము వేదమాతా నీలసరస్వతి అనబడును. ఈ మంత్రాక్షరములతోనే అంగన్యాస కరన్యాసములు చేయవలయును. ధ్యానం పూజ పూర్వమువలెనే.



## మంత్ర సిద్ధి చిహ్నములు

మంత్రము సిద్ధించినపుడు సాధకునిలో కొన్ని లక్షణములు గోచరిస్తాయి. వాటిని కొన్ని తంత్ర గ్రంథములలో ఇలా పేర్కొన్నారు.

**వక్రతుండ కల్పములో** ఇలా చెప్పబడింది.

శ్లో॥ చిత్తప్రసాదో మనసశ్చ తుష్టిః
అల్పాశితా స్వప్నపరాంగ్ముఖత్వం।
స్వప్నేప్రపా పక్వఫలం భవంతి
సిద్ధస్య చిహ్నాని భవంతి సద్యః॥

తా- మనస్సు సంతోషము- సంతృప్తి - తక్కువగా భుజించుట - కలలయందు అనాసక్తి - ఎండమావికలలూ కనిపించుట- పండిన పళ్లు కలలో కనబడుట మంత్రసిద్ధిని సూచించును.

భైరవీ తంత్రమునందు ఇట్లు చెప్పబడింది.

శ్లో॥ జ్యోతిః పశ్యతి సర్వత్ర శరీరం వా ప్రకాశయుత్।
నిజం శరీర మథవా దేవతా మయమేవ హి॥

తా- వెలుగు కనబడును - శరీరమంతయూ తేజస్సుతో నిండును. దేవతామయముగా సర్వమూ గోచరించును.

## నారద పంచరాత్రములో

శ్లో॥ నానాశ్చర్యాది హృదయే మంత్రసిద్ధిమయానివై
అన్యానంద ప్రదాన్యాశు ప్రత్యక్షేణ బహిస్తథా॥

జడధీస్తు క్షణం విప్ర క్షణమస్తి ప్రహర్షితః
క్షణం దుందుభి నిర్ఘోషం శృణోత్యస్యాంతరిక్షతః॥
క్షణం చమధురం వాద్యం నానాగతి సమన్వితం
ఆజఘ్రూతి క్షణం గంధాన్ కర్పూర మృగనాభిజాన్
ఉత్పతంతం క్షణం వాపి పశ్యత్యాత్మాన మాత్మని।
చంద్రార్క కిరణాకీర్ణం క్షణమాలోక యేన్నభః
గజగోవృష నాదాంశ్చ శృణుయాచ్చ క్షణం ద్విజ।
నిర్భరాంబుద సంక్షోభం క్షణమాకం పయంత్యపి
తారకాణి విచిత్రాణి యోగినో నభసి స్థితాన్
పశ్యంతి దాహయంతచ క్షణం మంత్ర వ్రతీసదా॥
క్షణం కిలకిలారావం హంసబర్హి రవంతథా
క్షణం మేఘోదయం పశ్యేత్ క్షణం రాత్రిం దినేసతి
రాత్రౌ దివసవల్లోకం సంపూర్వ క్షణ మీక్షతే
బలేన పరిపూర్ణశ్చ తేజసా భాస్కరోపమః
పూర్ణేందు సదృశః కాంత్యా గమనే విహగోపమః
శమేనయుక్తః ప్రౌఢేన గాంభీర్యేణ ముఖేన చ
స్వల్పా సవేనాసంవృత్తో బహునాపి నబధ్యతే
విణ్మూత్రయోర నల్పత్వం భవేత్తంద్ర జయస్తథా
జపధ్యానగతో మంత్రీ నఖేద మధి గచ్ఛతి



వినా భోజన పానాభ్యాం పక్షమాసాదికం మునే
ఇత్యేవ మాదిభిః చిహ్నైః మహావిస్మయ కారిభిః
ఏవ మాదీని చిహ్నాని యదా పశ్యతి మంత్రవిత్
సిద్ధిం మంత్రస్య జానీయాత్ దేవతాయాః ప్రసన్నతాం

## మరొక తంత్రము నందు

శ్లో॥ మంత్రారాధన శక్తస్య ప్రథమంవత్సరత్రయం
జాయంతే బహవో విఘ్నాః నియంతంత స్వనారద।
నోద్వేగః సాధకే యావత్ కర్మణా మనసాయది
తృతీయ వత్సరాదూర్ధ్వం స్వయంసిధ్యతి మంత్రరాట్

## కౌళంలో ఒక్కడే గురువు

శ్లో॥ శైవే గురుత్రయం ప్రోక్తం వైష్ణవే గురుపంచకం
వేద శాస్త్రేషు శతశో గురురేకః కులాన్వయే।

తా- శైవమందు ముగ్గురు గురువులు చెప్పబడ్డారు. వైష్ణవ మందు అయిదుగురు - వేదశాస్త్రములందు అనేక మంది గురువులు చెప్పబడ్డారు. కాని "కౌళాచార" మందు ఒక్కడే గురువు.

శ్లో॥ ప్రేరకః సూచకశ్చైవ వాచకో దర్శకస్తథా।
శిక్షక బోధకశ్చైవ షడేతే గురవః స్మృతాః॥

ఒక విషయము నందు - ప్రేరేపించువాడు - సూచించు వాడు - మాటలతో వివరించినవాడు -పదార్ధములను, ఇతరము

లను చూపించినవాడు - శిక్షణ ఇచ్చినవాడు - విషయమును బోధించినవాడు ఈ ఆరుగురూ కూడా గురువులనే చెప్పబడ్డారు.

## కౌళిక లక్షణములు

శ్లో॥ నివృత్త దుఃఖసంతుష్టాః నిర్ద్వంద్వాగత మత్సరాః।
కులజ్ఞాన రతాఃశాంతాః త్వద్భక్తా స్తేచ కౌళికాః।
అమదక్రోధ దంభాశా హంకారాః సత్తవాదినః
కౌలికేంద్రా హ్యచపలాయే నేంద్రియ వశానుగాః॥

తా- దుఃఖము లేనివారు-సంతృప్తి గలవారు-పక్షపాత రహితులు-మత్సరము లేనివారు-కులశాస్త్రజ్ఞానము కలవారు-శాంతస్వభావులు-అమ్మవారిభక్తులు-గర్వము-క్రోధము-డాంబికము-ఆశ-అహంకారము లేనివారు-సత్యసంధులు-ఇంద్రియ నిగ్రహము కలవారు కౌళికులు.

## కర్మత్యాగం ఎప్పుడు చేయాలి?

శ్లో॥ ఫలం ప్రాప్యయధావృక్షః పుష్పం త్యజతి నిస్పృహః
తత్త్వం ప్రాప్యత ధాయోగీ త్యజేత కర్మపరిగ్రహమ్॥

తా- వృక్షము ఫలించగానే, పుష్పమును రాల్చుచున్నది. అదే విధముగా తత్త్వజ్ఞానము తెలుసుకొన్నయోగి కర్మలను విడిచిపెట్టును.



## కులాచారం ఎవరు ఆచరించాలి?

శ్లో॥ సర్వాచార పరిభ్రష్టః కులాచారం సమాశ్రయేతే।
కులాచార పరిభ్రష్టా రౌరవం నరకం వ్రజేత్॥

తా- ఏఆచారము పాటించని భ్రష్టుడు, కౌళంచారం ఆశ్రయించాలి. కౌళాచారం కూడా ఆచరించలేని భ్రష్టుడు రౌరవ నరకం వెడతాడు.

## గొప్పదైవము ఎవరు?

శ్లో॥ నహిధ్యానాత్పరో మంత్రో నదేవస్త్వాత్మనః పరః।
నాను సంధాత్పరాపూజా నహిత్ప్తేః పరంఫలమ్॥

తా- ధ్యానముకంటే గొప్ప మంత్రము లేదు. తన ఆత్మకంటే గొప్పదైవము లేదు. ఆత్మాను సంధానము కంటే మించిన పూజలేదు. సంతృప్తిని మించిన లాభము లేదు.

## గొప్ప జపము ఏది

శ్లో॥ అక్రియైవ పరాపూజా మౌనమేవ పరోజపః।
అచింతేవ రం ధ్యానమనిచ్ఛైవ పరంఫలమ్॥

తా- ఏమియు చేయకుండటయే పరాపూజ అనబడును. మౌనమే గొప్పజపము. విచారము లేకుండయే గొప్పధ్యానము. కోరికలు లేకుండయే గొప్పయోగము.

## దేవుడెక్కడ ఉన్నాడు?

శ్లో॥ అగ్నౌ తిష్ఠతి విప్రాణాం హృదిదేవో మనీషిణాం।
ప్రతిమా స్వప్రబుద్ధానాం సర్వత్ర విదితాత్మనామ్॥

తా- బ్రాహ్మణులకు దేవుడు అగ్నియందున్నాడు. మనీషులకు హృదయమందున్నాడు. ఎరుక లేనివారికి విగ్రహము లందున్నాడు. తెలిసినవారికి అంతటా ఉన్నాడు.

## ధ్యాన భేదములు

శ్లో॥ ధ్యానంతు ద్వివిధం ప్రోక్తం స్థూలసూక్ష్మ ప్రభేదతః।
సాకారం స్థూలమిత్యాహుః నిరాకారంతు సూక్ష్మకమ్॥

తా- ధ్యానము రెండు విధములు. 1.స్థూలము- 2.సూక్షము. సాకారమును ధ్యానించుట స్థూలమని, నిరాకారమును ధ్యానించుట సూక్షమని చెప్పబడును.

★★★



# కామాఖ్యా తంత్రం

# తంత్రపీఠం

ప్రపంచంలో సకల ప్రాణులు ఆనందాన్వేషణా తత్పరులే. వ్యక్తి తన స్వేచ్ఛా స్వాతంత్ర్యములవల్ల తన అపారమైన అంతులేని 'చిత్' స్వరూపమును మరచిపోయి, మరల దాన్ని పొందడానికి విశ్వ ప్రయత్నం చేసి తన విశ్వరూపాన్ని తానే తెలుసుకుంటాడు.

పరంపరగా వచ్చే ఋషి సంప్రదాయంలో అనేక సాధనలు ఇందు కొరకు చెప్పబడ్డాయి. ఈ విషయం గూర్చి -

'యాం సూక్ష్మాం నిత్యమతీంద్రియాం వాచం ఋషయః సాక్షాత్ కృత ధర్మాణః మంత్రదృశః పశ్యంతి తాం అసాక్షాత్ కృత ధర్మభ్యః పరేభ్యః ప్రతివేదయిష్యమాణాః బిల్మం సమానంతి, స్వప్నే వృత్తమివ దృష్ట-శృత-అనుభూత మాచిఖ్యాసంతే ॥

ఇందు "సూక్ష్మ వాగ్దర్శనం కొరకు ఉపదేశం చెప్పబడింది. దానినే బిల్మం అంటారు. శాక్తేయపరంగా ఇది పరమశివుని యొక్క పరాశక్తి.

తాంత్రిక వాంగ్మయంలో 6 సంప్రదాయాలున్నాయి. వీటినే ఆమ్నాయము లంటారు. 1.పూర్వామ్నాయం 2.పశ్చిమామ్నాయం 3.ఉత్తరామ్నాయం 4.దక్షిణామ్నాయం 5.ఊర్ధ్వామ్నాయం 6.అధరామ్నాయం కొందరు అధరామ్నాయమును అంగీకరించక అనుత్తరామ్నాయమును అంగీకరిస్తారు.



పరశురామ కల్ప సూత్రముల రీత్యా-శివుని పంచ ముఖముల నుండి పంచామ్నాయములుద్భవించాయి. ఈ ఆమ్నాయముల ఉద్దేశ్యము మనుష్యునిలోనున్న గూఢమైన విద్యుత్ పుంజమును ఉద్దీప్తము చేసి ఉపాసనద్వారా పరమాత్మను సాక్షాత్కారం చేసు కోవడమే ముఖ్య లక్ష్యం.

'తంత్రాలోక' గ్రంథమందు కౌళసంప్రదాయ విశిష్టత ఇట్లు చెప్పబడినది.

శ్లో॥ నభఃస్థితా యథాతారా నభ్రాజంతే రవౌస్థితే
ఏవం సిద్ధాంతతంత్రాణి న విభాంతి కులాగమే ।
తస్మాత్ కులాదృతే నాన్యత్ సంసారోద్ధరణం ప్రతి॥

**భావార్థం:-** ఆకాశమునందు సూర్యకాంతిలో నక్షత్రాల వెలుగు తిరోహితమైనట్లు, అలాగే కౌళ సంప్రదాయ సిద్ధాంతం ముందు మిగిలిన సిద్ధాంత తంత్రములు మహత్వహీనములై వెలవెలబోవు చున్నవి. సంసారోద్ధరణలో కౌళమార్గమును మించినది లేదు. ఇందు భోగ - యోగములు రెండూ పడుగు -పేకవలె మిళితములై యున్నవి.

సాధకుల రజో - తమో - సత్త్వ గుణముల నాధారం చేసుకొని అధికార భేదముచే సాధనామార్గములు వారి వారి మనోధర్మము ననుసరించి పశుభావ - వీరభావ - దివ్యభావములు చెప్పబడినవి.

1. **పశుభావం :** 1. వేదాచారం 2. వైష్ణవాచారం 3. శైవాచారం

2. **వీరభావం :** 1. దక్షిణాచారం 2. సిద్ధాంతాచారం 3. వామాచారం

3. **దివ్యభావం :** 1. అఘోరాచారం 2. యోగాచారం 3. కౌళాచారం

ఈ 'కామాఖ్యాతంత్రము' కౌళసాధన గ్రంథము. దీనిని ఆచరించుటకు గురువు యొక్క దిశానిర్దేశము తప్పనిసరి. గురు సహాయము లేనిదే కౌళమార్గము ఆచరించుట అసాధ్యము. కొన్ని విషయములు గురుముఖముగానే గ్రహించవలయును. గ్రంథము లందు చెప్పబడవు. అందరూ 'గురుకృప' పొంది తరించాలని నా ఆకాంక్ష.

6.6.2006

కాకినాడ-2 మేడవరపు సంపత్‌కుమార్



ఓం నమః కాళికాయై

శ్రీ కామాఖ్యా జయతి

# కామాఖ్యా తంత్రం

## ప్రథమ పటలః

**శ్రీ దేవ్యువాచ:-**

శ్లో॥ భగవన్ సర్వధర్మజ్ఞ సర్వవిద్యాధిపప్రభో।
సర్వదానంద హృదయ సర్వాగమ ప్రకాశక॥
శృతాని సర్వతంత్రాణి యామళాని చ భూరిశః
విద్యాస్తాః సకలా దేవ సఫలాఃత్వత్ప్రసాదతః।
సారాత్ సారతరంతంత్రం కిం జానాసి వదప్రభో
అతీవేదం రహఃస్థానం తేన మే శుశ్రషాసదా।

**భావార్థం :-** భగవన్! సర్వజ్ఞ! నీ కృపవలన సకలతంత్రములు, యమాళములు విన్నాను. అన్నింటికీ సారభూతమైన తంత్రమును, రహస్యమును వివరించుము.

**శ్రీశివ ఉవాచ-**

శ్లో॥ శృణుదేవి ప్రవక్ష్యామి మదీయేప్రాణ వల్లభే
యోనిరూపా మహావిద్యా కామాఖ్యా వరదాయినీ।
వరదానందదా నిత్యా మహావిభవ వర్ధినీ
సర్వేషాం జననీ సాపి సర్వేషాం తారిణీ మతా।
రమణీచైవ సర్వేషాం స్థూలాసూక్ష్మా శుభాసదా
తస్యాస్తంత్రం ప్రవక్ష్యామి సావధానా వధారయ।
నిఖిలాసు చవిద్యాసు యాసుసిధ్యంతి సాధకాః
యత్ర కుత్రాపి కేనాపి కామాఖ్యా ఫలదాయినీ।
కామాఖ్యా సిద్ధిదా తేషాం సర్వవిద్యా స్వరూపిణీ
కామాఖా విముఖా లోకా నిందితా భువనత్రయే।

**భావార్థం:-** హే దేవి! సావధానముగా వినుము. యోనిరూపమగు మహావిద్య కామాఖ్యా తంత్రము కలదు. సకలసంపదలనిచ్చి, తరింపచేయును. సాధకులకు సిద్ధించు తంత్రములలో ఇది గొప్పది. ఈమె సర్వవిద్యాస్వరూపిణి అగుచున్నది.

శ్లో॥ వినాకామాత్మికం కాపి నదాత్రీ సిద్ధిసంపదాం
కామాఖ్యైన సదాధర్మః కామాఖ్యా చార్థ ఏవచ॥
కామాఖ్యా కామసంపత్తిః కామాఖ్యా మోక్షే ఏవచ॥
నిర్వాణం సైన దేవేశి సైవసాయుజ్య మిరితా।



సాలోక్యం సహరూపంచ కామాఖ్యా పరమాగతిః
సేవితాదేవి బ్రహ్మాద్యైః చంద్రేణ విష్ణువ తదా॥

**భావార్థం:-** సిద్ధి-సంపద నిచ్చుటలో కామాఖ్యను మించువారులేరు. ధర్మార్థ కామమోక్షముల నిచ్చును. బ్రహ్మ-చంద్ర-విష్ణు మొ॥ దేవతలందరిచే ఈమె సేవించబడినది.

శ్లో॥ శివతా బ్రహ్మతాదేవి విష్ణుతా చంద్రతా ఉపిచ
దేవత్వం సర్వదేవానాం నిశ్చితం కామరూపిణీ।
సర్వాసామపి విద్యానాం లౌకికం వాక్యమేవచ
కామాఖ్యాయాః మహాదేవ్యాః స్వరూపంసర్వమేవహి।
పశ్యపశ్య ప్రియే సర్వం చింతయిత్వా హ్యాదిస్వయం

**భావార్థం :-** సర్వదేవతలకు 'కామాఖ్య' దేవత్వప్రాప్తి కలిగించినది. సకలవిద్యలు, లోకజ్ఞానము ఈమె స్వరూపమే హృదయము నందు ఈమెను ధ్యానించి తెలుసుకొనుము.

శ్లో॥ కామాఖ్యాంన వినాకించిత్ విద్యతే భువనత్రయే
లక్ష కోటిమహావిద్యాః తంత్రాదౌ పరికీర్తి తాః।
సారాత్సార తరందేవి సర్వేషాం షోడశీమతా।
తస్యాపి కారణం దేవి కాళికా జగదంబికా
చంద్రకాంతి ర్యథాదేవి జాయతే లీయతే పునః।
చరాచరాణి సర్వాణి నిత్యానిత్యాని యానిచ
సత్య సత్యం పునః సత్యం వినాతాం నైవజాయతే॥

**భావార్థం :-** కామఖ్యను విడిచి భువనత్రయమునందేదియూ లేదు. తంత్రములందు లక్షకోటి మహావిద్యలు చెప్పబడ్డాయి.వాటిన్నిటి సారము "షోడశి" అందుకు కారణము కాళికయే. సకల చరాచరము ఆమెలేనిదే లేనేలేదు. చంద్రకాంతి తగ్గుట-హెచ్చుట వంటిదే. ఇది ముమ్మాటికీ సత్యము.

ఇతి కామాఖ్యాతంత్రే శివపార్వతీ సంవాదే
ఉపక్రమనామా ప్రథమ పటలః

★★★

## ద్వితీయః పటలః

## మంత్రోద్ధార వర్ణనం

శ్లో॥ మంత్రోద్ధారం ప్రవక్ష్యామి శృణుదేవి పరాత్పరం
యత్‌జ్ఞాత్వా జాయతేసిద్ధిః దేవానామపి దుర్లభాం।
మంత్రస్యాస్య ప్రభావేన మోహయే దఖిలం జగత్
బ్రహ్మాదీన్ మోహయేదేవి బాలకం జననీ యధా।

**భావార్థం :-** కామాఖ్యా మూలమంత్ర ఉద్ధరణము చెప్పుచున్నాను వినుము. ఈమంత్ర ప్రభావముచేత జగత్తంతా వశమగును. బ్రహ్మాదులు కూడా, తల్లిపిల్లవాని భ్రమింపచేసినట్లు మోహితులగుదురు.

శ్లో॥ దేవదానవ గంధర్వ కిన్నరాదీన్ సురేశ్వరి
మోహయేత్ క్షణమాత్రేణ ప్రజాశ్చ నృపతిర్యధా।



మంత్రస్య పురతోదేవి రాజానః సచివాదయః
అన్యేచ మానావాః సర్వే మేషాది జంతవోయధా।
మోహయేన్నగరం రాజ్ఞః సహస్త్యశ్వరధాదికం
ఊర్వశ్యాద్యాస్తు స్వర్వేశ్యాః రాజపత్న్యాదికా క్షణాత్॥

**భావార్థం:-** ఈమంత్ర ప్రభావమువలన దేవ-దానవ-గంధర్వ-కిన్నర-అప్సరసలు క్షణమాత్రననే వశులగుదురు. అధికారులు-మంత్రులు క్షణమాత్రముననే వశులగుదురు. అధికారులు-మంత్రులు సకల ప్రాణులు మోహితులగురు.జంతువులు కూడా మోహింపబడును.

శ్లో॥ స్తంభనం మోహనందేవి క్షోభణం జృంభణంతధా
ద్రావణం త్రాసనంచైవ విద్వేషోచ్చాటనం తధా।
ఆకర్షణం చ నారీణాం విశేషేణ మహేశ్వరి
వశీకరణమన్యాని సాధయేత్ సాధకోత్తమః।
అగ్నిస్తంభతి వాయుశ్చ సూర్యో వారి సమూహకః
కటాక్షేణైవ సర్వాణి సాధకస్య న చాన్యధా।
జగజ్జయతి మంత్రజ్ఞః కామదేవోయధాజయీ
తసాసాధ్యం త్రిభువనే న కించిత్ ప్రాణవల్లభే॥

**భావార్థం:-** ఈ మంత్రోపాసనవలన ఆరు తాంత్రికకర్మలు సిద్ధించును. అగ్ని-వాయువులను స్తంభింపచేయవచ్చు. మూడు

లోకములందు ఈ మంత్రసాధకునకు అసాధ్యమనునదిలేదు. మన్మధుడు జగత్తును జయించినట్లు సాధకుడు జయముపొందును

## మంత్రస్వరూప వర్ణనం

శ్లో॥ జృంభణాంతం త్యక్తపాశం యాత్రావారణ రోహకం
వామకర్ణయుంతందేవి నాదబిందుయుతం పునః।
ఏవత్తు త్రిగుణీ కృత్య కల్పవృక్షమను జపేత్
ఏకంవాపి ద్వయంవాపి త్రయంవా జపేత్ సుధీః।
కామాఖ్యా సాధనం కార్యం సర్వవిద్యాను సాధకైః
అన్యధా సిద్ధిహానిః స్యాత్ విఘ్నస్తేషాం పదేపదే॥

**భావార్థం:-** మంత్రస్వరూప వర్ణన చేయుచున్నాడు. జృంభణాంతం= త; త్యక్తపాశ = 'అ'- రహితం; యాత్రావరణ = ర; రోహక= యుక్తమైన ; వామకర్ణ= ఈ; నాదబిందు= ం అనగా -"త్రీం" లను ఈ కామాఖ్యా బీజమంత్రము కల్పవృక్షము వంటిది. దీనిని మూడు సార్లు - "త్రీం-త్రీం-త్రీం" అనుచు జపించవలయును. మూడు లక్షలు జపించవలయును. సకల విద్యలు సిద్ధించును.

శ్లో॥ కింశాక్తాః వైష్ణవాః కింవా కింసౌరా గాణపత్యకాః
మహామాయా వ్రతాస్సర్వే తైలయంత్రే వృషాఇవ।
అధాస్యాః సాధనందేవి శాక్తానామేవ సుందరి
నాత్రచక్ర విశుద్ధిస్తు కాలాది శోధనం నచ।



కృతేచ నరకంయాతి సర్వంతస్య వినశ్యతి
క్లేశశూన్యం పరందేవి సాధనం ధృతబోధకమ్॥

**భావార్థం:-** శాక్తేయులు- వైష్ణవులు- సౌరులు- గాణాపత్యులు వీరంతా ఈమెశక్తివ్రతులే అగుచున్నారు. వీరంతా గానుగయంత్రము త్రిప్పుటలో ఎద్దులవంటివారు. ఈమంత్రసాధన "శాక్తేయులే" చేయవలయును. అరిచక్రశోధన- కాలశోధన చేయనవసరం లేదు. ఇది సులభమైనది. వెంటనే ఫలించునది.

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే
మంత్రోద్ధారం నామ ద్వితీయః పటలః

***

## తృతీయః పటలః

**శ్రీ దేవ్యువాచ-**

శ్లో॥ కాళీతారా మంత్ర దానే చక్రచింతాం కరోతియః
కాగతిస్తస్యదేవేశ నిస్తారోవిద్యతే నవా।

**భావార్థం:-** కాళిక-తార మంత్రోపదేశములందు చక్రచింతన చేయువాని గతిఏమిటి? దానికి పరిహారమున్నదా?

**శ్రీ శివఉవాచ-**

శ్లో॥ వయమగ్నిశ్చ కాలోఽపి యాయా మాతా మహేశ్వరి
కింబ్రూమో దేవదేవేశి కాళికా తారిణీ మనుం।

అజ్ఞానాత్ యదివా మోహాత్ కాళీతారామ నౌప్రియే
కృతే చక్రాదిగణనే శునీవిష్ఠా కృమిర్భవేత్।
కల్పాంతేచ మహాదేవి నిస్తారో విద్యతేన చ॥

**భావార్థం :-** కాళిక- తారా మంత్రములను తెలియకగాని, పాండిత్య గర్వమువలనగాని, సిద్ధార్ది చక్రశోధన చేయువాడు శునక విసర్జన మందు కృమిగా పుట్టును. అతనికి ముక్తిలేదు.

శ్లో॥ తస్యాఃపూజాం ప్రవక్ష్యామి త్రైలోక్య సాధనప్రదం
హఠాద్ధఠాచ్చ దేవేశి యాయా సిద్ధిశ్చ జాయతే।
ప్రాప్యతే తత్క్షణేనైవ నాత్ర కార్యా విచారణా॥

**భావార్థం :-** ఎంతో కష్టముచే సాధింపబడు సిద్ధులు, ఈ కామాఖ్యా మంత్రోపాసనవలన శీఘ్రముగా సిద్ధించును.

## యంత్రనిర్మాణం

శ్లో॥ సింధూర మండలంకృత్వా త్రికోణంచ సమాలిఖేత్
నిజబీజాని తన్మధ్యే యోజయేత్ సాధకోత్తమః।
చతురస్రం లిఖేద్దేవి తతో వజ్రాష్టకం ప్రియే
అష్టదిక్షు యజేత్తాం చన్యాస జాలం విధాయచ।
అక్షోభ్యశ్చ ఋషిః ప్రోక్తః ఛందోనుష్టు బుదాహృతం
కామాఖ్యాదేవతా సర్వసిద్ధయే వినియోజితా॥



కరాంగన్యాస కాదౌని నిజబీజేన కారయేత్
షడ్ దీర్ఘభాజాం ధ్యాయేత్తు కామాఖ్యాభీష్టదాయినీం।

**భావార్థం :-** సింధూరముతో వృత్తము లిఖించి, మధ్యలో త్రికోణము లిఖించాలి. దానిమధ్యలో 'త్రీం' లిఖించాలి. వృత్తం బయట చతుర్భుజం లిఖించాలి. దీనికి బయట 8 కోణములు వ్రాయాలి.

❖ అస్యశ్రీ కామాఖ్యా మహామంత్రస్య అక్షోభ్యఋషిః- అనుష్టుప్ ఛందః- కామాఖ్యా దేవాతా- సర్వసిద్ధయే వినియోగః॥

త్రాం-త్రీం- త్రూం- త్రౌం- త్రః అను ఆరుబీజములతో అంగన్యాస- కరన్యాసములు చేయవలయును.

### ధ్యానం

శ్లో॥ రక్తవస్త్రాం వరోద్యుక్తాం సింధూర తిలకాన్వితాం
నిష్కలంకం సుధాధామ వదనకమలో జ్జ్వలాం।
స్వర్ణాది మణి మాణిక్య భూషణై ర్భూషితాం పరాం
నానారత్నాది నిర్మాణ సింహాసనో పరిస్థితాం।
హాస్యవక్త్రాం పద్మరాగ మణికాంతి మనుత్తమాం
పీనోత్తుంగ కుంచాం కృష్ణ్యాం శృతిమూల గతేక్షణాం।
కటాక్షైశ్చ మహాసంపత్ దాయినీం పరమేశ్వరీం
సర్వాంగ సుందరీం నిత్యాం విద్యాభిః పరివేష్టితాం।
డాకినీ యోగినీ విద్యా ధరీభిః పరిశోభితాం

కామినీభిర్యుతాం నానా గంధాద్యైః పరిగంధితాం।
తాంబూలాది కరాభిశ్చ నాయికాభిర్వి రాజితాం
సమస్త సిద్ధ వర్గాణాం ప్రణతానాం ప్రతీక్షణాం।
త్రినేత్రాం సమ్మోహకరాం పుష్పచాపేషు చిభ్రతీం
భగలింగ సమాఖ్యానం కిన్నరీభ్యోఽ పి శృణ్వతీం।
వాణీ లక్ష్మీ సుధావాక్య ప్రతివాక్య మహోత్సుకాం
అశేష గుణ సంపన్నాం కరుణా సాగరాం శివామ్॥

## పూజావిధి

శ్లో॥ ఆవాహయేత్తతో దేవీమేవం ధ్యాత్వాచ సాధకః
పూజయేచ్చ యధాశక్తి విధానేన హరిప్రియే।
కుంకుమాద్యైః రక్తపుష్పైః సుగంధి కుసుమైస్తథా
జపాయావక సింధూరైః కరవీరైర్వి శేషతః॥

**భావార్థం:**- సాధకుడు కామాఖ్యను ధ్యానించిన అనంతరం, ఆమెను ఆవాహన చేసి కుంకుమ-జపాకుసుమం, ఎర్రనిపూలు- సుగంధ పుష్పాలు, సింధూరంతో పూజించాలి. ముఖ్యముగా "గన్నేరుపూలు" విశిష్టమైనది.

శ్లో॥ కరవీరేషు దేవేశి కామాఖ్యా తిష్ఠతి స్వయం
జపాయాంచ తధా విద్ధి మాలత్యాది సమిపకే।



కరవీరస్తు మాహాత్యం కథితుంనైవ శక్యతే
ప్రదానాత్తు జపాయాశ్చ గాణపత్యమవాప్ను యాత్॥

**భావార్థం:**- 'గన్నేరు' పువ్వునందు కామాఖ్య స్వయముగా నుండును. జపాకుసుమం - విరజాజి పూవులు ఈమెకు ఇష్టం. గన్నేరుపూవు మహిమ వర్ణింపశక్యము కాదు. జపాకుసుమముచే పూజించుట వలన అధికారము - ఉద్యోగము పొందును.

## పంచమకార మహిమ

శ్లో॥ పూజయే దంబికాం దేవీం పంచతత్త్వేన సర్వదా
పంచతత్త్వం వినాదేవి పూజామ భిచారాయ కల్పతే।
పంచతత్త్వేన దేవ్యాస్తు ప్రసాదో జాయతే క్షణాతే
పంచమేన మహాదేవి శివోభవతి సాధకః।
పంచతత్త్వ సమందేవి నాస్తినాస్తి కలౌయేగే
పంచతత్త్వం పరంబ్రహ్మ పంచతత్త్వం పరాగతిః।
పంచతత్త్వం మహాదేవీ పంచతత్త్వం సదాశివః
పంచతత్త్వం స్వయంబ్రహ్మ పంచతత్త్వంజనార్ధనః।

**భావార్థం:**- కామాఖ్య పూజ పంచమకారములతో చేయవలయును. లేనిచో ఫలించదు. పంచమము చేత (మైధునముచేత) సాధకుడు శివుడగును. కలియుగమందు పంచతత్త్వములతో సమానమైనది లేదు. సకలదేవతలు ఇందు నివసించుచున్నారు.

శ్లో॥ పంచతత్త్వం భుక్తిముక్తీ మహాయోగః ప్రకీర్తితః
పంచతత్త్వేన దేవేశి మహాపాతక కోటయః।
నశ్యంతి తత్క్షణేనైవ తూలరాశిమివానలః
యత్రైవ పంచతత్త్వాని తత్రదేవీ వసేత్ ధృవం।
పంచతత్త్వ విహీనేతు విముఖీ జగదంబికా
పంచతత్త్వం వినానాన్యత్ శాక్తానాం సుఖమోక్షయోః
శైవానాం వైష్ణవానాంచ శాక్తానాం చవిశేషతః॥

**భావార్థం:-** పంచతత్త్వ సాధన భుక్తి-ముక్తుల నిచ్చును. పంచమకార పూజచేయనిచో శాక్తేయులకు సిద్ధిలభించదు. ఈ పూజయందు పాతకములు నశించును. పంచతత్త్వములు లేనిచో జగన్మాత విముఖురాలగును.

శ్లో॥ మద్యేన మోదతే స్వర్గో మాంసేన మానవాధిపః
మత్స్యేన భైరవీపుత్రో ముద్రయా ధాతృతాంవ్రజేతే।
పరేణ మహాదేవి సాయుజ్యం లభతే నరః॥

**భావార్థం:-** 1.మద్యముచే ఆనందము, 2.మాంసముచే అధి కారము, 3.మత్స్యముచే భైరవానుగ్రహం, 4.ముద్రచే సృజనాత్మకత, 5.మైధునముచే సాయుజ్యము కలుగును.

## ఆవరణపూజ

శ్లో॥ భుక్తియుక్తో యజేద్దేవీం తదా సర్వం ప్రజాయతే
స్వయంభూకుసుమైః శుక్లైః కుండగోలోద్భవైఃశుభైః।



కుంకుమాద్యై రాసవేన చార్ఘ్యం దేవ్యై నివేదయేత్
నానోపహారైః నైవేద్యైః పాయసైరపి।
వస్త్రభూషాది భిర్దేవీం ప్రపూజ్యావరణం యజేత్
ఇంద్రాదీన్ పూజయేత్తత్ర తేషాం యంత్రాణిశాంకరి।
పార్శ్వయోః కమలాంవాణీం పూజయేత్సాధ కోత్తమః

**భావార్థం:-** కామాఖ్యను భక్తితో పూజించాలి. కుంకుమ- ఆసవంతో అర్ఘ్యం ఇవ్వాలి. పాయసం మొదలైన అనేక భక్ష్యములు నైవేద్యం సమర్పించాలి. స్వయం భూకుసుమములు ( ) కుండగోళ పుష్పములు( )తో అర్చించాలి. వస్త్ర, అలంకారములు సమర్పించాలి. ఇంద్రాది దిక్పాలకులకును, ఇరుపక్కలా లక్ష్మీ-సరస్వతులను సాధకుడు పూజించాలి.

శ్లో॥ క్షేమదారోగ్య దాచైవ శుభదా ధనదాతథా।
వరదామోహదా దేవి బుద్ధిదా సిద్ధిదాపిచ
బుద్ధిదా శుద్ధిదా చైవ భుక్తిదా ముక్తిదాతథా।
మోక్షదా సుఖదాచైవ జ్ఞానదా కాంతిదాతథా॥

**భావార్థం:-** కామాఖ్య, ఆరోగ్య-క్షేమ-ధన-బుద్ధి-అభివృద్ధి- సిద్ధి- శుద్ధి - భుక్తి - ముక్తి - జ్ఞాన - కాంతులనిచ్చును.

శ్లో॥ ఏతాఃపూజ్యాః మహాదేవ్యాఃసర్వదాయంత్రమధ్యతః।
డాకిన్యాద్యాః తథాపూజ్యాః సిద్ధయో యత్నతః శివే

షడంగాని తతోదేవ్యాః యజేత్పుష్పాంజలిం క్షిపేత్।
యధాశక్తి జపేన్మంత్రం శుద్ధభావేన సాధకః
జపంసమర్ప్య వాద్యాద్యైః తోషయేత్పర దేవతామ్।

**భావార్థం:-** యంత్రమందు కామాఖ్యా-లక్ష్మీ-సరస్వతులను పూజించాలి. షడంగములు పూజించి పుష్పాంజలి సమర్పించాలి. యధాశక్తి మంత్రమును జపించి, కామాఖ్యకు సమర్పించి గీతవాద్యములతో పరదేవతను సంతోషపరచాలి.

శ్లో॥ పఠేత్స్తోత్రం కవచం ప్రణమేత్ విధివన్ముదా
తతశ్చ హృదయే దేవీం సంయోజ్య శైషికాంప్రతి।
నిర్మాల్యం,నిక్షిపేద్దైశే త్రికోణం పరికల్పయేత్
నిర్మాల్యం సాధకై సార్ధ్యం గృహీయాద్భక్తిభావతః।
విహరేత్ పంచతత్త్వేన యధావిధి స్వశక్తితః

**భావార్థం:-** అనంతరం స్తోత్రం-కవచం పఠించాలి. కామాఖ్యను హృదయమందు సంయోజించి నిర్మాల్యమును భక్తితో గ్రహించాలి. తరువాత ఈశాన్యదిశ యందు త్రికోణము రచించి తన శక్తిమేరకు పంచతత్త్వములు సేవించాలి.

## శక్తి-మహిమ

శ్లో॥ శక్తిమూలం సాధనంచ శక్తిమూలం జపాదికం।
శక్తిమూలా గతిశ్చైవ శక్తిమూలం చజీవనం



ఐహికం శక్తిమూలంచ పారత్రం శక్తిమూలకం।
శక్తిమూలం తపఃసర్వం చతుర్వర్గస్తథా ప్రియే
శక్తిమూలాని సర్వాణి స్థావరాణి చరాణిచ।
అజ్ఞాత్వా పాపినోదేవి రౌరవంయాంతి నిశ్చయం
తస్మాత్ సర్వప్రయత్నేన సాధకైశ్చ శివాజ్ఞయా।
శక్త్యు చ్ఛిష్టం భక్షితవ్యం చాన్యధా యాంతి రౌరవమ్

**భావార్థం:-** శక్తికారణము చేతనే సాధన జరుగును. జపం-తాపం-గతి-జీవనం-ఇహలోక-పరలోకములు అంతా శక్తి మయమే. ఈ విషయము తెలియనివాడు నరకము పొందును. శివాజ్ఞ వలన శక్తిసాధనచేసి శక్తికి నివేదన చేసియే సాధకుడు గ్రహించాలి.

శ్లో॥ శక్త్యై యద్దీయతే దేవి తత్తుదేవార్పితం భవేత్।
సఫలం తస్యతత్ కర్మ సత్యంసత్యం కులేశ్వరి
శక్తింవినా"కౌళచక్రం" కరోతి కారయేదపి।
సయాతి నరకం ఘోరం నిస్తారో నైవవిద్యతే
ఏవంచ పూజయేద్దేవీం యంయం చోద్దిశ్య సాధకః।
తంతంకామం కరేకృత్వా ప్రియేజయతి నిశ్చితం

**భావార్థం:-** శక్తికి సమర్పించినది దైవార్పితమగును. ప్రతీపని సిద్ధించును. శక్తిలేనిదే "కౌళచక్ర" సాధన లేనేలేదు. తనిచ్ఛాను సారముగా కర్తవ్యమును సాధకుడు చేయాలి.

## పురశ్చరణ

శ్లో॥ పురశ్చరణ కాలేతు లక్షమేకం జపేత్సుధీః।
తద్దశాంశం హునేదాజ్యైః శర్కరామధుపాయసైః
తర్పయేత్తద్ద శాంశైశ్చ జలైశ్చందన మిశ్రితైః।
గంధాద్యైః సాధకాధీశ స్తత్ జలైరభిషే చయేత్
అభిషేక దశాశౌన భోజయేచ్చ ద్విజోత్తమాన్।
మిష్టాన్నైః సాధకాన్ దేవి దేవీభక్తాంశ్చ పంచమైః
ఏవం పురస్క్రియాం కృత్వా సిదద్ధో భవతి సాధకః।
ప్రయోగేషు తతోదువి యోగ్యోభవతి నిశ్చితం
ఏతత్ పూజాదికం సర్వం కామాఖ్యా ప్రీతికారకమ్॥

**భావార్థం:**- కామాఖ్యామూలమంత్రం లక్షజపించి, పదివేలు నెయ్యి-శర్కర-తేనె-పాయసములతో హోమం చేయాలి. ఒకనెయ్యి గంధజలతర్పణం-గంధజలాభిషేకం 1 వందసార్లు, పదిమంది బ్రాహ్మణులకు భోజనం నిర్వర్తించాలి. దేవభక్తులకు పంచమ కారములు సమర్పించి తృప్తి పరచాలి. అపుడు కామాఖ్యామంత్రము సిద్ధించి ప్రయోగయోగ్యమగును.

## యోనిపూజ

శ్లో॥ మహాప్రీతి కరీపూజా యోనిచక్రే కులేశ్వరి
యోనిపూజా మహాపూజా తత్సమానాస్తి సిద్ధిదా।



తత్రదేవీం యజేద్ధీమాన్ సైవదేవీ నచాన్యథా
ఆవాహనాది కర్మాణి నతత్ర సర్వధాప్రియే।
లేపయేత్తాం సుగంధాద్యైః పూజయేద్విధినేన చ
మహాప్రీతిర్భవేద్దేవ్యాః సిద్ధోభవతి తత్క్షణాత్।
యోనిపూజా సమాపూజా నాస్తి జ్ఞానేతు మామకే
చుంబునాల్లేహ నాద్యోనేః కల్పవృక్ష మతిక్రమేత్।
దర్శనాత్ సాధకాధీశః స్పర్శనాత్ సర్వమోహనః
లింగయోని సమాఖ్యానం 'కామాఖ్యా' ప్రీతివర్ధనం।
తదేవ జీవనం తస్యాః గిరిజే బహుకింవచః
తస్మాత్ సర్వప్రయేత్నేన యోనిపూజాం సమాచరేత్॥

**భావార్థం:**-దీనినే మహాపూజ అంటారు. ఇందు ఆవాహనాదులు చేయనవసరం లేదు. సుగంధలేపనం చేసి పుష్పాలతో పూజించాలి దర్శన-స్పర్శనముల వలన మోహనమగును. లింగయోని సమాఖ్యానం "కామాఖ్యా" నుగ్రహదాయకమగును. సాధకుడు మహాపూజ తప్పక చేయాలి. ఇది గురుముఖంగా గ్రహించాలి.

శ్లో॥ పరస్త్రీ యోనిమాసాద్య విశేషేణ యజేత్సుధీః
వేశ్యాయోనిః పరాదేవి సాధనం తత్రకల్పయేత్।
త్రిరాత్రావేవ సిధ్యంతి నాత్రకార్యా విచారణా
ఋతుయుక్తలతా మధ్యే సాధయేద్విధాన్ముదా।
అచిరాత్సిద్ధి మాప్నోతి దేవానామపి దుర్లభాం

సారాత్సారతరందేవి యోనిసాధన మిరితం।
వినాతత్సాధనం దేవి మహాపాపః ప్రజాయతే

**భావార్థం:**- పరస్త్రీని పంచమిగా స్వీకరించవచ్చు. వేశ్యను పూజించ వచ్చు. మూడురాత్రులలో ఋతుమతి అయిన లతామధ్యమందు ప్రసన్నత కలుగును. మహాపూజలేని సాధన నిష్ఫలం.

శ్లో॥ యోనినిందాం ఘృణాంయోనౌ యఃకరోతి నరాధమః॥
అచిరాత్ రౌరవం యాతి దేవిసత్యం శివాజ్ఞయా।
యోనిమధ్యే వసేద్దేవీ యోగిన్యశ్చికురే స్థితాః।
త్రికోణేషు త్రయోదేవాః శివవిష్ణు పితామహాః
తసాన్న నిందయే ద్యోనిం యదీచ్ఛేదాత్మ నోహితం।
యోనినిందాం ప్రకుర్వాణః సర్వాంశేన వినశ్యతి
యోనిస్తుతి పరోదేవీ శివఃస్యాత్ తత్క్షణేనచ।
కింబ్రూమో యోనిమాహాత్మ్యం యోనిపూజా ఫలానిచ
చాంచల్యా ద్గదితం కించిత్ క్షంతవ్యం కామరూపిణి।

**భావార్థం:**- స్త్రీని నిందించరాదు. ఆమె యందు యోగినులు, బ్రహ్మ-విష్ణు-శివులు నెలకొనియున్నారు. ఆమె అనుగ్రహము వలన సకలము సిద్ధించును.

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే
తృతీయః పటలః



# చతుర్థః పటలః

శ్లో॥ వరమంత్రం ప్రవక్ష్యామి సాదరం శృణుపార్వతి
యస్యప్రసాదమాసాద్య బ్రహ్మవిష్ణు శివాఅపి।
ఇంద్రాద్యా దేవతాఃసర్వా భజంతే కామినీయుతాః
గంధర్వాః కిన్నరాదేవి తథావిద్యాధ రాదయః।
యత్ప్రసాదాత్ సమాగత్య స్వకీయ విషయాన్వితాః
యోగినీ డాకినీ విద్యా భైరవీ నాయకాదికాః।
కామాఖ్యా మంత్రమాసాద్య భజంతేయోగ్యగాంపరాం
స్వర్గేమర్త్యేచ పాతాళే యేయే సిధ్యంతి సాధకాః।

**భావార్థం:**- ఇంద్రాదిదేవతలు గంధర్వ-కిన్నెర-విద్యాధరులు, యోగినీ,డాకినీ, భైరవీ,నాయకాది సాధకులు, కామాఖ్యను సేవించి మూడులోకములందు ఇష్టసిద్ధి పొందారు.

శ్లో॥ నిజబీజత్రయందేవి క్రోధద్వయమతః పరం
వధూబీజద్వయంచైవ కామాఖ్యేచ పునర్వదేత్।
ప్రసీదేతి పదంచైవ పూర్వబీజాని కల్పయేత్
ఠద్వయాంతే మనుఃప్రోక్తః సర్వతంత్రేషు దుర్లభః।

**భావార్థం:**- త్రీంత్రీంత్రీం హుంహుంస్త్రీంస్త్రీం కామాఖ్యే ప్రసీద త్రీంత్రీంత్రీం హూంహూంస్త్రీంస్త్రీం ఠఃఠః-22 అక్షరముల ఈమంత్రము ఎంతో మహిమ గలది. సర్వతంత్ర దుర్లభమైనది.

శ్లో॥ ప్రణవాద్యా మహావిద్యాత్రైలోక్యే చాతిదుర్లభా
చతుర్వర్గ ప్రదాసాక్షత్ మహాపాతకనాశనీ।
స్మరణాదేవ మంత్రస్య సర్వేవిఘ్నాః సమాకులాః
నశ్యంతి చానలేదీప్తే పతంగా ఇవపార్వతి।
మంత్రగ్రహణ మాత్రేణ జీవన్ముక్తో హిసాధకః
భుక్తిముక్తీ కరేతస్య సర్వేషాం ప్రియతాం వ్రజేత్॥

**భావార్థం:-** పైమంత్రమునకు 'ఓం' చేర్చినచో మహావిద్య అగును. చతుర్విధ పురుషార్థములనిచ్చును. సకల విఘ్నములు నశించును. భుక్తి–ముక్తి కలిగి సాధకుడు అందరకూ ఇష్టుడగును.

శ్లో॥ ఆవృణోతి స్మయంలక్ష్మీః వదనే గీఃసదావసేత్
పుత్రాఃపౌత్రాః ప్రపౌత్రాశ్చ భవంతి చిరజీవినః।
పృధివ్యాం సర్వపీఠేషు కామాఖ్యాదిషు శాంకరి
సిద్ధిశ్చలతి తస్యైవ నాత్ర కార్యావిచారణా।
తస్యనామచ సంస్మృత్య ప్రణమంతి సదాజనాః
నామశృత్వా వారమేకం పాలయంతేచ హింస్రకాః।

**భావార్థం:-** వాక్కుసిద్ధించును. సంపదలు కలుగును. వంశము అభివృద్ధి చెందును. భూమియందు గల అన్నిపీఠములలో ఈసాధకుని మాటే చెల్లును. జనులలో ఆదరము కలుగును. శత్రువులు నశింతురు.



శ్లో॥ యావత్యః సిద్ధయఃసంతి స్వర్గేమర్త్యేరసాతలే
సాధకానాం పరిచర్యాం కుర్వంతినాత్ర సంశయః।
తందృష్ట్వా సాధకేంద్రంచ వాదీస్థలతి తత్క్షణాత్
సభాయాం కోటిసూర్యాభం పశ్యంతి సర్వసజ్జనాః।
జిహ్వాకోటి సహస్రైస్తు వక్త్రకోటి శతైరపి
వర్ణితుంనైవ శక్నోమి మంత్రమేకం కులేశ్వరి॥

**భావార్థం:-** మూడులోకములందు గల సిద్ధులన్నీ కామాఖ్యోపాసకునకు పరిచర్యచేయును. సభయందు వాది ముఖస్తంభయందు వాదిముఖస్తంభనమగును. ఈమంత్రమహిమ వర్ణించుటకు కోటినాలు సరిపోవు.

శ్లో॥ న్యాసపూజాదికం సర్వంపూర్వవచ్చ వరాననే
పురశ్చర్యా విధౌకింతు షట్సహస్రం మనుంజపేత్।
యధావిధి షట్శతాని హోమాదీంశ్చ సమాచరేత్
సిద్ధోభవతి మంత్రజ్ఞః ప్రయోగేషు తతఃక్షమః।

**భావార్థం:-** న్యాసము–పూజ చేసి ఆరువేలు మంత్రజపం చేసి, ఆరువందలు హోమంచేసి సిద్ధిపొందిన మంత్రవేత్త ప్రయోగములు చేయుటకు అర్హుడగును.

## కామాఖ్యాధ్యానం

శ్లో॥ 1. అతిసులలిత వేషాం హాస్యవక్త్రాంత్రినేత్రాం
జితజలదసుకాంతిం పట్టవస్త్రాం ప్రకాశాం।

అభయవరకరాఢ్యాం రత్నభూషాతి భవ్యాం
సురతరుతల పీఠే రత్నసింహాసన స్థామ్॥

2. హరిహర విధివంద్యాం శుద్ధబుద్ధిస్వరూపాం
మదనశరసమాక్తాం కామినీం కామదాత్రీం।
నిఖిల జనవిలాసాం కామరూపాం భవానీం
కలికలుష నిహంత్రీం యోనిరూపాం భజామి॥
గుహ్యాద్గుహ్యతరం దేవి ధ్యానందారిద్ర్యనాశనం।
గోపితం సర్వతంత్రేషు తవభావాత్ ప్రకాశితమ్॥

**భావార్థం:-** ఈ ధ్యానశ్లోకము ప్రతినిత్యము ఉదయం-రాత్రి పఠించుట వలన దరిద్రబాధ నశించును.

## భగలింగ సాధన

శ్లో॥ స్వయంభూ కుసుమేనైవ తిలకం పరికల్ప్యచ
తూలికాయాం మహాదేవి కలశక్తింసమావిశేత్।
కర్పూర పూరితముఖః సాధకశ్చుంబయేన్ముదా
తస్యాధరం యధాభృంగో నీరజఃవ్యాకులః శివే।
దంతక్షతి వితానాంచ పరమం తత్రకారయేత్
ఆలింగయేన్మదో న్మత్తః సుదృఢం కుచమర్దనం।
నఖఘూతైర్నితంబేచ రమయేత్ రతిపండితాః
పునఃపునః చుంబనంచ యోనే కుర్యాత్కులేశ్వరి।



శుక్రంతు స్తంభయేద్వీరో యోనేలింగం ప్రవేశయేత్
ఆఘాతై స్తోషయేత్తాంతు సంధాన భేదతఃప్రియే।
తతోలింగే స్థితేయోనౌ ఆజ్ఞాంతస్య ప్రగృహ్యాచ
అష్టోత్తర శతమంత్రం జపేద్ధోమాది కాంక్షయా।
దినత్రయం మహావీరః ప్రజపేత్ ధ్యానతత్పరః
ప్రాప్యతే మానసంవస్తు నాత్రకార్యా విచారణా॥

(ఇదిగురుముఖముగా గ్రహించవలయును)

శ్లో॥ ఋతుయుక్త లతాందేవి నివేశ్యతూలికోపరి
కరవీర ప్రసూనంచ తస్యాలింగోపరిన్యసేత్।
తద్వీక్ష్య దేవదేవేశి జపేదష్టసహస్రకం
దినత్రయంతతో దేవ్యాః ప్రీతిఃస్యాదచల ప్రియే।
ధనంవిందతి తస్త్యేవ లక్ష్యసంఖ్యం నసంశయః
ఆనందం వర్ధతే నిత్యం సాధకస్యన చాన్యధా॥
వేశ్యాలతాం సమానీయ కులచక్రం విధాయచ
యోనిం వీక్ష్యజపేన్మంత్రం సప్తవార మతంద్రితః।
ప్రత్యహం త్రిశతం కృత్వాసోఽపి సిద్ధీశ్వరః కలౌ
సద్గురోః స్మరణం కృత్వా యోనేశ్చ సాధనం యది।
తదాసిద్ధి మవాప్నోతి చాన్యధా హాస్యమేవచ.

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే
చతుర్థపటలః

# పంచమః పటలః

శ్లో॥ గురుః సదాశివప్రోక్తః ఆదినాథఃస ఉచ్యతే
మహాకాళ్యాయుతో దేవః సచ్చిదానంద విగ్రహః।
సనాతనః పరంబ్రహ్మ శ్రీధర్మస్త్రిగుణం ప్రభుః
తత్ప్రసాదాన్మ హామాయే శివోऽహ మజరామరః।
అతేఏవ గురుర్నైవ మనుజః కింతుకల్పనా
దీక్షాయై సాధకానాంచ వృక్షాదౌ పూజనంయథా

**భావార్ధం:-** మొట్టమొదటి గురువు సదాశివుడు. ఇతనినే ఆది నాధుడని అంటారు. మహాకాళీ సమేతుడు. మనుష్యుడు గురువన్నది కేవలం కల్పనమాత్రమే. సాధకుల దీక్షకొరకు అట్లు చెప్పబడినది.

శ్లో॥ మంత్రదాతుః శిరఃపద్మే యద్జ్ఞానం కురుతేగురోః
తద్జ్ఞానం శిష్యశిరసి చోపదిష్టం నచాన్యథా।
మానుషే గురుతాదేవి కల్పనా నతుముఖ్యతా

**భావార్ధం:-** గురువు తనశిరః పద్మములో నున్నజ్ఞానమును, శిష్యుని శిరస్సులోనికి బోధచేయగలిగాలి. అది శివునకే సాధ్యం. అయితే గురుత్వం అనునది ఒక ఆధారకల్పనే గాని ముఖ్యముకాదు. అసలు గురువు ఆదినాధుడైన శివుడే.

శ్లో॥ యధాభోక్తరి భోజ్యంహి స్వర్ణాది పాత్రకేణచ
దాయతేచ తధాదేవి తస్మై సర్వంసమర్పణం।



యదినింద్యం చతత్పాత్రం భగ్నంవాపి కులేశ్వరి
తదాత్యజేత్తు తత్పాత్రం అన్యపాత్రేణ తోషయేత్.

**భావార్ధం:-** భోక్తకు స్వర్ణపాత్రసహితంగా దానంచేస్తారు. అలాగే గురువుకు సర్వం సమర్పించాలి. పాత్రనీచమైనదైనా పగిలినా మరొక పాత్ర ఉపయోగించినట్లు, గురువు సద్గురువు కానట్లయితే మరొక సద్గురువునాశ్రయించాలి.

శ్లో॥ అన్నకాంక్షీ నిరన్నంచ యధాసంత్యజతి ప్రియే
అజ్ఞానినం వర్జయిత్వా శరణం జ్ఞానినం వ్రజేత్।
జ్ఞానంహి పరమంవస్తు జ్ఞానం హితపసః ఫలం
మధులుబ్ధో యధాభృంగః పుష్పాత్పుష్పాంతరం వ్రజేత్।
జ్ఞానలుబ్ధస్తధా శిష్యో గురోర్గుర్వంతరం వ్రజేత్
గురువో బహవఃసంతి శిష్యవిత్తాప హారకః।
దుర్లభః సగురుర్దేవీ శిష్యసంతాప హారకః॥

**భావార్ధం:-** అన్నముకోరువాడు, అన్నములేనివానిని విడిచినట్లుగా అజ్ఞానిని విడిచి జ్ఞానముగల గురువునాశ్రయించాలి. జ్ఞానమే గొప్పవస్తువు. తేనెటీగ అనేక పుష్పముల నుండి తేనె గ్రహించునటుల జ్ఞానపిపాసి అనేక గురువులను సేవించాలి. అయితే శిష్యుల విత్తమపహరించు గురువులు ఎక్కువ. శిష్యసంతాపమును పొగొట్టు గురువు దుర్లభము.

శ్లో॥ శాంతోదాంతః కులీనశ్చ శుద్ధాంతః కరణః సదా
పంచతత్త్వా ర్చకోయస్తు సద్గురుః సపరికీర్తితః।
శిష్యబోధయనిపుణో హితాయచ సమాకులః
నిగ్రహానుగ్రహే శక్తః సద్గురుః పరికీర్తితః।

**భావార్థం:**- సద్గురువు, శాంతుడు-దాంతుడు-గొప్పవంశము నందు జన్మించినవాడు, నిర్మలమనస్కుడు-పంచతత్త్వార్చకుడు, శిష్యులకు బోధించుటయందు నైపుణ్యముగలవాడు, హితము కోరువాడు, నిగ్రహానుగ్రహ శక్తిసంపన్నుడు అయివుండవలయును.

## దివ్యసాధకుడు

శ్లో॥ దివ్యఃసర్వ మనోహారి సత్యవాదీ స్థిరాసనః।
గంభీరః శిష్టవక్తాచ సభావ ధ్యానతత్పరః
గురుపాదాంబుజే భీరుః సర్వత్రభయవర్జితః।
సర్వదర్శీ సర్వవక్తా సర్వదుష్ట నివారకః
సర్వగుణాన్వితో దివ్యః సోఽహంకింబహువాక్యతః।

**భావార్థం:**- సర్వమనోహరుడు-సత్యవాది-స్థిరముగా కూర్చుండువాడు- గంభీరుడు-మంచిమాటలుపలుకవాడు -భావధ్యాన తత్పరుడు-గురువుయందు భయము-ఇతరములందు నిర్భకత-సమదర్శి-సర్వదుష్టనివారకడు-సకల సద్గుణములు కలవాడు-దివ్యసాధకుడనబడును.



## వీరసాధకుడు

శ్లో॥ నిర్భయోఽభయదో వీరోగురుభక్తి పరాయణః
వాచాలో బలవాన్ శుద్ధః పంచతత్త్వే సదారతిః।
మహోత్సాహో మహాబుద్ధిర్మహా సాహసికో ఽపిచ
మహాశయః సదావీరో సాధూనాం పాలనేరతః।
తత్త్వమయః సదావీరో సాధూనాం పాలనేరతః।
ఏవం బహుగుణైర్యుక్తో వీరోరుద్రసమః ప్రియే।

**భావార్థం:**- నిర్భయుడు-ఇతరులభయము పోగొట్టువాడు గురుభక్తి కలవాడు-ఎక్కువగా మాట్లాడువాడు-బలవంతుడు- పరిశుద్ధుడు-పంచమకారములందు అధిక ఇష్టము కలవాడు-మంచిఉత్సాహము కలవాడు-తెలివైనవాడు-సాహసికుడు-గొప్పఆశయము కలవాడు-వినయముకలవాడు-రుద్రునివంటివాడు వీరసాధకుడనబడును.

## పశుసాధకుడు

శ్లో॥ పశూన్శృణువరారోహే సర్వదేవబహిష్కృతాన్
అధమాన్ పాపచిత్తాంశ్చ పంచతత్త్వ వినిందకాన్।
కేచిత్ ఖరోపమా భ్రష్టాః కేచిచ్ఛశూకరోపమాః।
ఇత్యాద్యా పశవోదేవి జ్ఞేయాదుష్టానరాధమాః
ఏషాందేవ్యర్చనం సిద్ధిర్గణనం వాకుతోభవేత్।

తతోహి పశవచ్ఛేద్యా భేద్యాఖడ్గేన వీరకైః
వర్జితా సర్వధాభద్రే పరమార్థబహిష్కృతాః।

**భావార్థం:-** పశుసాధకులు, అధములు-పంచతత్త్వములను దూషించువారు, పశుస్వభావము కలిగి కేవలం శిశ్నోదర పరాయణులు, విషయవాంచాసక్తులు. వీరిలో కొందరు మేక-గాడిద-పంది మొ॥ పశువుల వంటి స్వభావము కలిగి యుంటారు. వీరిని వీరసాధకులు తృణీకరించాలి. వీరికి ఒక లక్ష్యం ఉండదు. ఒకసాధనా క్రమశిక్షణ ఉండదు.

## పశుసాధకుల నియమాలు

శ్లో॥ హవిష్యం భక్షయేన్నిత్యం తాంబూలం నస్పృశౌదపి
ఋతుస్నాతాం వినానారీం కామభావే నసంస్పృశేత్।
పరస్త్రియం కామభావాత్ దృష్టాస్వర్ణం సముత్సృజేత్
సంత్యజేత్ మత్స్యమాంసాని పశుశ్చ నిత్యమేవచ
గంధమాల్యాని వస్త్రాణి చీరాణి ప్రభజేన్నహి।

**భావార్థం:-** సాధకుడు నిత్యం హవిష్యాన్నం మాత్రమే భుజించాలి. తాంబూలము వేసుకొనరాదు. రజస్వలస్త్రీని తప్ప ఇతర స్త్రీలను కారుభావముతో దర్శించరాదు. చూచినచో సువర్ణదానం చేయాలి. పశుసాధకుడు మత్స్యమాంసములు నిత్యము సేవించరాదు. గంధమాలలు పట్టువస్త్రములు ధరించరాదు.



శ్లో॥ దేవాలయే సదాతిష్ఠేదాహారార్థం గృహంవ్రజేత్
కన్యాపుత్రాది వాత్సల్యం కుర్యాన్నిత్యం సమాకులః।
ఐశ్వర్యం ప్రార్థయేన్నైవ యద్యస్తి తత్తునత్యజేత్
సదాదానం సమాకుర్యాత్ యదిసంతి ధనానిచ।
కార్పణ్యంనైవకర్తవ్యం యదీచ్ఛేదాత్మనోహితం
సేవనం పరమంకుర్యాత్ పిత్రోర్నిత్యం సమాహితః।
పరనిందాం పరద్రోహాన హంకారాదికాన్ క్షిపేత్
విశేషేణ మహాదేవి క్రోధం సంవర్జయేదపి।

**భావార్థం:-** దేవాలయమందే నివసించి, భోజనార్థం మాత్రమే గృహానికి వెళ్ళాలి. వాత్సల్యంకలిగి యుండాలి. ధనాశపనికి రాదు. ప్రాప్తించిన దానితో సంతోషించాలి. ఎంతోకొంత శక్తిమేరకు దానం చేయాలి. లోభిత్యం పనికిరాదు. తల్లిదండ్రులను ఆదరించాలి. క్రోధం త్యజించి శాంతగుణం పెంపొందించుకోవాలి. పశు సాధకులకు మంత్రోపదేశము చేయరాదు.

శ్లో॥ అజ్ఞానాత్ యదివామోహాత్ మంత్రదానం కరోతియః
సత్యంసత్యం మహాదేవి దేవీశాపః ప్రజాయతే।
యదిచంక్రమణే శక్తిః ఖడ్గధారే సదానరః
పశ్వాచారం సదాకుర్యాత్ కింతుసిద్ధిర్నజాయతే॥

**భావార్థం:-** తెలియగాని-గర్వముచేగాని పశుసాధకులకు మంత్రోపదేశము చేసినచో, దేవీఆగ్రహమునకు గురైఅనేకగొప్పనష్టములు

పొందుతారు. పశుసాధకులు ఎంతసాధన చేసినా ఖడ్గముపై నడిచినా వారికి సిద్ధిలభించుదు.

శ్లో॥ జంబూద్వీపే కలౌదేవి బ్రాహ్మణో హివిశేషతః
పశుర్నస్యాత్ పశుర్నస్యాత్ పశుర్నస్యాత్ శివాజ్ఞయా।
సత్యేక్రమేచ్చతుర్వర్ణైః క్షీరజైర్మధు పాయసైః
త్రేతాయాం పూజితాదేవి ఘృతేన సర్వజాతిభిః।
మధుభిః సర్వవర్ణైశ్చ పూజితా ద్వాపరేయుగే
పూజనీయాకలౌదేవీ కేవలైరాసవైశ్చతు॥

**భావార్థం:-** కలికాలమందు జంబూద్వీపమందు బ్రాహ్మణుడు పశు సాధకుడు కాదు. కృతముగమునందు నాలుగు వర్ణములవారు పాలు- పాయసం (తేనెకలిపినది) తో దేవిని అర్చించేవారు. త్రేత యుగము నందు నెయ్యితో, ద్వాపరమందు తేనెతో పూజించేవారు. కలియుగ మందు కేవలం ఆసవంతోనే అర్చనచేయాలి.

శ్లో॥ నానుకల్పోకలౌదుర్గే నానుకల్పః కలౌయుగే
నసందేహో నసందేహః కలౌయుగే।
సద్గురోః శరణంగత్వా"కులాచారం" భజేన్నరః
దివ్యత్వంలభతే కింవా వీరత్వం లభతే శుభే।
అసాధ్యం సాధయేద్వీరోఽప్యనాయాసేన యద్భువి
పశుకల్పశతైర్వాపి సాధితం నచతత్ క్షమః।
లంఘితుం నైవశక్నోతి యథా పంగుర్గిరం క్వచిత్



అతిగుహ్యమిదం ప్రోక్తం రహస్యంత్వయి సుందరి।
గోపనీయం గోపనీయం గోపనీయం సదానఘే।

**భావార్థం:-** కలియుగమునందు పంచమకారములకు ప్రత్యామ్నాయం లేదు. సద్గురువు నాశ్రయించి "కులాచారము" పాటించాలి. ఇటువంటి సాధకుడే వీరత్వము గాని-దివ్యత్వము గాని పొందుతాడు. ఎన్నో కష్టసాధనల వలన వీరత్వమును పొందును. పశుసాధకులు సిద్ధిపొందుట, కుంటివాడు పర్వతము దాటుట వంటిది అసాధ్యము. ఇది చాలా రహస్యమైనది. దీనిని గోప్యంగా పరిరక్షించాలి.

ఇతికామాఖ్యా తంత్రే శివపార్వతీసంవాదే
పంచమఃపటలః

★★★

## షష్ఠః పటలః

శ్లో॥ కలౌతు సర్వశాక్తానాం బ్రాహ్మణానాం విశేషతః
పంచతత్త్వవిహీనానాం నిందనం పరమేశ్వరి।
తన్మధ్యే కాళికాతారా సాధనానాం కులేశ్వరి
మద్యంవినాసాధనం చమహాహాస్యాయ కల్పతే।
మధా దీక్షాం వినాదేవి సాధనం హాస్యమేవహి
తథానయోః సాధనానాం జ్ఞేయంతత్త్వం వినాసదా।
శిలాయాం శస్యవాపైశ్చ నభవేదంకురో యథా
అనావృష్ట్యాక్షితాదేవి సస్యంచైవ యథానహిః

ఋతుంవినా స్త్రియాదేవి కుతోఽపత్యం ప్రజాయతే
గమనం చ వినాదేవి గ్రామప్రాప్తిర్య ధానహి।

**భావార్థం:-** కలియుగమందు సమస్తశాక్తేయులు, విశేషంగా బ్రాహ్మణులు కూడా పంచమకారసాధనలోనే సిద్ధిపొందగలరు. కాళీ-తారా- సాధనలో మద్యములేనిచో అది హాస్యాస్పదమగును. దీక్షలేనిదే సాధనలేదు. శిలలో విత్తనం నాటిన అది మొలకెత్తదు. వర్షము లేనిదే పంటలుపండవు, రజస్సులేనిదే సంతానము కలుగదు. గమనంలేనిదే గమ్యంలేదు.

శ్లో॥ పంచతత్త్వైః సాధకేంద్రః సాధయేత్ విథినాముదా
మద్యమాంసై స్తథా మత్స్యైః ముద్రాభిర్మైథునైరపి।
స్త్రీ భిస్సార్థం సదాసాధురర్చయేత్ జగదంబికాం
కాయేన మనసావాచా తస్మాత్తత్త్వ పరోభవేత్।
కాళికాతారిణీ దీక్షాం గృహీత్వా మద్యసేవనం
నకరోతిన రోయస్తు సకలేపతితో భవత్।
వైదిక్ తాంత్రికీ సంధ్యా జపహోమబహిష్కృతః
అబ్రాహ్మణః స ఏవ హస్తిమూర్ఖకః।
శూనీమూత్ర సమంతస్య తర్పణం యత్ పితృష్వపి
అతోన తర్పయేత్సోపి యదీచ్ఛేదాత్మనో హితం॥

**భావార్థం:-** పంచమకారములతో సాధనచేయాలి. కాళిక-తార దీక్ష గ్రహించినవారు మద్యసేవనం లేనిచో మంత్రసిద్ధిలేదు. వైదిక-



తాంత్రిక సంధ్యావిహీనుడు-జపహోమములకు అనర్హుడు అగును. అతని తర్పణములు నిష్ఫలములు. శునకు మూత్రము వంటివగును.

శ్లో॥ కాళీతారమనుం ప్రాప్య వీరాచారం కరోతిన
శూద్రత్వం తచ్ఛరీరేణ ప్రాప్తంతేన నచాన్యథా।
క్షత్రియోఽపి తథాదేవి వైశ్యశ్చండాలతాం వ్రజేత్
శూద్రోహి శూకరత్వం యాతియాతి నసంశయః
అవశ్యం బ్రాహ్మణోనిత్యం రాజావైశ్యశ్చ శూద్రాకః
పంచతత్త్వై ర్భజేద్దేవీం నకుర్యాత్ సంశయం క్వచిత్।

**భావార్థం:-** కాళీ-తార సాధనచేయు సాధకుడు వీరాచారము పాటించనిచో శరీరముచే శూద్రుడగును. శూద్రుడు సూకరమగును. నాలుగు వర్ణములవారు పంచమకారములతో అర్చించాలి.

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే షష్ఠఃపటలః

★★★

## సప్తమఃపటలః

శ్లో॥ పూజయిత్వా మహాదేవీం పంచతత్త్వేన సాధకః
మహానందమయోభూత్వా సాధయేత్సాధనం మహత్।
స్వమూత్రంతు సమాదాయ కూర్చబీజేన శోధయేత్
తర్పయేద్ భైరవీం ఘోరాం శత్రునామ్నా పిబేత్స్వయం।
దశదిక్షు మహాపీఠే మహాపీఠే పక్షిపేదానసేపిచ
నగ్నోభూత్వా భ్రమేత్తత్ర శత్రునాశో భవేద్ ధృవం।

**భావార్థం:**- పంచమకారములతో శక్తిని అర్చించిన సాధకుడు మహానందమయుడై సిద్ధిని పొందును. అనంతరం ప్రయోగములు చేయుటకు అర్హుడగును. తనమూత్రమును కూర్చబీజముతో శుద్ధిచేసి భైరవికి తర్పణచేయాలి. శతృనామంతో పానం చేయాలి. దశదిశలా మహాపీఠమందు అగ్నియందు చల్లాలి. నగ్నముగా పరిభ్రమించాలి. శతృనాశనమగును.

శ్లో॥ శుక్రశోణిత మూత్రేషు వీరోయది ఘృణీభవేద్
భైరవీ కుపితాతస్య సత్యంసత్యం వదామ్యహం।
దృష్ట్వా శృత్వామహేశాని నిందాంయో కురుతేనరః
సమహానరకం యాతి యావచ్చంద్ర దివాకరౌ।
వీరాచారం మహేశాని ననిందే న్మనసాపి చ
వీరోయః సమహాదేవః స్వేచ్ఛాచారీ సదాశుచిః

**భావార్థం:**- వీరాచార సాధకుడు శుక్ర-శోణిత-మూత్రములను అసహ్యించుకొనరాదు. లేనిచో భైరవి కోపించును. వీరాచారము నిందించువారు నరకము పొందుదురు. అతడు ఎల్లప్పుడూ పవిత్రుడే.

శ్లో॥ మృత్పాత్రంతు సమాదాయ సాధ్యనామ లిఖేత్ శివే
వాయునా పూరితంకృత్వా స్వమూత్రం తత్రనిక్షిపేత్।
మాయాబీజం మహేశాని అష్టోత్తర శతంజపేత్
భైరవ్యై తర్పయేదావి మారణోచ్చాటనం భవేత్॥



**భావార్థం:**-మట్టిపాత్రయందు సాధ్యవ్యక్తి నామమువ్రాసి వాయు బీజముతో సంపుటితం చేసి అందు స్వమూత్రము నుంచవలయును. మాయాబీజం అష్టోత్తర శతంజపించాలి. భైరవికి తర్పణం చేసిన ఉచ్చాటన యగును.

శ్లో॥ స్వమూత్రంచ సమాదాయ వామహస్తేన శంకరి
శోధితం భైరవీ మంత్రే నిక్షిపేత్ సాధకోత్తమః।
ఉన్మాదోజాయతే శత్రుకష్టంవా ప్రాప్నుయాద్ భృశం
మోహిత క్షోభితశ్చాపి వశ్యోవాపి భవేద్ధృవం।
మూత్రసాధన మాత్రేణ సహస్రాక్ష సమంరిపుం
నాశయేత్ సాధకోవీరో నాత్రకార్యా విచారణా॥

**భావార్థం:**- వామహస్తముతో స్వమూత్రమును భైరవీమంత్రముతో శోధించి, సాధ్యవ్యక్తి శిరస్సుపై చల్లిన ఉన్మాది అగును లేదా కష్టముల పాలగును. లేదా క్షుభితుడు, మోహితుడు అగును. మూత్రసాధన వలన ఇంద్రుని వంటి శతృవును గూడా వీరసాధకుడు జయించ గలుగును. ఇందుసందేహము లేదు.

శ్లో॥ శుక్రోహం శోణితస్త్వంహి ద్వయోరేవాఖిలం జగత్
శుద్ధం సర్వశరీరంతు శుక్రశోణితజం యతః।
ఏవంభూత శరీరేతు యద్ యద్వస్తు ప్రజాయతే
అశుద్ధం తత్ కథందేవి పామరోనిందతి ధృవం।

బ్రహ్మజ్ఞానమిదం దేవి మయాతేగదితం కిల
అతఃశుద్ధం జగత్ సర్వం స్వరాయస్థేతు కాకదా।

**భావార్థం:-** శుక్రము-శోణితములు శివపార్వతీ స్వరూపములు. జగత్తంతా వీరివలననే ఉద్భవించినది. అందుచేత అవి అశుద్ధములు కావు. ఇదే బ్రహ్మజ్ఞానము. జగత్తంతా శుద్ధమే అయినపుడు ఈ శరీరమందలి పదార్ధముల గూర్చి చింత ఏల?

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే సప్తమః పటలః

★★★

## అష్టమః పటలః

శ్లో॥ ఆగత్య సద్గురుం సిద్ధం తంత్రమంత్రవిశారదం
కౌళం సర్వజనశ్రేష్ఠం అభిషేక విధించరేత్।
అతిగుప్తాలయే శుద్ధే రమ్యేకౌళికసంమతే
వేశ్యాంగనాః సమానీయ తత్త్వాని చ సుయత్నతః।
విశిష్టాన్ కౌళికాన్ భక్త్యాతత్రైవ సన్నివేశయేత్
అర్చయే దభిషేకార్థం గురుంవస్త్రాది భూషణైః।
ప్రణమేత్ విధివత్ భక్త్యా తోషయేత్ స్తుతివాక్యతః
ప్రార్థయేత్ శుద్ధభావేన కులధర్మం వదేతిచ।
కృతార్థం కురుమేనాథ శ్రీగురోకరుణానిధే
అభిషిక్తైశ్చ సేవార్థం శరణాగతః॥



**భావార్థం:-** తంత్ర-మంత్రములందు సిద్ధుడైన గురువును చేరి అభిషేక విధినిర్వహించమని ప్రార్థించాలి. రహస్య మందిరమందు, కౌళికజన మనోహరమైనచోట పంచతత్త్వములను సేకరించి గురువును అర్చించి వస్త్రాది భూషణములతో సత్కరించాలి. కులధర్మ మందు కృతార్థుని చేయమని శరణువేడాలి.

శ్లో॥ తతోఽభిషిచ్య తత్త్వాని శోధయేత్ శక్తిమాన్ముదా
స్థాపయిత్వా పురఃకుంభం మంత్రైర్ముద్రాదిభిః ప్రియే।
వితానై ర్ధూపదీపైశ్చ కృత్వాచామోది తంస్థలం
నానాగంధైస్తథా పుష్పైః సర్వోపకారణైర్యజేత్।
సమాప్య మహతీం పూజాం తత్త్వాని సంనివేద్యచ
ఆదౌస్త్రీభ్యః సమర్ప్యాథ ప్రసాదం ప్రభజేత్తతః॥

**భావార్థం:-** తత్త్వములను అభిషేకించి, పూర్ణకుంభము స్థాపించి ధూపదీపములను అర్పించి మహాపూజచేయాలి. తత్త్వములను నివేదనం చేసి ప్రసాదంముందుగా స్త్రీలకు ఇవ్వాలి. అనంతరం ప్రసాదంగా వాటిని తాను ఉపయోగించాలి.

శ్లో॥ శుభచక్రం వినిర్మాయ ఆగమోక్త విధానతః
అభిషిచ్య సాధకాంశ్చ పాయయేత్తు స్వయంపిబేత్।
భుంజీత మత్స్యమాంసాద్యైశ్చర్వ్య చోష్యాదిభిశ్చతైః
రమేచ్చ పరమానందైర్వేశ్యా యాంచ యథాసుఖం।

వదేయుః కర్మకర్తుశ్చ సిద్ధిర్భవతు నిశ్చలా
అభిషేచన కర్మాస్తు నిర్విఘ్నశ్చేతి నిశ్చితమ్॥

**భావార్థం:-** సాధకుడు, ఆగమోక్త విధానంగా శుభచక్రం నిర్మించాలి. సాధకులను అందు అభిషేకించి వారికి పానీయమిచ్చి తాను గ్రహించాలి. పంచతత్త్వములను స్వీకరించి భోగించాలి. గురూక్త విధానములో సాగిన ఈప్రక్రియ నిర్విఘ్నంగా పూర్తయ్యిందని భావించాలి.

శ్లో॥ చక్రాలయాన్నిః సరేన్నజన కోఽపి శంకరి
ప్రాతఃకృత్యాదికర్మాణి కుర్యాత్ తత్రైవ సాధకః।
దినాని త్రీణి సంవాప్య భక్త్యాతాంస్తు సమర్చయేత్
శిష్యశ్చాదౌ దివారాత్ర మభిషిక్తో భవేత్తతః।

**భావార్థం:-** చక్రగృహమునుండి బయటకు పూజాసమయమున వెళ్ళరాదు. ప్రాతః కృత్యములు అందే ఆచరించవలయును. మూడు రోజులు గడిపి, భక్తితో ఆహూతులైన కౌళులను ఆదరించాలి. ఈ విధముగా శిష్యునికి ప్రథమాభిషేకము మూడు రోజులు, పగలూ రాత్రిసాగును.

## అభిషేక పూర్వము చేయవలసినది

శ్లో॥ నప్రకాండం నహిక్షుద్రం ప్రమాణం ఘటమాహరేత్
తామ్రేణ నిర్మితంవాపి స్వర్ణేన నిర్మితంచవా।



ప్రవాళం హీరకం స్వర్ణం ముక్తారూప్యే తథైవచ
నానాలంకార వస్త్రాణి నానాద్రవ్యాణి భూరిశః।
కస్తూరీ కుంకుమాదీని నానాగంధాని బాహరేతత్
నానాపుష్పాణి మాల్యాని పంచతత్త్వాని యత్నతః।
విహితాన్ ధూపదీపాంశ్చ ఝృతకాన్ పరమేశ్వరి.

**భావార్థం:-** మరీపెద్దది కాని, చిన్నదీకాని ఘటముసేకరించాలి. రాగిగాని, బంగారందిగాని అయిఉండాలి. అందు పగడం-వజ్రం బంగారం-ముత్యం-వెండి, వస్త్రాలంకారములు, కస్తూరీకుంకుమ సుగంధములు, పుష్పమాలలు ధూపదీపములు, నేతివంటలు సమకూర్చుకోవాలి.

పటలోక్త విధానంచేత భక్తితో పూజచేయాలి.

శ్లో॥ కారుబీజేన సంప్రోక్త వాగ్భవేనైవ శోధయేత్।
శక్త్యాకలశ మారోప్య మాయయా పూరయేజ్జలైః
ప్రవాలాది పంచరత్నంచ విన్యసేత్తు జలేతతః।
ఆవాహయేచ్చ తీర్థాని మంత్రేణానేక దేశికః
ఓం గంగాద్యాఃసరితః సర్వాఃసముద్రాంశ్చ సరాంసిచ
........................ కుర్వంతు సన్నిధిం॥

**భావార్థం:-** ఘటమును'క్షీం' బీజముతో సంప్రోక్షించి, ఐంబీజముతో శోధించాలి. సౌఃహ్రీం బీజములతో జలమును నింపాలి. ప్రవాలాది పంచరత్నములను అందుంచాలి.

ఓం గంగాద్యాః సరితః సర్వాఃసముద్రాఃచ సరాంసిచ।
సర్వేసముద్రాః సరితాఃసరాంసి జలదాఃనదాః।
హ్రదఃప్రస్రవణాః పుణ్యాఃసర్గపాతాళభూగతాః
సర్వతీర్థాని పుణ్యాని ఘటకుర్వంతు సన్నిధి॥
అని సకలతీర్థములను ఘటమునందు ఆవాహనచేయాలి.

శ్లో॥ రమాబీజేన జప్తేన పల్లవాన్ ప్రతిపాదయేత్
కూర్చేన ఫలదానంస్యాత్ గంధవస్త్రే హృదముదాత్మానా।
లలనయైవ సిందూరం పుష్పందద్యాత్తు కామతః।
"హూంఫట్ స్వాహే" తిమంత్రేణ కుర్యాద్దర్భైశ్చతాడనం
విచింత్య మూలపీఠంతు తత్రసంపూజ్య పూరయేత్॥

**భావార్థం:-** రమాబీజము జపించుచూ కలశమందు పల్లవము లుంచాలి. కూర్చబీజముతో ఫలదానము, హృద్బీజముతో గంధ వస్త్రములు సమర్పించాలి. లలనాబీజంతో సింధూరం, కామబీజంతో పుష్పం, మూలబీజంతో దూర్వా, ప్రణవంతో అభ్యుక్షణం ఆచరించాలి. దర్భగ్రహించి "హుంఫట్ స్వాహా" అనుమంత్రముతో తాడనం చేయాలి. మూలపీఠమును పూజించి జలముతో నింపాలి.

శ్లో॥ స్వతంత్రోక్త విధానేన ప్రార్థయేదమునా బుధః
తద్ఘటే హస్తమారోప్య శిష్యంపశ్యన్ గురుశ్చసః।
ఉత్తిష్ఠ బ్రహ్మకలశ దేవతాభీష్టదాయక
సర్వతీర్థాంబు సంపూర్ణ పూరయత్వం మనోరథం



అభిషించేత గురుఃశిష్యం తతోమంత్రైశ్చ పార్వతి
మండపై రామ్రకైశ్చైవ లతాంసంవీక్ష్య ఏవచ
ఆనందైః పరమేశాని భక్తానాం హితకారిణి॥

**భావార్థం:-** గురువుచెప్పిన కల్పోక్త విధానంగా ప్రార్థించాలి. ఘటమందు హస్తముంచి, దానిని సర్వతీర్థముల మిశ్రమంగా భావించాలి. అనంతరం గురువు ఆకలశజలముతో శిష్యుని అభిషేకించాలి. సమస్తమండల-సాధక-శక్తులు పరివేష్టించి యుండగా, పల్లవ ఆమ్రములతో కూడినవాడై "లత" నుచుచూచూ శిష్యుడు వినమ్రుడై యుండాలి.

ఓం అస్యాభిషేక మంత్రస్య దక్షిణామూర్తి ఋషిః,అనుష్టుప్ ఛందః, శక్తిర్దేవతా సర్వసంకల్ప సిద్ధయే వినియోగః-

అని సంకల్పించి, అభిషేకసమయమందు ఈక్రింది శ్లోకములు పఠించాలి.

శ్లో॥ ఓం రాజరాజేశ్వరీ శక్తిర్భైరవీ రుద్రభైరవీ
శ్మశాన భైరవీదేవీ త్రిమూర్త్యానంద భైరవీ।
త్రిజటా త్రిపుటాదేవీ తదాత్రిపురసుందరీ
త్రిపురేశీ మహాదేవీ తథాత్రిపురమాలికా।
త్రిపురానందినీ దేవీ తథైవ త్రిపురాతనీ
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా।

❖ ఓం ఛిన్నమస్తా మహావిద్యాతథైవచ జటేశ్వరీ
పరాతారాజయాదుర్గా శూలినీ భువనేశ్వరీ।

హరితాఖ్యా మహాదేవీ తద్దైవచ త్రిఖండికా
నిత్యానిత్య స్వరూపాచ వజ్రప్రస్తారణీ తథా।
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా

- ఓం అశ్వారూఢా మహాదేవీ తథామహిష మర్దినీ
దుర్గాచ నవదుర్గాచ శ్రీదుర్గాభగమాలినీ
తథా భగందరీదేవీ భగక్లిన్నా తథాపరా
సర్వచక్రేశ్వరీ దేవీ తథానీలసరస్వతీ
సర్వసిద్ధి కరీదేవీ సిద్ధంగంధర్వ సేవితా
ఉగ్రతారామహాదేవీ తథాచ భద్రకాళికా
ఏతాస్త్వామభిషించంతు మంత్రపూతేన వారిణా
- ఓం క్షేమంకరీ మహామాయా చానిరుద్ధసరస్వతీ
మాతాంగీ చాన్నపూర్ణాచ రాజరాజేశ్వరీ తథా।
ఏతాస్త్వా మహిషించంతు మంత్రపూతేన వారిణా
- ఓం ఉగ్రచండా ప్రచండాచ చండోగ్రా చండనాయికా
చండాచండవతీ చైవ చండరూపాతి చండికా
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా।
- ఓం ఉగ్రదంష్ట్రా సుదంష్ట్రాచ మహాదంష్ట్రాకపాలినీ
భీమనేత్రా విశాలక్షీ మంగళా విజయా జయా।
ఏతాస్త్వా మభిసించంతు మంత్రపూతేన వారిణా



- ఓం మంగళానందినీ భద్రా లక్ష్మీః కాంతి ర్యశస్వినీ
పుష్టిర్మేధా శివాధాత్రీ యశాశోభా జయాధృతిః।
శ్రీనందాచ సునందాచ నందినీ నందపూజితా
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా
- ఓం విజయా మంగళాభద్రా ధృతిఃశాంతిః శివాక్షమా
సిద్ధిస్తుష్టి రుమాపుష్టిః శ్రద్ధాచైవ రతిస్తథా।
దీప్తిఃకాంతి ర్యశా లక్ష్మీరీశ్వరీ బుద్ధిరేవచ
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా।
- ఓం చక్రీ జయావతీ బ్రాహ్మీ జయంతీ చాపరాజితా
అజితామానవీ శ్వేతా అదితిశ్చాది రేవచ।
మాయాచైవ మహామాయా క్షోభినీ లోభినీతథా
కవలావిమలాగౌరీ శరణ్యాబుధి సుందరీ
దుర్గాక్రియా ఉరుంధతీ చ ఘంటాభస్త్రా కపాలినీ
ఏతాస్త్వామభిషించంతు మంత్రపూతేన వారిణా॥
- ఓం రౌద్రీ కాళీచ మాయూరీ త్రినేత్రాచాపరాజితా
సురూపా చకురూపాచ తద్దైవ విగ్రహాత్మికా।
చర్చికా చాపరాజ్ఞేయా తద్దైవ సురపూజితా
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా॥
- ఓం వైవస్వతీ చకౌమారీ తథామాహేశ్వరీ పరా
వైష్ణవీచ మహాలక్ష్మీః కార్తికీ కౌశికీ తథా

శివదూతీచ చాముండా ముండమాలా విభూషితా
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా॥

❖ ఓం ఇంద్రోగ్నిశ్చ యమశ్చైవ నిరుతి ర్వరుణస్తథా
పవనో ధనదేశానౌ బ్రహ్మాఽనంతో దిగీశ్వరాః
ఏతేస్త్వామభిషించంతు మంత్రపూతేన వారిణా।

❖ ఓం రవిఃసోమః కుజోసౌమ్యో గురుశ్రక్రఃశనైశ్చరః
రాహుః కేతుశ్చ సతతః అభిషించంతు తేగ్రహాః।

❖ ఓం నక్షత్రం కరణం యోగోఽమృతంసిద్ధిస్తతః పరం
దగ్ధం పాపంతథా భద్రయోగావారాఃక్షణాస్తథా।
వారవేలా కాలవేళా దండారాశ్యాదయస్తథా
అభిషించంతు సతతం మంత్రపూతేన వారిణా।

❖ ఓం అసితాంగో రురుశ్చండః క్రోధ ఉన్మత్తసంజ్ఞకః
కపాలీ భీషణాఖ్యశ్చ సంహారశ్చాష్ట భైరవాః।
అభిషించంతు సతతం మంత్రపూతేన వారిణా

❖ ఓం డాకినీ పుత్రకాశ్చైవ రాకినీపుత్రకాస్తథా
లాకినీ పుత్రకాశ్చాన్యే కాకినీ పుత్రకాపరే।
శాకినీ పుత్రకాభూయో హాకినీ పుత్రకాస్తథా
తతశ్చ యక్షిణీపుత్రాః దేవీపుత్రాస్తతః పరం।
మాతృణాంచ తథా పుత్రాః ఊర్ధ్వముఖ్యాః సుతాశ్యతే



అధోముఖ్యాః సుతాశ్చైవ కాలముఖ్యాః సుతాఃపరే।
అభిషించంతు తేసర్వే మంత్రపూతేన వారిణా

❖ ఓం బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చఈశ్వరశ్చ సదాశివః
ఏతేత్వామభిషించంతు మంత్రపూతేన వారిణా।

❖ ఓం పురుషః ప్రకృతిశ్చైవ వికారశ్చైవ షోడశ
ఆత్మాఽంతరాత్మా పరమ జ్ఞానాత్మానః ప్రకీర్తితాః।
ఆత్మానశ్చ గుణాశ్చైవ స్థూలా సూక్ష్మాశ్చ యేపరే
ఏతే త్వామభిషించంతు మంత్రపూతేనవారిణా।

❖ ఓం వేదాదిబీజం శ్రీబీజం తథాతన్నీల కేతనం
శక్తిబీజం రమాబీజం మాయాబీజం గుణాష్టకం।
చింతామణిశర్మహాబీజం నారసింహంచ శాంకరం
మార్తండ భైరవం దౌర్గం బీజం శ్రీపురుషోత్తమం।
గాణపత్యంచ వారాహం కాలబీజం భయాపహం
ఏతాని చాభిషించంతు మంత్రపూతేన వారిణా।
ఓం గంగా గోదావరీ రేవా యమునాచ సరస్వతీ
ఆత్రేయీ భారతీచైవ సరయూర్గండాకీ తథా।
కరతోయా చంద్రభాగా శ్వేతగంగా చకౌశికీ
భోగవతీ చ పాతాళే స్వర్గేమందాకినీ తథా।
ఏతాస్త్వా మభిషించంతు మంత్రపూతేన వారిణా।

- ఓం భైరవో భీమరూపశ్చ శోణోఘర్ఘర ఏవచ
సింధుశ్చైవ హ్రదశ్చైవ తథాపాతాళ సంభావాః
ఏతే స్త్వామభిషించంతు మంత్రపూతేన వారిణా॥
- ఓం యానికానిచ తీర్థాని పుణ్యాన్యాయతనానిచ
తానిత్వామభిషించంతు మంత్రతంత్రౌష ధానిచ।
- ఓం జంబూద్వీపాదయో ద్వీపాఃసాగరా లవణాదయః
అనంతాద్యాస్తథానాగాః సర్పాద్యాః తక్షకాదయః।
ఏతే త్వామభిషించంతు మంత్రపూతేన వారిణా
- ఓం రతిశ్చ వల్లభావహ్నేః వషట్ కూర్చమతఃపరం
వౌషట్ కారస్తుఫట్కార అభిషించంతు సర్వదా।
నశ్యంతు ప్రేతకూష్మాండాః దానవారాక్ష సాశ్చయే
పిశాచాగుహ్యకా భూతా అభిషేకేణ తాడితాః।
అలక్ష్మీః కాలరాత్రిశ్చ పాపానిచ మహాంతి చ
నశ్యంతు చాభిషేకేణ తారాబీజేన తాడితాః।
రోగాః శోకాశ్చ దారిద్ర్యం దౌర్బల్యం చిత్తవిక్రయా
నశ్యంతు చాభిషేకేణ వాగ్బీజేనైవ తాడితాః

ఈ విధముగా మంత్రపఠనము చేసిన అనంతరం, శిష్యుడు గురువునకు పాదాభివందనం చేసి "గురుదక్షిణ" సమర్పించాలి. అనేక వస్త్రాలంకార భూషణములతో సత్కరించాలి. త్రికరణ శుద్ధగా గురువును దైవంగా భావించి ఆయన ఆశీస్సులు పొందాలి.



3 రోజులు భైరవులకు ఆతిధ్యమివ్వాలి. 8వ రోజున శిష్యునికి తామ్రపాత్ర జలంతో కామాఖ్యా మూలమంత్రంతో అభిషేకం చేసి 7 ఘటములను జలముతో నింపాలి. అనంతరం శిష్యుడు భైరవు లందరికీ వందనమాచరించి వారిని సత్కరించాలి.

## అభిషేకాధికారం

శ్లో॥ మహాజ్ఞానీ సకౌళేంద్రః శుద్ధో గురుపరాయణః
నిగ్రహానుగ్రహే శక్తః శిష్యపాలన తత్పరః।
పుత్రదారాది భిర్యుక్తః స్వజనైశ్చ ప్రపూజితః
శ్రద్ధావానాగమే నిత్యం సోఽధికర్తాచ నాన్యకః।

**భావార్థం:**- అధికారి అయిన గురువు కౌలశాస్త్రము బాగుగా తెలిసినవాడు-మహాజ్ఞాని- పరిశుద్ధుడు-నిగ్రహానుగ్రహ సమర్థుడు శిష్యవాత్సల్యము కలవాడు-పుత్రసంతానము కలవాడు- గౌరవ నీయుడు-నిత్యమూ తంత్రశాస్త్రమందు శ్రద్ధగలవాడు అయి ఉండ వలయును.

శ్లో॥ అంధం ఖంజంతథా రుగ్ణం స్వల్పజ్ఞానయుతం పునః
సామాన్యకౌలం వరదే వర్జయేన్మతిమాన్ సదా।
ఉదాసీనం విశేషేణ వర్జయేత్ సిద్ధకాముకః
ఉదాసీనముఖాత్ దీక్షా వంధ్యానారీ యధాతథా।
అజ్ఞానాత్ యదివా మోహాత్ ఉదాసీనాత్తు పామరః

అభిషిక్తో భవేద్దేవి విఘ్నస్తస్య పదేపదే।
కింతస్య జపపూజాభిః కింధ్యానైః కించభక్తితః
సర్వంహి విఫలం తస్యనరకం యాతి చాంతమే।
తతోహి బహజన్మేభ్యో దేవీమంత్రమవాప్నుయాత్
తతోహితం మహోశుద్ధం గృహస్థం గురుమాలభేత్॥

**భావార్థం:-** అంధుడు-కుంటివాడు-రోగి-స్వల్పజ్ఞానం కల గురువును స్వీకరించరాదు. ఉదాసీనుడైనవాని నుండి దీక్ష గ్రహించ రాదు. అది వంధ్యాస్త్రీతవంటిది. తెలియక గాని, మోహమువలన గాని స్వీకరించినచో పదేపదే విఘ్నములు కలుగును. శిష్యుడుచేయు జప-పూజాదులు ఫలించవు సరికదా అంతావిఫలమై నరకమును పొందును. కనుక హితము కోరువాడు పరిశుద్ధుడు-జ్ఞాని సకలావయవములు ఆరోగ్యముగా నున్నవాడు-గృహస్థుడు-అయిన గురువునే ఆశ్రయించవలయును.

శ్లో॥ అభిషిక్తః శివఃసాక్షాత్ అభిషిక్తోహి దీక్షితః
స ఏవబ్రాహ్మణో ధన్యో దేవీదేవ పరాయణః।
దీక్షా హి సఫలాదేవి క్రియా చ సఫలాతనుః
యత్రదేశే వసేత్సాధుః సోఽపి వారాణసీ సమః।

**భావార్థం:-** అభిషిక్తుడైనవాడు సాక్షాత్ శివస్వరూపడగును. అతడే బ్రాహ్మణుడు-ధన్యుడు. అతడుచేయు క్రియలు ఫలించును. అతడున్న స్థానమే కాశితో సమానమైనది.



శ్లో॥ యధారతిర్గోపనీయా యధాహి స్తనమండలం
యధాయోని ర్గోపనీయా తధాభిషేచనం పరం।
నిఖాతే ధనమారోప్య గోపయేత్తు యధానరః
తద్దైవతు మహామాయే గోపనీయం మమాజ్ఞయా.

**భావార్థం:-** యోని-స్తనములు-సంభోగము, ఏవిధముగా రహ స్యముగా కాపాడుదుమో అదేవిధముగా "అభిషేకకర్మ" రహస్యముగా చేయవలయును. నిధి దాచినట్లు రహస్యము కాపాడవలయును. ఇది నాఆజ్ఞాగా పాటించవలయును.

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే
అష్టమః పటలః

★★★

## నవమః పటలః

### ముక్తితత్త్వం

శ్లో॥ మోదకౌన యధాలోకః ప్రతారయతి బాలకాన్
నిగడేన యధాదేవి బధ్నాతి దుర్జనం నృపః।
తధా ముగ్ధీ ముగ్ధీకృతా లోకే దర్మనైశ్చాధవా మయా
షడ్దర్శన మహాకూపే పతితా పశవః ప్రియే।
పరమార్థం నజానంతి తత్సర్వం కాకభాషితం।

**భావార్థం:-** బాలురను లడ్డూలతో మోసగించినట్లు-రాజు దుర్జనులను సంకెళ్లతో బంధించినట్లు నాచే ఆరుశాస్త్రములచే లోకము మూఢముగా చేయబడినది. షట్‌శాస్త్రములనే మహాకూప మందు అజ్ఞానులు కొట్టుమిట్టాడుతుంటారు. పరమార్థము తెలియక "కాకిగోల' వలె వ్యర్థముగా వాద-ప్రతివాదములు చేస్తుంటారు.

శ్లో॥ నసారః కదళీవృక్షే ఏరండే తుయధానఘే
దర్శనేషు తథాముక్తి ర్నాస్తి నాస్తిక కలౌయుగే।
యథామరీ చికాయాశ్చ నివర్తంతే పునర్మృగాః
దర్శనేభ్యో నివర్తంతే తథా ముముక్షవః పునః।
శ్రీగురోశ్చ ప్రసాదేన ముక్తిమాదౌ సమాలభేత్
విచరేత్ సర్వశాస్త్రేషు కౌతుకాయ తతఃసుదీః।

**భావార్థం:-** అరటి-ఆముదం చెట్లయందు సారము లేనట్లుగానే శాస్త్రములందు ముక్తిలేదు. ఎండమావులందు మృగములు ముందు భ్రాంతిచెంది పిమ్మట వెనుకకు మరలినట్లు, మోక్షేచ్ఛగలవారు శాస్త్రముల నాదరింపరు. శ్రీగురు కటాక్షమువలన ముందుగా ముక్తి తత్త్వము తెలిసి ఆపిమ్మట కౌతూహలముతో సర్వశాస్త్రములందు బుద్ధిమంతుడు విచారణ చేయవచ్చు.

శ్లో॥ ముక్తితత్త్వం ప్రవక్ష్యామి సారంచ శృణుపార్వతి
శరీరం ధారణంయత్తు కుర్వంతీహ పునఃపునః।
ఆదావనుగ్రహో దేవ్యాః శ్రీగురోస్తదనంతరం



తథానానా శుభాదీక్షా భక్తిస్తస్య ప్రజాయతే।
తతోహి సాధనం శుద్ధం తస్మాజ్జ్ఞానం సునిర్మలం
జ్ఞానాన్మోక్షో భవేత్ మితిశాస్త్రస్య నిర్ణయః।

**భావార్థం:-** హేపార్వతి ముక్తితత్త్వమును చెప్పుచున్నాను వినుము. మాటిమాటికీ ప్రాణులు శరీరధారణ చేయుచునే యుందురు. శ్రీదేవి అనుగ్రహమువలన ఆపైన గురుకటాక్షము వలన అనేక రకములైన దీక్షలు పొందుటవలన 'భక్తి' కలుగును. అపుడు మనశ్శుద్ధి ఏర్పడి నిర్మలమైన జ్ఞానము కలుగును. జ్ఞానమువలననే మోక్షము కలుగును. ఇదే సర్వశాస్త్ర నిర్ణయము.

శ్లో॥ ముక్తిశ్చతుర్విధా ప్రోక్తా సాలోక్యంతు శుభాననే
సారూప్యం సహయోజ్యంచ నిర్వాణంచ పరాత్పరం।
సాలోక్యం వసతిర్లోకే సారూప్యంతు స్వరూపతా
సాయుజ్యం కలయాయుక్తం నిర్వాణంచ మనోలయః

**భావార్థం:-** మోక్షము 4విధములు. సాలోక్యము-సారూప్యము -సాయోజ్యము-నిర్వాణము. వీటిలో నిర్వాణముక్తి సర్వోత్కృష్టము సాలోక్యమనగా పరలోకమందుండును. సారోప్యములో శివరూపము పొందును. సాయుజ్యములో శివకళను పొందును. నిర్వాణమందు మనస్సులయించును.

శ్లో॥ నీలోత్పల దళశ్యామా ముక్తిర్ద్విదళ వర్తినీ
ముక్తస్త్యేవ సదాస్ఫీతా స్ఫురత్యవిరతం ప్రియే।

సనాతనీ జగన్మాతా సచ్చిదానందరూపిణీ
పరాచ జననీసైవ సర్వాభీష్ట ప్రదాయినీ।

**భావార్థం:-** నల్లకలువ వంటి ద్విదళములతో ముక్తిఆజ్ఞాచక్ర మందుండును. జ్ఞానికి నిరంతరము స్ఫూర్తించుచుండును. ఈమెయే సనాతనమైన జగన్మాత-సచ్చిదానందరూపిణి సర్వాభీష్ట ప్రదాయినీ అగుచున్నది.

## 'జగత్' ఎలా ఏర్పడింది?

శ్లో॥ ఇష్టేనిశ్చల సంబంధః సచ నిర్వాణమారితః
ముక్తిజ్ఞానం కులజ్ఞానం నాన్యజ్ఞానం మహేశ్వరి।
సాధూనాం దేవదేవేశి సర్వేషాం విద్ధినిశ్చితం
స్వర్గేమర్త్యేచ పాతాళే యేయే ముక్తాభవంతి హి।
బభూవుశ్చ భవిష్యంతి సర్వేషాం ముక్తిరీదృశీ
తథాహి సాధనం జ్ఞేయం పంచతత్త్వైశ్చ ముక్తిదం।

**భావార్థం:-** ఇష్టదైవముతో నిశ్చలసంబంధము పొందుటే నిర్వాణ మనబడును. కులజ్ఞానమే (శక్తిజ్ఞానమే) ముక్తి అనబడును. పాతాళ-భూ-స్వర్గలోకములందంటా ఈవిధముగాను ముక్తి చెందెదరు. పంచతత్త్వ సాధన ముక్తినిచ్చును.

శ్లో॥ అనుగ్రహాశ్చ దేవ్యాశ్చ కులమార్గప్రదర్శకః
దీక్షాకులాత్మికా దేవి శ్రీగురోర్ముఖ పంకజాత్।



కులద్రవ్యేషు యాభక్తిః సామోక్ష దాయినీ మతా
జ్ఞాత్వాచైవం ప్రయత్నేన కులజ్ఞానీ భవేద్బుధః।
యదిభాగ్యవశాత్ దేవి మంత్రమేతత్తు లభ్యతే
ముక్తేశ్చ కారణంతస్యాః స్వయం జ్ఞాతం నచాన్యథా।
ఆత్మయోనిర్యథా దేవి తథాగోప్యం మమాజ్ఞయా॥

**భావార్థం:-** శ్రీగురు వలన కులదీక్ష పొంది శ్రీదేవి అనుగ్రహము వలన కులద్రవ్యసాధనచేత సాధకుడు మోక్షము పొంగదును. పూర్వ పుణ్యవశమువలన మంత్రములభించినపుడు దీనిని సాధన చేయవలయును. అదేముక్తికి కారణమగును. దీనిని తన రహస్యావయమువలె గోప్యముగా నుంచాలి.

ఇతి కామాఖ్యాతంత్రే శివపార్వతీ సంవాదే
నవమఃపటలః

## దశమః పటలః

శ్లో॥ శృణుదేవి మమప్రాణవల్లభే కథయామితే
యాదేవీ కాళికామాతా సర్వవిద్యాస్వరూపిణీ।
కామాఖ్యాసైవ విఖ్యాతా సత్యందేవిన నచాన్యథా
సైవబ్రహ్మేతి జానీహి జంజ్ఞార్థం దర్శనానిచ।
విచరంతి చోత్సుకాని యథాచంద్రే వామనః
అస్యాహి జాయతే సర్వం జగదేతచ్చరాచరం।
లీయతే పునరస్యాంచ సందేహం మాకురుప్రియే॥

**భావార్థం:-** హేదేవి। ఈశక్తి సర్వవిద్యాస్వరూపిణియైన కాళికా దేవి ఈమెయే కామాఖ్యా పేరుతో ప్రసిద్ధిపొందినది. ఈమెయే పరబ్రహ్మ స్వరూపిణి. శాస్త్రములు ఈమెనే తెలియచేయును. చంద్రునికై చకోరము ఎదురుచూచునట్లు దర్శనములు (శాస్రములు) ఈమెను బోధించుటకై ఎదురుచూచుచున్నది. ఈమె నుండియే చరాచర జగత్తంతా ఏర్పడినది. ఈమెయందే లీనమగుచున్నది. ఇందేమియూ సందేహము లేదు.

శ్లో॥ యధాకర్మ సమాప్తీచ దక్షిణా ఫలసిద్ధిదా
తధాముక్తిరసాదేవి సర్వేషాం ఫలదాయిని।
అతోహి దక్షిణాకాళీ కధ్యతే వరవర్ణిని
కృష్ణవర్ణా సదాకాళీ ఆగమేషుచ నిర్ణయః
ఉక్తాని సర్వతంత్రాణి తధానాన్వేతి నిర్ణయః।

**భావార్థం:-** అనుష్ఠానం పూర్తయిన పిమ్మట దక్షిణ ఫలదాయిని అయినట్లు కాళిక సాధనానంతరం సాధకునికి ఇష్టసిద్ధిని ముక్తిని ఇచ్చునుకనుక ఈమెను 'దక్షిణకాళిక' అన్నారు. స్వర్ణమంత్రమలందు ఈమె వర్ణము 'నలుపు' గాచెప్పబడినది. ఇదే గ్రహింపవలయును.

శ్లో॥ కృత్వాసంకల్ప మిత్యస్య కామ్యేషు పాఠయేద్బుధః
తంతం కామమవాప్నోతి శ్రీమత్ కాళీప్రసాదతః।
యధాస్పర్శమణిర్దేవి తధైతత్తంత్రముత్తమం



యధాకల్ప తరుర్దాతా తధాజ్ఞేయం మనీషి భిః।
యధాసర్వాణి రత్నాని సాగరే సంతి నిశ్చితం
తధాత్ర సిద్ధయః సర్వాః భుక్తిముక్తి ర్వరాననే।
యస్యగేహే వసేద్దేవి తంత్రమే తద్భయాపహం
రోగశోక పాతకానాం లేశోనాస్తి కదాచన।

**భావార్థం:-** కామ్యకర్మలందు సంకల్పము చెప్పుకుని ఈ తంత్రము పఠించిన కాళీఅనుగ్రహము వలన ఇష్టసిద్ధికలుగును. పరుసవేది-కల్పవృక్షము వంటిది. ఈతంత్రము సముద్రము నందు సకల రత్నములు ఉన్నట్లు సర్వసిద్ధులు ఇందున్నవి. ఈతంత్రము ఎవరి ఇంటియందుండునో వారికి ఏభయమూ కలుగదు. రోగశోకములు-పాపములు వేశమైనకలుగవు.

శ్లో॥ భూతప్రేత పిశాచానాం దానవానాంచ రక్షసాం
నభయం క్వాపి సర్వేషాం వ్యాఘ్రాదీనాంత ధైవచ।
స్వర్గేమర్త్యేచ పాతాళే యేయే సంతి భయానకాః
యేయే విఘ్నకరాశ్చైవ నతేషాం భయమీశ్వరి।

**భావార్థం:-** భూతప్రేత పిశాచముల వల్లగాని-దానవ-రక్షస-వ్రాఘ్రాదుల వల్లగాని భయము కలుగదు. మూడులోకములందు భయముగాని-విఘ్నములుకాని సంభవించవు.

శ్లో॥ యమదూతా పలాయంతే విముఖా భయవిహ్వలాః
సత్యం సత్యం మహాదేవి శపథేన వదామ్యహం।
సంపత్తి రతులా తత్ర తిష్ఠతి సాప్తపౌరుషం
వాణీతధైవ దేవ్యాస్తు ప్రసాదేన తు-ఈశ్వరితా
ఏతత్తు కథితం స్నేహాత్ నప్రకాశ్యం కదాచన।
నదద్యాత్ కాణ ఖంజేభ్యో విగీతేభ్య స్తధైవచ
దంభకాయ నదాతవ్యం నాభక్తాయ విశేషతః।
మూర్ఖాయ భావహీనాయ దరిద్రాయ మమాజ్ఞయా
దద్యాత్ శాంతాయ శుద్ధాయ కౌలికాయ మహేశ్వరి।
అద్వైత భావయుక్తాయ మహాకాల ప్రజాపినే
సురాస్త్రీ వంద్యకాయాపి శివాబలి ప్రదాయచ।

**భావార్థం:**- హేపరమేశ్వరి। ఇది నీయందు గలప్రేమచే చెప్పబడినది. ఇది అందరికీ బహిర్గతము చేయరాదు. కుంటి-చెవిటి-భ్రష్ట-మూర్ఖ-దరిద్రాదులకు బోధించరాదు. శాంతము గలవారికి-పరిశుద్ధులకు-అద్వైతభావముగల వారికి - శివభక్తులకు -సురస్త్రీలను గౌరవించు వారికి కాళీభక్తులకు మాత్రమే తెలియజేయ వలయును.

ఇతి కామాఖ్యాతంత్రే శివపార్వతీ సంవాదే
దశమః పటలః

★★★



# ఏకాదశః పటలః

## కామాఖ్యా పీఠస్థానములు

శ్లో॥ నేపాలంచ మహాపీఠం పౌగండం వర్ధమానకం
పురస్థిరం మహాపీఠం చరస్థిరమతః పరం।
కాశ్మీరంచ తథాపీఠం కన్యాకుబ్జ మథోభవేత్
దారుకేశం మహాపీఠం ఏకామ్రంచ తథాశివే।
త్రిస్రోత పీఠముద్దిష్టం కామకోటిమతః పరం
కైలాసం భృగునాగంచ కేదారం పీఠముత్తమం
శ్రీపీఠంచ భృగునాగంచ కేదారం పీఠముత్తమం
మాలవంచ కులాబ్జంచ దేవమాతృక మేవచ॥
గోకర్ణంచ తథాపీఠం మారుతేశ్వరమేవచ
అట్టహాసం చవీరజం రాజగృహమతః పరం।
పీఠం కోలగిరిఃచైవ ఏలాపుర మతఃపరం
కాళేశ్వరం మహాపీఠం ప్రణవంచ జయంతికా।
పీఠముజ్జయినీ చైవ క్షీరికా పీఠమేవచ
హస్తినాపురకం పీఠం పీఠముడ్డీశమేవచ।
ప్రయాంగచ హి షష్టీశం మాయాపురం కులేశ్వరి
మలయంచ మహాపీఠం శ్రీశైలంచ తథాప్రియే।
మేరుగిరిః మహేంద్రంచ వామనం చమహేశ్వరి

హిరణ్యాపూరకం పీఠం మహాలక్ష్మీ పురంతథా।
ఉడ్డీయానంచ మహాపీఠం కాశీపురమతఃపరం
పీఠాన్యేతాని దేవేశి అనంత ఫలదాయిాని॥

**భావార్థం:-** ఈ క్రింది శక్తిపీఠములు అనంత ఫలములనిచ్చును. నేపాల్-పౌగండం-వర్ధమానం(బెంగాల్)-పుర్స్థిరం-చిర్స్థిరం-కాశ్మీరం -కన్యాకుబ్జ-దారుకేశం ఏకామ్రం. ఈ తొమ్మిది సాధారణ పీఠములు.

త్రిస్రోతం (త్రివేణీ సంగమం) -కౌమకోటి-కైలాసం-భృగ పర్వతం-కేదారం-ఈ అయిదు అత్యంత ఉతకర్భృష్టమైనవి.

ఓంకారేశ్వరం-జాలంధరం (పంజాబ్) మాళ్వా-కులాబ్జం-దేవమాతృక-గోకర్ణం-మారుతేశ్వరం-అష్టహాసం-వీరజం-రాజగృహం (బీహార్) ఈ పది అన్యపీఠములనబడును.

కోలగిరి-ఏలాపురం-కాళేశ్వరి-ప్రణవం- జయంతికా ఈ 5మహాపీఠములు.

ఉజ్జయిని-క్షారిక-హస్తినాపురం-ఉద్దేశ-ఈ నాలుగు స్థల మహా పీఠములు.

ప్రయాగ-షష్ఠీశ-మాయాపురి-కులేశ్వరి (జనేశ్వరి)- మలయ పర్వతం- శ్రీశ్రీలం- సుమేరుపర్వతం- మహేంద్ర పర్వతం -వామన పర్వతం-హిరణ్యపురం-మహాలక్ష్మీపురం- ఉడ్డీయానం ఇవి మహాపీఠములు.



ఈ విధముగా 9+5+10+5+4+12=45 కామాఖ్యా పీఠములు అనగా శక్తిపీఠములు ప్రసిద్ధముగా నున్నవి.

శ్లో॥ యత్రాస్తి కాళికా మూర్తిర్జన స్థానకాననే
బిల్వవనాది కాంతారే తత్రాస్థాయాష్టమీదినే।
కృష్ణపక్షే చతుర్దశ్యాం శనిభౌమదినే తథా
'మహానిశా' యాందేవేశి! తత్రసిద్ధిరనుత్తమా॥

**భావార్థం:-** నిర్జన స్థానమునందు - బిల్వవనమునందు - అరణ్య మునందు ఉన్న కాళికాలయములో కృష్ణపక్ష అష్టమిగాని - చతుర్ధశి గాని శనివారము లేదా మంగళవారము కలసినపుడు సాధనచేసినచో సర్వోత్తమ సిద్ధి కలుగును. ఆదినములు "మహానిశి" అనబడును.

శ్లో॥ అన్యాన్యపిచ పీఠాని తత్రసంతి నసంశయః
దేవదానవ గంధర్వాః కిన్నరాః ప్రమథాదయః।
యక్షాద్యా నాయికాః సర్వాఃకిన్నర్యశ్చామ రాంగనాః
అర్చయంత్యత్ర దేవేశీం పంచతత్త్వాదిభిః పరామ్॥

**భావార్థం:-** యితర పీఠములందు కూడా దేవదానవ గంధర్వ కిన్నర ప్రమథ యక్షాదులు కౌళికను పంచతత్త్వములతో అర్చింతురు.

శ్లో॥ వారాణస్యాం సదాపూజ్యా శీఘ్రంతు ఫలదాయినీ
తతస్తు ద్విగుణాప్రోక్తా పురోషోత్తమ సన్నిధౌ।

తతోహి ద్విగుణాప్రోక్తా ద్వారవత్యా విశేషతః
నాస్తిక్షేత్రేషు తీర్థేషు పూజాద్వారవతీ సమా॥

**భావార్థం:-** వారణాసి యందు ఎల్లప్పుడూ అర్జించవలెను. ఇచట శీఘ్రసిద్ధి కలుగును. ఇంత కంటే రెండురెట్లు ఫలము పురుషోత్తమ తీర్థమునందు - దానికంటే ద్వారకయందు అతిశీఘ్ర ఫలితము సిద్ధించును. ద్వారకకంటే గొప్ప స్థానములేదు.

శ్లో॥ వింధ్యేఽపి షడ్గుణా ప్రోక్తా గంగాయామపి తత్సమా
ఆర్యావర్తే మధ్యదేశే బ్రహ్మావర్తే తథైవచ।
వింధ్యవత్ ఫలదాప్రోక్తా ప్రయాగే పుష్కరేతథా
ఏతచ్చతుర్గుణం ప్రోక్తం నదీకుండేచ భైరవే
యత్రసిద్ధేశ్వరీ యోనౌ తతోఽపి ద్విగుణాస్మృతా
తతశ్చతుర్గుణా ప్రోక్తా లౌహిత్య నదవారిణౌ॥

**భావార్థం:-** వింధ్య పర్వతమందు ఆరు రెట్లు ఫలించును. అదే విధముగా గంగాతీరమందు - మధ్యదేశమందు - బ్రహ్మావర్తమందు - ప్రయాగ - పుష్కరం(అజ్మీర్)- కరతోయానదీ తీరమందు- నదీ కుండం - భైరవకుండం- వల్మీకేశ్వరం - సిద్ధేశ్వరి సన్నిధి- శోణభద్ర నదీతీరము-ఇవన్నీ ఉత్తరోత్తర శీఘ్రసిద్ధి స్థానములు. ఇచట జపతప సాధనలు శీఘ్రముగా సిద్ధించును.



శ్లో॥ తత్సమా కామరూపేచ సర్వత్రైవ జలేస్థలే
దేవీపూజా తథాశస్తా కామరూపే సురాలయే।
దేవీక్షేత్రే కామరూపం విద్యతేనహి తత్సమం
సర్వత్రవిద్యతే దేవీ కామారూపే గృహే గృహే।
తతశ్చతుర్గుణం ప్రోక్తం కామాఖ్యాయోని మండలం
కామాఖ్యాయాం మహామాయా సదాతిష్ఠతి నిశ్చితం।
ఏషుస్థానేషు దేవేశి యదిదైవత్ గతిర్భవేత్
జపపూజాదికం కృత్వా నత్యాగచ్ఛేత్ యథాసుఖం॥

**భావార్థం:-** కామరూప మందు చేయు పూజ సర్వశ్రేష్ఠమయినది. గౌహతిలోని కామాఖ్యా దేవాలయమందు చేయు జపం, పూజ. ఎంతో మహత్ఫలితమునిచ్చును. ఇచ్చట ఇచ్ఛానుసారముగా రూపపరివర్తన జరుగును. కనుకనే 'కామరూప' మనిపేరువచ్చినది. దీనితో సమానమైన క్షేత్రము లేనేలేదు. ఇచట ఇంటింటా దేవి నెలకొని యున్నది. ఇచట నున్న యోనిమండలమునకు చేయు పూజ నాలుగు రెట్లు ఫలితమిమిచ్చును. భాగ్యవశమున 'గౌహతి' వెళ్లినచో కామాఖ్యా దర్శనము చేసుకొని పూజ-జపములు చేసినచో శ్రేయస్సు కలుగును.

శ్లో॥ స్త్రీ సమీపే కృతాపూజా జపశ్చైవ వరాననే
కామరూపాచ్ఛతగుణం ఫలంహి సముదీరితం।

గృహీత్వాం రక్తవసనాం దుష్టాంతు వర్జయేత్సుధీః
ఏకనిత్యాది పీఠేవా శ్మశానే వరవర్ణిని।
స్వరూపే హి సదాసంతి పీఠేఽన్యత్రాపి చప్రియే
స్త్ర్యంగేషు చమహామాయా జాగర్తి సతతంశివే।
దేహపీఠం మహాపీఠం ప్రత్యక్షం దివ్యరూపిణి॥

**భావార్థం:-** స్త్రీ సమీపము నందు చేయుపూజ జపము, కామ రూపమునందు చేయుదానికంటే వందరెట్లు అధికఫలప్రధము. పూజచేయు సమయమునందు స్త్రీ ఎర్రని వస్త్రములు ధరించ వలయును. దుష్టస్త్రీని త్యజించవలయును. ఏక నిత్యాది పీఠము నందు శ్మశానమందు - స్త్రీల అంగమందు మహామాయ సదా జాగరితమై యుండును. దేహపీఠమనబడును. ప్రత్యక్షముగా గోచరించు శక్తి స్వరూపము.

శ్లో॥ భ్రాంత్యాఽన్యత్ర భ్రమంతియే దేశేదేశేచ మానవాః
-----------------పశవస్తే యధానఘే।
కాళీమూర్తి ర్యత్ర నిర్జనే విపినే కాంతారే వాపి
కృష్ణాష్టమీ నిశాభాగే కాళీం సంపూజ్య పంచభిః।
గుటికా ఖడ్గసిద్ధించ ఖేచరీ సిద్ధిమేవచ
యక్షగంధర్వ నాగానాం నాయికానాం మహేశ్వరి।
భూతభేతాళ దేవానాం కన్యానాం సిద్ధిమేవచ



జాయతే పరమేశాని కింపునః కథయామితే।
పంచతత్త్వ విహీనానాం సర్వంనిష్ఫలతా వ్రజేత్॥

**భావార్థం:-** మానవులు భ్రాంతి బుద్ధిచేత పశువులవలె దేశములు తిరుగుతూ ఉంటారు. ఏకాంతమందు అరణ్యములందు బహుళాష్టమి అర్ధరాత్రి నాడు పంచతత్త్వములతో కాళిని అర్చించు వారికి గుటికాసిద్ధి - ఖడ్గసిద్ధి - ఖేచరీసిద్ది లభించును. యక్ష గంధర్వాదులు వశమగుదురు. దీని మహిమ అమోఘమైనది. పంచతత్త్వ విహీనులకు ఫలితము కలుగదు.

ఇతి కామాఖ్యా తంత్రే శివపార్వతీ సంవాదే

॥ఏకాదశః పటలః॥

★★★

శివార్పణ మస్తు

# మావద్ద లభించే వివిధ గ్రంథములు

| | |
|---|---|
| **శ్రీ శివల సుబ్రహ్మణ్యంగారి సైంటిఫిక్ సిరీస్:** | |
| సైంటిఫిక్‌గా జ్యోతిషం నేర్చుకోండి I | 100-00 |
| సైంటిఫిక్ జ్యోతిష మార్గదర్శిని II | 100-00 |
| సైంటిఫిక్ జ్యోతిషవిన్యాసం III | 100-00 |
| జన్మకాల సంస్కారము | 60-00 |
| శ్రీకృష్ణ జైమినీ జ్యోతిష సిద్ధాంతము | 30-00 |
| ఈతరానికి నూరు జ్యోతిష యోగాలు | 75-00 |
| నవగ్రహ శమనము (రెమెడీస్ -IV) | 75-00 |
| విపులీకృత జాతక మార్తాండము | 300-00 |
| శ్రీ జాతకాభరణమ్ | 180-00 |
| మీరూ జ్యోతిషం నేర్చుకోండి | 161-00 |
| జాతకపారిజాతము (వైద్యనాథ) | 180-00 |
| సారావళి (కళ్యాణవర్మ) | 180-00 |
| బృహజ్జాతకము (వరాహమిహిర) | 120-00 |
| బృహత్పరాశర హోరాశాస్త్రం(పరాశర మహర్షి) | 260-00 |
| ఫలదీపిక (మంత్రేశ్వర) | 120-00 |
| సర్వార్థ చింతామణి(వేంకటేశ్వర దైవజ్ఞ) | 120-00 |
| బృహజ్జాతకము (దశాధ్యాయివ్యాఖ్యానం) | 90-00 |
| జ్యోతిషంలో అపోహలు-వాస్తవాలు | 72-00 |
| జ్యోతిషార్ణవ నవనీతము | 62-00 |
| శ్రీ జోత్యిష విద్యానిధి | 80-00 |
| జ్యోతిష స్వయంబోధిని | 21-00 |
| వధూవర మైత్రీ కూటమి | 27-00 |
| తారాబలము- చంద్రబలము | 21-00 |
| దైవజ్ఞ శిఖామణి | 75-00 |
| జైమిని సూత్రములు | 57-00 |
| పంచమహా పురుషయోగములు | 72-00 |



| | |
|---|---|
| షట్పంచాశిక, ప్రశ్న చండేశ్వరము | 12-00 |
| జాతకచంద్రిక-గోపాలరత్నాకరము | 27-00 |
| పంచాంగ విజ్ఞాన సర్వస్వం | 30-00 |
| ఖచ్చితలగ్న సాధన (లగ్న పట్టికలు) | 40-00 |
| ముహూర్త విజ్ఞాన సర్వస్వము | 57-00 |
| జాతకఫల నారాయణీయం | 62-00 |
| హస్తరేఖలు అవగాహన | 9-00 |
| చమత్కార చింతామణి | 20-00 |
| పూర్వకాలామృతం | 36-00 |
| ఉత్తర కాలామృతం | 36-00 |
| నేమాని సంఖ్యాశాస్త్రం | 20-00 |
| నేమాని నవరత్నాలు అద్భుత ఫలితాలు | 20-00 |
| జ్యోతిష ఫలగ్రంథం | 9-00 |
| జాతకచక్రం వేయు విధానం | 15-00 |
| జ్యోతిషం చెప్పడం ఎలా? | 15-00 |
| జ్యోతిష ఫలరత్నాకరము | 21-00 |
| సులభ ప్రశ్నశాస్త్రము | 12-00 |
| నవగ్రహ దశాఫల చంద్రిక | 21-00 |
| మీరూ హస్తసాముద్రికమునేర్చుకోండి | 150-00 |
| శ్రీరామచంద్ర హస్తరేఖాశాస్త్రము | 75-00 |
| సంపూర్ణ హస్తరేఖాశాస్త్రము (100 బొమ్మలతో) | 21-00 |
| హస్తరేఖా శాస్త్రం | 12-00 |
| నేమాని పుట్టుమచ్చలు - ఫలితాలు | 15-00 |
| నేమాని కలలు - ఫలితాలు | 15-00 |
| జ్యోతిష ఫల ప్రకాశిక | 16-00 |
| నిత్యజీవితంలో నవరత్నధారణ | 25-00 |
| ప్రారంభ జ్యోతిషం | 21-00 |
| జగచ్చంద్రిక ప్రశ్నాశాస్త్రము, పంచపక్షిశాస్త్రము | 44-00 |
| జాతక రెమెడీస్ | 45-00 |

| | |
|---|---|
| నిత్యజీవితములో అదృష్టసంఖ్యాశాస్త్రము | 62-00 |
| మీరు హస్తసాముద్రికం నేర్చుకోండి | 150-00 |
| కామేశ్వర వాస్తు సుధాకరము | 120-00 |
| వాస్తురీత్యా డుప్లెక్స్ ఇండ్లప్లానులు | 116-00 |
| మధ్యతరగతికి వాస్తు ప్లానులు(పూర్తి మెటీరియల్ఎస్టిమేషన్‌తో) | 80-00 |
| 100 రోజుల్లో మన ఇల్లు మనమే నిర్మించుకుందాం | 195-00 |
| మీరూ వాస్తు నేర్చుకోండి | 62-00 |
| శ్రీ గాయత్రీ వేదవాస్తు (వాస్తుపూజతో) | 30-00 |
| వాస్తురీత్యా ఇండ్లప్లానుల (ఫ్రంట్ ఎలివేషన్స్‌తో) | 30-00 |
| అభ్యుదయవాస్తు | 66-00 |
| గృహవాస్తు శిరోమణి (యంత్రములతో) | 36-00 |
| వాస్తుసుధ | 25-00 |
| వాస్తు ప్రకారం మీయింట్లో పూజగది,వ్యాపార సంస్థలలో పూజ మందిరం | 15-00 |
| గృహవాస్తు ప్రకాశిక | 21-00 |
| చైనీస్‌వాస్తు ఫెంగ్ షూయ్ | 20-00 |
| వాస్తు రెమెడీస్ | 21-00 |
| వాస్తు చిట్కాలు | 21-00 |
| గృహవాస్తు గణిత స్ఫుట ప్రకాశిక | 21-00 |
| శుభవాస్తు వారి వాస్తు విశేషాలు | 35-00 |
| శుభవాస్తువారి వాస్తుప్రశ్నలు-సమాధానములు | 35-00 |
| శుభవాస్తువారి వీధిపోట్లు-ఫలితములు | 62-00 |
| పడకగదులు-వాస్తు | 90-00 |
| పరిసర వాస్తు | 90-00 |
| శ్రీదశమహావిద్యలు | 395-00 |
| శ్రీ భైరవ తంత్రము | 390-00 |
| శ్రీగురు ఆరాధన | 150-00 |
| అనుభవ మంత్రయంత్రతంత్రశిరోమణి | 75-00 |
| అనుభవ మంత్రయంత్ర చింతామణి | 36-00 |
| అనుభవ మంత్రయంత్ర శాస్త్రం | 15-00 |



| | |
|---|---|
| బీజాక్షరములు- మంత్రశక్తి | 10-00 |
| 777 మంత్రాలు,యంత్రాలు,శక్తులు,తంత్రాలు,సిద్ధమంత్రాలు | 116-00 |
| వామాచారం & కాళీ కర్పూరతంత్రం | 30-00 |
| యక్షిణీతంత్ర రహస్యం& ఉడ్డీశతంత్రం | 30-00 |
| తంత్రవాహిని & తంత్రమంజరి | 36-00 |
| శ్రీలక్ష్మీతంత్రం & కాకచండీశ్వరతంత్రం | 30-00 |
| కామరత్న తంత్రం &హేవజ్రతంత్రము | 35-00 |
| అలబ్ధ తంత్ర గ్రంథము | 35-00 |
| మేరుతంత్ర సంగ్రహము | 35-00 |
| తంత్రశాస్త్ర గ్రంథావళి (8 తంత్రాలు) | 80-00 |
| వస్తుగుణ ప్రకాశిక (వీటూరి వాసుదేవశాస్త్రి) | 450-00 |
| అమృతాహారం | 35-00 |
| ఆయుర్వేద చిట్కాలు | 18-00 |
| సంపూర్ణ ఆరోగ్యానికి ఆయుర్వేదం | 20-00 |
| హోమియో గృహవైద్యం | 60-00 |
| సకల మూలికా చికిత్స | 18-00 |
| సకల వస్తుగుణ దీపిక | 44-00 |
| భారతీయ తర్కశాస్త్రం | 71-00 |
| సర్వవేదవాఙ్మయము | 53-00 |
| ఆధ్యాత్మిక జ్యోతి | 62-00 |
| జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృతం | 300-00 |
| కాలజ్ఞాన తత్వములు | 12-00 |

పై పుస్తకములు వలయువారు ముందుగా ఎమ్.ఓ. ద్వారా పూర్తి సొమ్ముగాని, లేక 25 రూ. అడ్వాన్సుగా పంపుచూ వ్రాసిన వి.పి.పి.ద్వారా పోస్టు ఖర్చులకు పుస్తకములు పంపగలము. ఎమ్.ఓ ఫారం క్రింద మీ పూర్తి అడ్రస్, కావలసిన పుస్తక వివరములు తప్పకుండా వ్రాయవలెను.


**గొల్లపూడి వీరాస్వామి సన్**

కోటగుమ్మం, రాజమండ్రి-533 101 (ఎ.పి.) ☎ 246 52 53